## సులభమైన సరళమైన వాడుక భాషలో
# మా ప్రచురణలు

1. ఖురఆన్ 30 భాగాలు (తెలుగు) - రూ. 300/-
2. ఖురఆన్ 30 భాగాలు (ఉర్దూ) - రూ. 300/-
3. ఖురఆన్ 30 భాగాలు (ఇంగ్లీషు) - రూ. 400/-
4. ఇస్లామీ దుఆలు - రూ. 15/-
5. మస్నూన నమాజ్ - రూ. 10/-
6. యస్సరనల్ ఖురఆన్ - రూ. 15/-
7. తహరీకె అహ్లెహదీస (ఉర్దూ) - రూ. 10/-
8. అహ్లెహదీస ఉద్యమం (తెలుగు) - రూ. 10/-
9. ఏకత్వం వాస్తవికత - రూ. 15/-



Contact Address :-

**FIKRE AKHIRATH**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403


Rs. 20/-

# ఏకత్వం వాస్తవికత

## حقیقت توحید اور اسکے تقاضے

## HAQEEQATE TAUHEED

Reg. No. 2164


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి
అనువాదం : మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
9866752878



అధ్యక్షులు
ముహమ్మద్ హారూన్ అన్సారీ
ప్రకాశకులు

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**



Contact Address :
MOULANA ABDUL SALAM UMRI
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki,
Hyderabad - 500 008, A.P. Phone : 94407 24403

# విషయ సూచిక

| | | |
|---|---|---|
| 1. | ముందుమాట | ....... 5 |
| 2. | తౌహీద్ (ఏకత్వం) అంటే ఏమిటి ? | ....... 7 |
| 3. | ఇబాదత్ (ఆరాధన) అంటే ఏమిటి ? | ....... 7 |
| 4. | షిర్క్ (సాటికల్పించటం) అంటే ఏమిటి ? | ....... 7 |
| 5. | మొక్కుబడులు నైవేద్యాలు ఆరాధనలు | ....... 7 |
| 6. | దుఆ (ప్రార్థన) ఆరాధనే | ....... 7 |
| 7. | తౌహీద్ మూడు రకాలు | ....... 8 |
| 8. | తౌహీదె జాత్ | ....... 8 |
| 9. | తౌహీదె అస్మావసిఫాత్ | ....... 9 |
| 10. | అల్లాహ్ దూరం దగ్గర అన్ని చూస్తాడు | ....... 10 |
| 11. | అల్లాహ్ అర్థిస్తే సంతోషిస్తాడు, అర్థించనివల్ల ఆగ్రహం వ్యక్తం చేస్తాడు | ....... 12 |
| 12. | మన ప్రవక్త ముహమ్మద్ (స) కూడా అల్లాహ్‌నే ప్రార్థించారు. | ....... 13 |
| 13. | తౌహీదె రుబూబియత్ | ....... 14 |

14. విగ్రహాల పట్ల విగ్రహారాధకుల వ్యర్థ నమ్మకాలు. ....... 14

15. మానవ అవసరాలు రెండు రకాలు ....... 15

16. తౌహీదె ఉలూహియత్ ....... 16

17. ఓ ప్రజలారా! ....... 18

18. ఏకత్వమే ఆరాధనకు పునాది ....... 20

19. తౌహీద్ ప్రాధాన్యత ....... 22

20. తౌహీద్ ఇస్లామ్ ధర్మం పునాదిరాయి ....... 26

21. తౌహీద్ అన్నిటి కంటే విలువైనది, బరువైనది. ....... 26

22. తౌహీద్ పాపాలన్నిటినీ తుడిచివేస్తుంది ....... 27

23. ప్రతివ్యక్తి ఏకదైవారాధకుడుగానే జన్మిస్తాడు ....... 27

24. వాస్త ఏకదైవారాధకుడు విచారణ లేకుండా స్వర్గంలోనికి ప్రవేశిస్తాడు ....... 27

25. తౌహీద్ విధులు ....... 29

26. శక్తియుక్తులు వినియోగించటం, నమ్మకం రెండూ తప్పనిసరి ....... 33

27. అల్లాహ్ నూహ్ జాతిని ముంచి వేసాడు ....... 34





28. తవక్కుల్ తౌహీద్ ఆత్మ మరియు జీవితసామగ్రి ....... 36

29. షిర్క్ వాస్తవం ....... 38

30. షిర్క్‌కి రెండు కారణాలున్నాయి. ....... 39

31. బహుదైవారాధకులు నరకంలో శాశ్వతంగా ఉంటారు. ....... 45

32. షిర్క్ నాలుగు రకాలు ....... 45

33. బహుదైవారాధకులు వారి చిల్లర దైవాలు ఇద్దరూ బలహీనులే ....... 46

34. విగ్రహారాధకుల సాక్ష్యాధారాలు ....... 52

35. విశ్వసృష్టికర్త మాత్రమే సర్వ జ్ఞాని ....... 62

36. సృష్టికర్తనే ఆరాధించాలి ....... 63

37. అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు పరిపూర్ణుడూను ....... 63

38. సంతానం దైవత్వానికి వ్యతిరేకం ....... 63

39. లాభనష్టాలు విశ్వసృష్టికర్త పాలకుడయిన అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి ....... 64

40. అల్లాహ్ పరిపూర్ణ శక్తియుక్తులు గలవాడు ....... 65

41. అల్లాహ్ గోచర అగోచర జ్ఞాని ....... 68

42. మార్గదర్శకున్నే అనుసరించాలి. ....... 68

43. వసీలహ్ ....... 75

44. షరీఅత్తులో షిఫాఅత్ స్థానం ....... 81

45. షఫాఅత్ వాస్తవికత ....... 82

46. షఫాఅత్‌కు విశ్వాసులే అర్హులు ....... 85

47. గులూ అంటే గౌరవాభిమానాల్లో హద్దుమీరి ప్రవర్తించటం ....... 86

48. అగోచరజ్ఞానం వాస్తవికత ....... 89

49. జిన్నాతులకు అగోచరజ్ఞానం లేదు ....... 92

50. దైవదూతలకు అగోచర జ్ఞానం లేదు ....... 92

51. అగోచర జ్ఞానం లేని మూసా (అ) ....... 93

52. ముహమ్మద్ (స) కూ అగోచర జ్ఞానం లేదు ....... 95


★ ★ ★ ★ ★



బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

# ముందుమాట

అల్లాహ్ పరిపూర్ణుడు ఆయనే ఈ విశ్వానికి యజమాని, చక్రవర్తి. ఆయనే సర్వశక్తి సంపన్నుడు ఈ విషయాన్ని మానవులందరూ స్వీకరించారు. అసలు తౌహీద్ వాస్తవికతను గురించి సరిగా తెలియక పోవటం వల్లనే విగ్రహారాధనకు గురికావటం జరుగుతుంది. వారిని సృష్టించింది అల్లాహ్‌యే అని అవిశ్వాసులు, విగ్రహారాధకులు విశ్వసించేవారు. వారిని సృష్టించిన వాడు అల్లాహ్‌యే అయినప్పుడు వారు అల్లాహ్‌నే ఆరాధించాలి. వారిని విగ్రహాలు సృష్టించలేదు మరి విగ్రహాలనెందుకు ఆరాధించాలి?

అల్లాహ్‌యే ఆహారాన్ని ప్రసాదిస్తున్నాడనే సత్యాన్ని విగ్రహారాధకులు, అవిశ్వాసులు అంగీకరించేవారు. అల్లాహ్‌యే ఆహారం ప్రసాదిస్తున్నప్పుడు అల్లాహ్‌కే కృతజ్ఞతలు తెలుపుకోవాలి. విగ్రహాలు ఆహారాన్ని ప్రసాదించలేవు అందువల్ల విగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపుకోనక్కర లేదు. వారి నావ తుఫానులో చిక్కు కొని వారు ప్రమాదానికి గురయితే అల్లాహ్‌నే మొరపెట్టుకునే వారు. ఎందుకంటే అల్లాహ్‌యే వారిని రక్షించగలడని విశ్వసించే వారు. అలాంటప్పుడు మొక్కుబడులు నైవేద్యాలు అల్లాహ్‌కే చెల్లించుకోవాలి. ఆయన పేరు మీదే జంతువులను జబహ్ చేయాలి. సమర్పించుకోవాలి. విగ్రహాలు మహాపురుషులు వారిని రక్షించలేదు. రక్షించ లేరు కూడా అందువల్ల వారికి మొక్కుబడులు నైవేద్యాలు సమర్పించుకోనక్కరలేదు. వారి పేరజంతువులను జబహ్ చేయనక్కరలేదు.

قُلْ لِمَنِ الْأَرْضُ وَمَنْ فِيهَا إِنْ كُنْتُمْ تَعْلَمُونَ ۝ سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَذَكَّرُونَ ۝ قُلْ مَنْ رَبُّ
السَّمَاوَاتِ السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيمِ ۝ سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ أَفَلَا تَتَّقُونَ ۝ قُلْ مَنْ بِيَدِهِ
مَلَكُوتُ كُلِّ شَيْءٍ وَهُوَ يُجِيرُ وَلَا يُجَارُ عَلَيْهِ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ ۝
سَيَقُولُونَ لِلَّهِ ۚ قُلْ فَأَنَّىٰ تُسْحَرُونَ ۝ بَلْ أَتَيْنَاهُمْ
بِالْحَقِّ وَإِنَّهُمْ لَكَاذِبُونَ ۝

అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు ఒకవేళ మీకు తెలిసిఉంటే భూమి, దానిలో ఉన్న ప్రాణులన్నీ ఎవరివి? అని అడగండి! వారు వెంటనే అల్లాహ్ అని సమాధానం ఇస్తారు మరి మీరు ఉపదేశం స్వీకరించరెందుకు? అని అడగండి. "అదే విధంగా సప్తాకాశాలకు, ఉజ్వల సంహాసనానికి ప్రభువు ఎవరు? అని ప్రశ్నిస్తే వారు అల్లాహ్‌యే అని సమాధానం ఇస్తారు.

మరిమీరెందుకు దైవభీతి చెందరు, అని వారిని అడగండి అదేవిధంగా సమస్త విషయాల అధికారం ఎవరి చేతిలో ఉందని, అభయం ఇచ్చేవారెవరని, అతనికి వ్యతిరేకంగా అభయం ఇవ్వబడని వాడెవడని మీకు తెలిసి ఉంటే చెప్పండని వారిని అడగండి? దానికి వారు అల్లాహ్‌యే అని సమాధానం ఇస్తారు. మరిమీరు ఎటువైపు మంత్రాలకు గురి చేయబడుతున్నారు. అని వారిని అడగండి? వాస్తవం ఏమిటంటే సత్యాన్ని వారికి అందజేయడం జరిగింది. నిస్సందేహంగా వీరు అసత్యం పలుకుతున్నారు.

(అల్‌మూమినూన్ - 84-90)

అంటే విశ్వంలో ఉన్న ప్రతి వస్తువుకూ సృష్టికర్త! ఆకాశాలకు, మహాసింహాసనానికి యజమాని అల్లాహ్‌యే. మరి అల్లాహ్‌యే ఆరాధనకు అర్హుడని అంగీకరించడంలో ఆటంకం ఏమిటి?, మరి మీరు ఆయన ఏకత్వాన్ని అంగీకరించి, ఆయన శిక్ష నుండి తప్పించుకునే ఏర్పాటు ఎందుకు చేసుకోరు?, మీబుద్ధిజ్ఞానాలకు ఏమయింది?, ఈజ్ఞానం, అంగీకారం కలిగి ఉన్నప్పటికీ మీరు ఆయన ఆరాధనలో ఇతరులను భాగస్వాములుగా నిలబెడుతున్నారు. భూమ్యాకాశాల సృష్టిలో వారి పాత్ర ఉందనికాదు. వారు కూడా అల్లాహ్ ప్రియ భక్తులు అని, వారికి కూడా అల్లాహ్ కొన్ని అధికారాలు ఇచ్చి ఉన్నాడని మాత్రమే వారి ద్వారా అల్లాహ్ సాన్నిహిత్యాన్ని పొందటానికి ప్రయత్నిస్తారు. ఇటువంటి తప్పుడు ఆలోచనలే ఈనాటి బిద్అతీలలో కూడా ఉన్నాయి. దీని ఫలితంగా వీరు మృతుల నుపిలుస్తారు. వారిని మొరపెట్టుకుంటారు. వారి పేర మొక్కు బడులు, నైవేద్యాలు సమర్పిస్తారు. వారిని అల్లాహ్ ఆరాధనలో భాగస్వాములుగా భావిస్తారు. అందువల్లే అల్లాహ్ మేము వారికి సత్యాన్ని అందజేశాం అని సెలవిచ్చాడు. అంటే అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని స్పష్టంగా తెలియ జేయడం జరిగింది.

మీ సోదరుడు

మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్‌రీ



**తౌహీద్ అంటే ఏమిటి?**

కేవలం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించటాన్ని తౌహీద్ అంటారు.

**ఇబాదత్ (ఆరాధన) అంటే ఏమిటి?**

సజ్దా చేయాలి. తౌహీద్ అంటే ఇదే. రుకూ చేయటం కూడా ఆరాధనే, అందువల్ల రుకూ కేవలం అల్లాహ్ కొరకే చేయాలి. తవాఫ్ కూడా ఆరాధనే, కేవలం బైతుల్లాహ్ చుట్టూ తవాఫ్ చేయడం ఆరాధన అవుతుంది, మొక్కు బడులు, నైవేద్యాలు కూడా ఆరాధనే మొక్కుబడులు నైవేద్యాలు కేవలం అల్లాహ్‌కు చెల్లించటమే తౌహీద్. ఖుర్‌బానీ ఆరాధనే, కేవలం అల్లాహ్ కొరకు ఖుర్‌బానీ చేయటమే తౌహీద్, ప్రార్థన కూడా ఆరాధనే కేవలం అల్లాహ్‌ను ప్రార్థించటమే తౌహీద్.

**షిర్క్ అంటే ఏమిటి?**

అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించటం షిర్క్ అవుతుంది. సజ్దా చేయడం కూడా ఆరాధనే, సజ్దా కేవలం అల్లాహ్ కొరకే, ఒకవేళ ఎవ్వరైనా మహాపురుషుల సమాధులపై సజ్దా చేస్తే అది షిర్క్ అవుతుంది. విగ్రహాలకు సజ్దా చేయడం షిర్క్ అవుతుంది. తల్లి దండ్రులకు సజ్దాచేయడం షిర్క్ అవుతుంది. విగ్రహాలకు వృక్షాలకు, ఇతర సృష్టితాలకు సజ్దా చేయడం షిర్క్ అవుతుంది. తవాఫ్ కూడా ఆరాధనే, ఆరాధన కేవలం అల్లాహ్ కొరకే, ఒకవేళ ఎవ్వరైనా మహాపురుషుల సమాధులచుట్టూ తవాఫ్ చేస్తే అది కూడా షిర్క్ అవుతుంది.

**మొక్కుబడులు నైవేద్యాలూ ఆరాధనే :-** ఆరాధన కేవలం అల్లాహ్ కొరకే ఒకవేళ ఎవ్వరైనా దైవభక్తుల పేర మొక్కు బడులు, నైవేద్యాలు చెల్లిస్తే అదికూడా షిర్క్ అవుతుంది.

**ఖుర్‌బానీ కూడా ఆరాధనే :-** ఆరాధన కేవలం అల్లాహ్ కొరకే. ఒకవేళ ఎవ్వరైనా మాహ్‌బూబ్ సుబ్‌హానీ పేర గ్యారవీ చేయటానికి ఖుర్‌బానీ చేస్తే అది కూడా షిర్క్ అవుతుంది.

**దుఆ (ప్రార్థన) ఆరాధన అవుతుంది :-** సహాయం కోసం కేవలం అల్లాహ్‌ను ప్రార్థించటం తౌహీద్ అవుతుంది. ఒకవేళ ఎవ్వరైనా అవ్‌లియాల సహాయం అర్థించినా, ప్రార్థించినా అది షిర్క్ అవుతుంది. ఉదాహరణకి ఒకవ్యక్తి కష్టాల్లో ఉంటాడు, ఓపీర్‌గారూ నాకు సహాయం చేయండి, నాకు సంతానం లేదు నాకు సంతానం ప్రసాదించండి. అని ప్రార్థించటం కూడా షిర్క్ అవుతుంది. మరోవ్యక్తి ఓ గరీబ్‌నవాబ్ నేను చాలా పేదవాడ్ని నాకు ధనం ప్రసాదించండి, నా వ్యాపారంలో అభివృద్ధిని, శుభాన్నీ ప్రసాదించండని ప్రార్థిస్తాడు. ఇలా ప్రార్థించటం కూడా షిర్క్ అవుతుంది.

తౌహీద్ అంటే ఒకవస్తువును ఒకటిగా భావించడం అని అర్థం. అయితే ఇస్లామీయ పరిభాషలో వాస్తవదైవాన్నే ఆరాధించడం, ఉనికిలో, గుణగణాల్లో, కార్యనిర్వహణలో ఆయన ఒక్కడే అని భావించడం.

**తౌహీద్ మూడురకాలు :-**

★ తౌహీదె జాత్‌వ సిఫాత్,

★ తౌహీదె రుబూబియత్,

★ తౌహీదె ఉలూహియత్ దీన్ని తౌహీదె ఇబాదత్ అని కూడా అంటారు.

**తౌహీదె జాత్ :-**

అల్లాహ్ (త) తన ఉనికిలో ఒకే ఒక్కడు ఆయనకు సంతానం గానీ, తల్లిదండ్రులు గానీ లేరు. ఒకవేళ ఎవరయినా ఆయనకు సంతానం ఉందని, తల్లిదండ్రులు ఉన్నారని, ఆయనకు సమానులు ఉన్నారని అంటే అది షిర్క్ (సాటికల్పించటం) అవుతుంది. ఇది మహాపరాధం, మహాపాపం.

అరబ్బులు కాంతితో సృష్టించ బడిన దైవదూతలను ~~[illegible]~~ అల్లాహ్ కుమార్తెలుగా భావించేవారు. యూదులు ఉజైర్ (అ)ను అల్లాహ్ కుమారునిగా విశ్వసించేవారు. క్రైస్తవులు ఈసా (అ) ను అల్లాహ్ కుమారునిగా భావించే వారు. అల్లాహ్ (త) వారి ఈ మూఢ నమ్మకాన్ని ఖండిస్తూ సూరహ్ ఇఖ్లాస్ అవతరింపజేసాడు.

قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ۝ اَللّٰهُ الصَّمَدُ ۝ لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ۝ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ۝

ఇలా పలుకు "ఆ అల్లాహ్ ఒకే ఒక్కడు. అల్లాహ్ అక్కరలేని వాడు, ఆయనకు సంతానం లేదు. ఆయన ఎవరి సంతానము కాదు. ఆయనకు పరిసమానులు ఎవరూ లేరు. (అల్‌ఇఖ్‌లాస్ - 112)

మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)ను నీ ప్రభువు యొక్క వంశాన్ని గురించి తెలుపు అని పట్టు పట్టారు. అప్పుడు అల్లాహ్ (త) సూరహ్ ఇఖ్‌లాస్ అవతరింపజేస్తూ అల్లాహ్ సాటి లేనివాడని, ఆయనకు ఆయనే సాటి అని తెలిపాడు.

لَيْسَ كَمِثْلِهٖ شَيْءٌ وَهُوَ السَّمِيْعُ الْبَصِيْرُ

ఆయనకు పోలినవస్తువు ఏదీ లేదు.

అయన ఒకే ఒక్కడు, ఆయన అక్కరలేనివాడు, ఒక హదీసె ఖుదుసిలో అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు. మానవుడు నన్ను తిడుతున్నాడు అంటే నాకు సంతానాన్ని అంటగడుతున్నాడు కాని నేను ఒకే ఒక్కడ్ని, అక్కరలేని వాడిని, నేను ఎవరినీ కనలేదు, నేను ఎవరికీ పుట్టలేదు, నాకుసాటి ఎవరూ లేరు. (బుఖారీ)

ఈ సూరహ్‌లో అనేక దేవుళ్ళను పూజించె వారిని అల్లాహ్‌కు సంతానం ఉందని భావించే వారిని, అల్లాహ్ భాగస్వాములు కలిగి ఉన్నాడని భావించే వారిని, ఏకంగా అల్లాహ్ ఉనికే లేదని భావించే వారిని ఖండించడం జరిగింది.



**అల్లాహ్ ఆదేశం :-**

وَّاَنَّهٗ تَعٰلٰى جَدُّ رَبِّنَا مَا اتَّخَذَ صَاحِبَةً وَّلَا وَلَدًا ۙ
وَّاَنَّهٗ كَانَ يَقُوْلُ سَفِيْهُنَا عَلَى اللّٰهِ شَطَطًا ۙ وَّاَنَّا ظَنَنَّآ اَنْ لَّنْ تَقُوْلَ الْاِنْسُ وَالْجِنُّ
عَلَى اللّٰهِ كَذِبًا ۝

వారు ఇలా అన్నారు "మా ప్రభువు వైభవం చాలా గొప్పది. ఘనమైనది. ఆయన ఎవ్వరినీ భార్యగా కుమారునిగా చేసుకోలేదు. ఇంకా ఇలా అన్నారు. మనలోని అవివేకులు కొందరు అల్లాహ్ విషయంలో ఎన్నో సత్యవిరుద్ధమైన విషయాలు పలుకుతున్నారు. వారింకా ఇలా అన్నారు "మానవులు జిన్నాతులు దేవుని గురించి ఎన్నడూ అసత్యం పలుకరని మేము భావించాము.

(అల్‌జిన్న - 3,4,5)

**తౌహీదె అస్మావ సిఫాత్ :-**

అల్లాహ్ (త) తన గుణగణాల్లో ఒంటరివాడు మరియు ఉపమానం లేనివాడు. అంటే అల్లాహ్ (త) కలిగి ఉన్నగుణాలలో ఇతరులను చేర్చరాదు ఉదాహరణకి

'عَالِمُ الْغَيْبِ وَالشَّهَادَةِ'

అల్లాహ్ గుణాలలో ఒకటి గోచర అగోచరాలను ఎరిగిన వాడు ఒకవేళ ఎవరైనా ఫలానా వ్యక్తికి గోచర అగోచరాల జ్ఞానం ఉందని భావిస్తే అది తౌహీదె అస్మావ సిఫాత్‌కి వ్యతిరేకం. అంటే షిర్క్ అన్నమాట. అల్లాహ్ గుణాలలో సర్వం వినేవాడు, సర్వం చూచేవాడు అనేవి ఉన్నాయి. అల్లాహ్ (త) ప్రపంచంలోని సృష్టితాల యొక్క ప్రతి పిలుపును, మొరలను ఎక్కడ నుండైనా, ఏసమయాన్నయినా, ఏస్థితిలో ఉన్నా వింటాడు సృష్టితాల విషయాలన్ని అల్లాహ్‌కు తెలుసు, సృష్టితాల కదలికలన్నీ అల్లాహ్‌కు తెలుసు, కాని ఇతరుల గురించి ఇలాంటి విశ్వాసం కలిగి ఉంటే అది షిర్క్ ఫిస్సిఫాత్ అవుతుంది.

لَيْسَ كَمِثْلِهٖ شَيْءٌ ۚ وَهُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ۝

ఆయనకు పోలిన వస్తువు ఏదీలేదు. ఇంకా ఆయన అన్నీ వినేవాడు, అన్నీ చూచేవాడును.

మానవుడు కూడా వినేశక్తి, చూచేశక్తి కలిగి ఉన్నాడు. మానవుడు సృష్టితాల్లో ఒకడు, అల్లాహ్ దాసుడు, మానవుని వినేశక్తి కూడా అసంపూర్ణం, చూచేశక్తి కూడా అసంపూర్ణం, కాని అల్లాహ్ చూచే వినేశక్తులు పరిపూర్ణమైనవి.

అల్లాహ్ వింటాడు. మానవుడు కూడా వింటాడు. కాని మానవుడు వినికిడి అల్లాహ్ వినికిడి వంటిది కాదు. అల్లాహ్ దూరం నుండి కూడా వింటాడు, దగ్గర నుండి

కూడా వింటాడు, కాని మానవుడు అలావినలేడు. ప్రవక్తలు, అవ్‌లియాలు కూడా మానవులే వారు కూడా అలావినలేరు. అల్లాహ్ (త) భూమిపై నడుస్తున్న చీమశబ్దంకూడా వినగలడు, ఆకాశంలో ఉన్న దైవదూతల మాటలు కూడా వినగలడు కాని మానవుడు అలా వినలేడు.

**అల్లాహ్ దూరం దగ్గర అన్నీ చూస్తాడు :-** అల్లాహ్ భూవాసులనూ చూస్తాడు, ఆకాశవాసులనూ చూస్తాడు. భూమిలో ఏమున్నది ఆకాశంలో ఏమున్నది అన్నీ చూస్తాడు. కాని మానవుడు అలాచూడలేడు. ప్రవక్తలు, మహాపురుషులు మానవులే, వీరు దైవంలా చూడలేరు అల్లాహ్ వెలుగులోనూ, చీకటిలోనూ చూడగలడు. కాని మానవుడు అలా చూడలేడు. ప్రవక్తలు, మహాపురుషులు మానవులే, వీరు దైవంలా చూడలేరు, అల్లాహ్ వెలుగులోనూ, చీకటిలోనూ చూడగలడు, కాని మానవుడు అలా చూడలేడు. ఎందుకంటే అల్లాహ్‌కూ మానవునికి చాలా తేడా ఉంది. అల్లాహ్ పరిపూర్ణుడు మానవుడు అసంపూర్ణుడు అల్లాహ్ దృఢమైన శక్తి గలవాడు. మానవుడు బలహీనుడు, అల్లాహ్ సంపదలన్నిటికీ నిలయం కానిమానవుడు అక్కరగలవాడు, నిస్సహాయుడు అల్లాహ్ సజీవుడు నిత్యం సజీవంగా ఉంటాడు.

మానవునికి మరణం సంభవిస్తుంది. ప్రవక్తలు, మహాపురుషులు కూడా మరణించారు. ఆదమ్ (అ) మరణించారు. ముహమ్మద్ (స) కూడా మరణించారు. ప్రవక్తలకు మరణం సంభవించినప్పుడు మహాపురుషులకు మరణం ఎందుకు రాదు? మహాపురుషులు కూడా మరణించారు చనిపోయిన వారు వినలేరు. చూడలేరు. చనిపోయిన వారు మనమాట వినలేరు మన స్థితిని చూడలేరు, అదేవిధంగా మరణించిన ప్రవక్తలు కూడా మనమాట వినలేరు. మన స్థితిని చూడలేరు.

అల్లాహ్ (త) సముద్రంలోని చేపల పిలుపును కూడా వింటాడు ఆకాశంలో ఉన్న దైవదూతల మాటలు కూడా వింటాడు. కాని మానవుడు చేపల శబ్దం వినలేడు. ఆకాశంలో దైవదూతల మాటలూ వినలేడు. మానవుడు బ్రతికి ఉన్నా వినలేడు, అటువంటప్పుడు మరణించిన వ్యక్తి ఎలా వినగలడు? ప్రవక్తలు, మహాపురుషులు మానవులే, వారు బ్రతికి ఉన్నా భూమ్యాకాశాల్లో ఉన్న ఏవస్తువునూ చూడలేరు. చేపల పిలుపు వినలేరు, దైవదూతల మాటలూ వినలేరు. ఇప్పుడు వీరందరూ మరణించి ఉన్నారు. అటువంటప్పుడు వారిలో చూచే శక్తి వినే శక్తి ఎక్కడి నుండి వస్తుంది.

అయితే ఇప్పుడు చాలా మంది ప్రజలు ప్రవక్తల, మహా పురుషుల సమాధులవద్దకు వెళ్ళి సహాయం కొరకు అర్థిస్తారు. తమ దీనస్థితిని గురించి విలపిస్తారు. ఇదంతా మహాపరాధం, ధర్మవ్యతిరేకం, ఎందుకంటే సమాధుల్లో ఉన్న ప్రవక్తలు, మహాపురుషులు మన మొరలను వినలేరు, మన దుస్థితిని చూడలేరు. అంతేకాదు ఎవరు పిలుస్తున్నారనేది కూడా వారికి తెలియదు.



ఒకవేళ వీరు అల్లాహ్‌కు మొరపెట్టుకుంటే, సహాయం కొరకు అల్లాహ్‌ను అర్థిస్తే, తమ దుస్థితి గురించి అల్లాహ్‌కు విన్నవించుకుంటే ఎంతో బాగున్ను, ఎందుకంటే అల్లాహ్ వినగలడు, చూడగలడు, ఎటువంటి సహాయం అయినా చేయగలడు ఆయనే ఈ విశ్వానికి యజమాని మరియు ఆహార ప్రదాత.

وَاِذَا سَاَلَكَ عِبَادِىْ عَنِّىْ فَاِنِّىْ قَرِيْبٌ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ فَلْيَسْتَجِيْبُوْا لِىْ وَلْيُؤْمِنُوْا بِىْ لَعَلَّهُمْ يَرْشُدُوْنَ

అల్లాహ్ ఆదేశం :-

**నాదాసులు నాగురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత దగ్గరగానే ఉన్నానని, పిలిచేవాడు నన్ను పిలిచినపుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం ఇస్తాను. అనీ, ఓ ప్రవక్తా వారికి తెలుపు వారు నా సందేశాన్ని స్వీకరించాలి. నన్ను విశ్వసించాలి. వారు రుజుమార్గం పొందే అవకాశం ఉంది. (అల్‌బఖర్‌హ - 186)**

ప్రవక్త(స) అనుచరులలో కొందరు మన ప్రభువు దూరంగా ఉంటే బిగ్గరగా పిలుద్దాం, ఒకవేళ దగ్గరగా ఉంటే మెల్లగా పిలుద్దాం అని అన్నారు. ఈ వాక్యంలో అల్లాహ్ (త) నేను మీకు దగ్గరగా ఉన్నానని చివరికి మీ ప్రాణనాడికన్నా దగ్గరగా ఉన్నానని తెలియజేసాడు. ఆతరువాత అల్లాహ్ (త) మానవ మార్గదర్శకత్వానికి కావలసిన విషయాలను ఆదేశించాడు.

వీటివల్ల మూఢవిశ్వాసాల కాండము తెగిపోతుంది. అంటే ఒక వ్యక్తి నన్ను పిలిచినపుడు అతని అర్థింపు లేదా పిలుపును వినడమేకాదు స్వీకరిస్తాను కూడా, దీని ద్వారా అల్లాహ్ (త) పాపాత్ముల మొరలను ఆలకించడు స్వీకరించడు అందువల్ల పుణ్యాత్ములను, మహాపురుషులను ఆశ్రయించడం, వారి ముందు తమ కష్టాలను విన్నవించుకోడం తప్పనిసరి అనే మూఢనమ్మకాలను ఖండించటం జరిగింది. ఈ వాక్యంలో అల్లాహ్ (త) తన ప్రియ భక్తులదీవింటాడు పాపాత్ములదీ వింటాడు. అంతేకాదు వాటిని స్వీకరిస్తాడు అని సమాధానం ఇవ్వబడింది.

وَقَالَ رَبُّكُمُ ادْعُوْنِىْٓ اَسْتَجِبْ لَكُمْ ۭ اِنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِىْ سَيَدْخُلُوْنَ جَهَنَّمَ دٰخِرِيْنَ

అల్లాహ్ ఆదేశం :-

**మీ ప్రభువు ఇలా ఆదేశించాడు, నన్నే ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను స్వీకరిస్తాను. గర్వానికి లోనై నా ప్రార్థనకు విముఖత చూపేవారు తప్పనిసరిగా అవమానానికి, పరాభవానికి గురయి నరకంలో ప్రవేశిస్తారు. (అల్‌మూమిన్ - 60)**

ప్రార్థన, ఆరాధన రెండూ ఒకటే, పైగా దుఆ ఆరాధన యొక్క గుజురు వంటిది. అంటే అల్లాహ్‌తో దుఆ చేయని వారిని అల్లాహ్ నరకంలోనికి ప్రవేశింపజేస్తాడు. ఈ వాక్యంలో అల్లాహ్ (త) నేరుగా నన్నే ప్రార్థించండని, ఇతరుల సిఫారసు ఎంతమాత్రం అవసరంలేదని ఆదేశించాడు ఈవాక్యంలోని రెండువ భాగంలో నా ప్రార్థన పట్ల అహంకారంగా ప్రవర్తించిన వారిని నరకంలో పడవేస్తానని హెచ్చరించాడు.

**అర్థిస్తే సంతోషిస్తాడు అల్లాహ్ అర్థించని వల్ల ఆగ్రహం వ్యక్తంచేస్తాడు :-** ప్రార్థన యొక్క ప్రత్యేకత ఇదే మానవుడు అల్లాహ్‌ను ప్రార్థిస్తాడు ప్రార్థన ఒక్కోసారి ఫలిస్తుంది. ఒక్కోసారి ఫలించదు. ప్రార్థిన ఫిలించలేదు అంటే అశ్రద్ధగా ప్రార్థించాడన్నమాట ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

**اُدْعُوا اللّٰـهَ وَاَنْتُمْ مُوْقِنُوْنَ بِالْاِجَابَةِ وَاعْلَمُوْا اَنَّ اللّٰهَ لَا يَسْتَجِيْبُ مِنْ قَلْبٍ غَافِلٍ لَاهٍ**

**ఆయన తప్పకుండా స్వీకరిస్తాడనే ధృఢనమ్మకంతో అల్లాహ్‌ను ప్రార్థించాలి. గుర్తుంచుకోండి! అల్లాహ్ (త) అశ్రద్ధగా ప్రార్థించేవాని ప్రార్థనను స్వీకరించడు. (బుఖారీ)**

ప్రవక్తలందరూ అల్లాహ్‌నే ప్రార్థించేవారు సహాయం కొరకు ఆయన్నే అర్థించే వారు, అంతే కాదు మీరు కూడా అల్లాహ్‌నే ప్రార్థించండని మనకు హితబోధ చేసారు. ఉదాహరణకు అదమ్ (అ) అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

قَالَا رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا ۫ وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿٢٣﴾

**ఓ మా ప్రభూ! మమ్మల్ని మేము అన్యాయం చేసుకున్నాం, నీవు గనక మమ్మల్ని మన్నించకపోయినా, కరుణించకపోయినా మేము నిస్సందేహంగా సర్వనాశనం అయిపోతాము. (అల్‌ఆరాఫ్ - 23)**

యూనుస్ (అ)ను చేప మింగి వేసింది, ఆయన చాలా విచారించారు. అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

فَنَادٰى فِى الظُّلُمٰتِ اَنْ لَّآ اِلٰهَ اِلَّآ اَنْتَ سُبْحٰنَكَ ۖ اِنِّىْ كُنْتُ مِنَ الظّٰلِمِيْنَ ﴿٨٧﴾

**చివరకు అతను అంధకారమైన చీకట్లలో నుండి ఇలా మొరపెట్టుకున్నారు. నీవు తప్ప ఆరాధ్యుడు లేనేలేడు, నీవు పరిశుద్ధుడవు నిస్సందేహంగా నేను అపరాధిని. (అల్‌అంబియా - 27)**

అప్పుడు అల్లాహ్ (త) అతన్ని రక్షించాడు. సజీవంగా అతన్ని చేపకడుపులో నుండి బయటికి తీసివేసాడు.



అదేవిధంగా ఇబ్రాహీమ్ (అ) వృద్ధ్యాప్యానికి చేరుకున్నారు. సంతాన కోరిక కలిగింది. అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

رَبِّ هَبْ لِىْ مِنَ الصّٰلِحِيْنَ ﴿١٠٠﴾

**ఓ నా ప్రభూ! నాకు ఉత్తమ సంతానాన్ని ప్రసాదించు. (అస్సాప్పాత్ - 100)**

అదేవిధంగా అయ్యూబ్ (అ) వ్యాధికి గురయ్యారు, అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

وَاَيُّوْبَ اِذْ نَادٰى رَبَّهٗٓ اَنِّىْ مَسَّنِىَ الضُّرُّ وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿٨٣﴾

**ఓ నా ప్రభూ! నాకు వ్యాధి సోకింది. నీవు కరుణామయులలో కెల్లా గొప్ప కరుణామయుడవు (అల్‌అంబియా - 83)**

అల్లాహ్ (త) అతని వ్యాధిని దూరంచేసి స్వస్థత ప్రసాదించాడు. మూసా (అ) ప్రయాణంలో ఉన్నారు. ఆకలి దప్పికలు గల దీన స్థితిలో ఒక బావివద్ద చెట్టు నీడలో కూర్చున్నారు. ప్రజలు నీళ్ళు తోడుకుంటున్నారు. మూసా (అ) ఇద్దరు అమ్మాయిలను చూసారు. వారు ఒక మూల ఒంటరిగా నిలబడి తమ పశువులను ఆపి ఉన్నారు. మూసా (అ) వారిని అడిగి సంగతి తెలుసుకున్నారు. ప్రజలను ఆపి వారి పశువులకు నీరు త్రాపించారు. ఆతరువాత అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

فَقَالَ رَبِّ اِنِّىْ لِمَآ اَنْزَلْتَ اِلَىَّ مِنْ خَيْرٍ فَقِيْرٌ ﴿٢٤﴾

**ఓ నా ప్రభూ! నీవునాపై ఏమేలును అవతరింపజేసినా, నేను దాని అవసరం కలవాడినే. (అల్‌ఖసస్ - 24)**

అల్లాహ్ సన్నిధిలో మూసా ప్రార్థన స్వీకరించబడింది. ఇల్లు దొరికింది. ఇల్లాలు లభించింది. శాంతి లభించింది షుఐబ్ (అ) గౌరవాభిమానాలు లభించాయి.

**మన ప్రవక్త ముహమ్మద్ (స) కూడా అల్లాహ్‌నే అర్థించారు :-** మక్కా అవిశ్వాసులు ముస్లిములను నాశనం చేయాలని మదీనాపై దాడిచేసారు. ప్రవక్త (స) 313 మంది ముస్లిములను వెంటబెట్టుకొని వాళ్ళను ఎదుర్కొనడానికి వెళ్ళారు వాళ్ళు వీళ్ళకంటే రెండింతలు అధికంగా అంటే 1000 ఉన్నారు. ఇరువర్గాలూ బదర్ ప్రాంతానికి చేరుకున్నాయి. ప్రవక్త (స) అల్లాహ్‌ను ఇలా ప్రార్థించారు.

**اَللّٰهُمَّ اَنْجِزْلِى مَاوَعَدْتَنِى اَللّٰهُمَّ اِنْ تُهْلِكْ هٰذِهِ الْعَصَابَةَ مِنْ اَهْلِ الْاِسْلَامِ لَا تُعْبَدْ.**

**ఓ నా ప్రభూ! నీవు నాతో చేసిన వాగ్దానాన్ని పూర్తి చేయి. ఓ నా ప్రభూ! ముస్లిముల్లోని ఈ కొందరు యువకులు హతమార్చబడితే నిన్ను ఆరాధించటానికి ఎవరూ ఉండరు.**

అప్పుడు అల్లాహ్ (త) ఈ ప్రార్థనను మన్నించి బదర్ యుద్ధంలో ఈ పిడికెడు మంది యువకులకు విజయాన్ని, సాఫల్యాన్ని ప్రసాదించాడు.

**తౌహీదె రుబూబియత్ :-** దీని అర్థం అల్లాహ్‌యే ఈవిశ్వానికంతటకీ సృష్టికర్త యజమాని, ఆహార ప్రదాత, పరిపోషకుడు, జీవన్మ రణాలను ప్రసాదించేవాడు, సృష్టితాల అవసరాలను తీర్చేవాడు విశ్వాన్ని నడిపిస్తున్న ఏకైక చక్రవర్తి, మక్కా అవిశ్వాసులు తమ విగ్రహాలను ఎంతో గౌరవించేవారు. వాటిపట్ల ఇంతచిన్న అగౌరవాన్ని కూడా భరించేవారు కారు, వాటిపట్ల ఇంత భక్తి భావం ఉన్నా వాటికి ఒక్క గింజైనా సృష్టించేశక్తి ఉందని మాత్రం భావించేవారుకారు. ఎందుకంటే ఈ విశ్వానికి సృష్టికర్త, పాలకుడు, పరిపోషకుడు, నిర్వాహకుడు అల్లాహ్‌యే అని, విగ్రహాలు ఇవేవీ చేయలేవని భావించేవారు. అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు.

قُلْ مَنْ يَّرْزُقُكُمْ مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ اَمَّنْ يَّمْلِكُ السَّمْعَ وَالْاَبْصَارَ وَمَنْ
يُّخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ وَيُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ
وَمَنْ يُّدَبِّرُ الْاَمْرَ ۭ فَسَيَقُوْلُوْنَ اللّٰهُ ۚ فَقُلْ اَفَلَا تَتَّقُوْنَ ۝

**వారిని అడుగు! భూవ్యాకాశాలనుండి మీకు ఉపాధి ప్రసాదించే వారెవరు? వినేశక్తి చూసే శక్తి ఎవరి అధీనంలో ఉన్నాయి? ప్రాణములేని దాని నుండి ప్రాణమున్న దానిని, ప్రాణమున్న దాని నుండి ప్రాణముులేని దానిని వెలుపలకు తీసేవాడు ఎవడు? ఈ విశ్వ వ్యవస్థను నడుపుతున్నవాడు ఎవడు? వారు తప్పకుండా అల్లాహ్ అనే అంటారు. (యూనుస్ - 31)**

**విగ్రహాలపట్ల విగ్రహారాధకుల వ్యర్థనమ్మకాలు :-** విగ్రహారాధకులు మూఢ నమ్మకాల వల్ల విగ్రహాలను ఆరాధించేవారు. ఈ విగ్రహాలు మా ప్రమాదాలు, కష్టాలు దూరం చేస్తాయని, వారిని మేము ఎక్కడి నుండి పిలిచినా వింటారని, సహాయం చేస్తారని భావించేవారు. అల్లాహ్ మా ప్రార్థనలు వినడు, మా విగ్రహాలు మధ్య వర్తులుగా వ్యవహరిస్తారు. వీరు మమ్మల్ని అల్లాహ్‌కు దగ్గర చేస్తారు. ఒకవేళ తీర్పుదినమే సంభవిస్తే వీరు అల్లాహ్ వద్ద మా కొరకు సిఫారసు చేస్తారు. మమ్మల్ని నరకశిక్షనుండి రక్షించుకుంటారు అని కూడా భావించే వారు. వీరిలో మరికొందరు ఫలానాపీరుసాహెబ్‌గారిచేతి పై వాగ్దానం చేసుకోవడమే నరక శిక్ష నుండి రక్షణ పొందటానికి చాలు అని భావిస్తారు.

తీర్పుదినం నాడు వాస్తవం అవిశ్వాసుల ముందు వచ్చినప్పుడు ఇలాంటి మాటలన్నీ మరచిపోతారు. అంతేకాదు అసలు వారు ఆ విగ్రహాలను ఎందుకు ఆరాధించేవారో కూడా వారికి గుర్తుండదు. మక్కా అవిశ్వాసులు ఈ వాక్యంలో ఉన్న విషయాలన్నిటినీ స్వీకరించేవారు. వీటి వల్ల అల్లాహ్‌యే ప్రభువని విశ్వసర్వాధికారాలు ఆయన చేతుల్లోనే



ఉన్నాయని తెలుస్తుంది. అల్లాహ్‌కు సాటి కల్పించటానికి వ్యతిరేకంగా ఇక్కడ ఒక సాక్ష్యాన్ని పేర్కొనడం జరిగింది. ఎందుకంటే పోషించిన వాడినే ఆరాధించాలి. ఇదే సత్యం ఇదే వాస్తవం. ఒకవేళ మీరు అల్లాహ్‌తో పాటు ఇతరులను ఆరాధించినా, ఇతరులను ప్రార్థించినా మార్గ భ్రష్టత్వానికి గురయినట్టే, మరోవాస్తవం ఏమిటంటే అంధకారంగా అహంకారంగా, పక్షపాతంగా ప్రవర్తించే వారు ఎన్నడూ రుజు మార్గం పొందలేరు వారికి విశ్వాస భాగ్యం కూడా కలుగదు. మక్కా అవిశ్వాసులు అల్లాహ్‌యే వారినీ, విశ్వాన్నంతటినీ సృష్టించాడని ఇందులో ఇతరుల ప్రమేయం లేదని భావించేవారు.

ఈ వాక్యంలో అవిశ్వాసులకు రెండు విషయాలను గురించి తెలియపరచటం జరిగింది. ఒక విషయం ఏమిటంటే మొదటి సారి సృష్టించేవాడు రెండవసారి కూడా సృష్టించగలడు, అయితే రెండవసారి సృష్టించటం అల్లాహ్‌కు ఎంతో సులభం రెండవవిషయం ఏమిటంటే మొదటి సారి సృష్టించటంలో మీ కల్పితఆరాధ్యుల ప్రమేయం లేనప్పుడు రెండవసారి సృష్టించటంలో వారు భగస్వాములు ఎలా కాగలరు? రుజుమార్గం అనేది వాస్తవం, ఇది మానవుని జీవితరంగాలన్నిటిపై అంటే సంస్కృతి, నైతికత సాంప్రదాయ, సామాజిక, రాజకీయ, జ్ఞాన, మానసిక, అర్థిక వ్యవహారాలకు సరైన సూత్రాలు చూపించడం, వ్యక్తిగతంగా సామూహికంగా ప్రతి ఒక్కరి హక్కుల పట్ల దృష్టి కలిగిఉంది. వాటికి కావలసిన విశాలజ్ఞానం వివేకం అల్లాహ్‌కు తప్ప ఇతరులకు లేవు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి లేదా అధికారి లేదా సంస్థ ఇటువంటి సూత్రాలు ఉపదేశించదలచినా తన జాతి, తన పరిసర వాతావరణం యొక్క ప్రభావం తనపై తప్పకుండా ఉంటుంది. కాని అల్లాహ్ దృష్టిలో అందరూ సమానులే ఆయనే రుజుమార్గం ప్రసాదించడానికి, ఆదేశించడానికి అర్హుడు.

అయితే మిగతా ఆరాధ్యులందరూ దీనికి అనర్హులు మరి రుజుమార్గం ప్రసాదించే, ఆదేశించే అర్హతగల అల్లాహ్‌కు విధేయత చూపాలా? లేకా తమ్ము తాము కూడా రుజుమార్గం చూపలేని వారికి విధేయత చూపాలా! ఆలోచించండి.

**మానవ అవసరాలు రెండు రకాలు :-** ఒకరకం ఏమిటంటే మానవుని ఆరాధ్యుడు పరిపూర్ణ రక్షకుడుగా ఉండాలి. ప్రార్థనలను వినేవాడుగా స్వీకరించేవాడుగా అవసరాలను తీర్చేవాడుగా, ఆపదలను, కష్టాలను గట్టెంక్కించేవాడుగా, పూర్తి నమ్మకంగలవాడుగా ఉండాలి. అల్లాహ్ తప్ప ఇతరు లెవ్వరూ ఇటువంటి గుణాలు కలిగిలేరు.

మానవుని మరోఅవసరం ఏమిటంటే అతనికి ఒక మార్గదర్శి ఉండాలి. అతనికి సరైన మార్గంలో నడిపించటానికి. ఇటువంటివాడు కూడా అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ కాలేరు, అందువల్ల తెలిసివచ్చిందేమిటంటే అల్లాహ్ తప్ప అరాధనకు విధేయతకు అర్హులు ఇతరు లేవ్వరూ లేరు. ఇకమిగిలిందల్లా పక్షపాతం, మొండి తనమే మిగిలి ఉంటుంది. వీటివల్ల మానవుడు అవిశ్వాసానికి, దైవానికి సాటికల్పించటానికి, మూర్ఖత్వానికి, అధర్మ పద్ధతులకు గురవుతాడు. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

అల్లాహ్ ఆదేశం :-

قُلْ مَنْ رَّبُّ السَّمٰوٰتِ السَّبْعِ وَرَبُّ الْعَرْشِ الْعَظِيْمِ ۞ سَيَقُوْلُوْنَ لِلّٰهِ ۚ قُلْ اَفَلَا تَتَّقُوْنَ ..

ఇలాపలుకు సప్తాకాశాలకూ, మహాసింహాసనానికి ప్రభువు ఎవరని? వారు తప్పకుండా అల్లాహ్ అని అంటారు. (అల్‌మూమినూన్ - 86,87)

ఈ వాక్యంలో భూమ్యాకాశాలకు వాటిలో ఉన్న సర్వానికి సృష్టికర్త అల్లాహ్‌యే అని భావిస్తున్నప్పుడు ఆరాధనకు కూడా ఆ ఒక్క అల్లాహ్‌యే అర్హుడని భావించడానికి గల అటంకం ఏమిటని ప్రశ్నించడం జరిగింది. మరిమీరు ఆయన ఏకత్వాన్ని స్వీకరించి ఆయన శిక్ష నుండి తప్పించుకునే ప్రయత్నం ఎందుకుచేయరు?

**తౌహీదె ఉలూహియత్ (తౌహీదె ఇబాదత్) :-** దీని అర్థం ఏమిటంటే అల్లాహ్ మాత్రమే ఆరాధనకు విధేయతకు అర్హుడు ఆయన ముందే తల వంచాలి ఆయన్నే గౌరవించాలి ఆయన పట్ల ప్రత్యేక ప్రేమకలిగి ఉండాలి. ఆయన్నే ఆపదల్లో, కష్టాల్లో, దుఃఖాల్లో మొరపెట్టుకోవాలి, అల్లాహ్‌యే లాభనష్టాలు చేకూర్చేవాడని భావించాలి. ఆయనకే భయపడాలి. అతని ఆరాధన అతని జీవన్మరణాలు అన్ని అల్లాహ్ కొరకే అయిఉండాలి. దీనినే తౌహీదె ఇబాదత్ అని కూడా అంటారు.

అల్లాహ్ ఆదేశం :-

وَمَآ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ اِلَّا نُوْحِيْٓ اِلَيْهِ اَنَّهٗ لَآ اِلٰهَ اِلَّآ اَنَا فَاعْبُدُوْنِ ۞

**మేము నీ కంటే ముందు ఏ ప్రవక్తను పంపినా "నా తప్ప ఆరాధ్యుడు లేడు మరి నన్నే ఆరాధించండి. "అనే దైవవాణిని అవతరింపజేసాము (అల్‌అంబియా-25)**

నూహ్ (అ) తన జాతిని ఇలా ఉపదేశించారు.

لَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ

**ఓ నాజాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. (అల్‌ఆరాఫ్ - 59)**

హూద్ (అ) ఇలా ఉపదేశించారు.

قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ۚ اَفَلَا تَتَّقُوْنَ ۞

**నాజాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు మరి మీరు భయపడరెందుకు? (అల్ ఆరాఫ్ - 65)**



సాలిహ్ (అ) ఇలా ఉపదేశించారు. :-

قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ۚ

**ఓ నాజాతి సోదరులారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. (అల్‌ఆరాఫ్ - 85)**

ఈసా (అ) ఇలా ఉపదేశించారు. :-

اَنِ اعْبُدُوا اللّٰهَ رَبِّيْ وَرَبَّكُمْ ۚ

అల్లాహ్‌నే ఆరాధించండి, ఆయన నాకూ ప్రభువే మీకూ ప్రభువే. (అల్‌మాయిదహ్ - 117)

ప్రవక్త ముహమ్మద్ (స) సందేశ ప్రస్తావన :-

قُلْ يٰٓاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيْنَنَا وَبَيْنَكُمْ اَلَّا نَعْبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ شَيْـًٔا وَّلَا يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ ۚ

**ప్రవక్తా ఇలా పలుకు! ఓ గ్రంథ ప్రజలారా! మాకూ మీకూ మధ్య సమానమైన ఒక విషయం వైపుకురండి. అది "మనం అల్లాహ్‌ను తప్ప ఇతరు లెవ్వరినీ ఆరాధించరాదు. ఆయనకు భాగస్వాములుగా ఎవరినీ నిలబెట్టరాదు. అల్లాహ్‌ను వదలి మనలో ఒకరు ఇంకొకరిని మన ప్రభువులుగా నిలబెట్టరాదు. (ఆలిఇమ్రాన్ - 64)**

ఈ వాక్యంలో విగ్రహాలను గానీ, శిలువలనుగానీ, అగ్నినిగానీ, మరేవస్తువును గానీ ఆరాధించరాదని కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలని హితబోధ చేయడం జరిగింది. ప్రవక్తలందరి సందేశ సారాంశం కూడా ఇదే. మీరు ఈసా (త)ను, ఉజైర్ (అ)ను అల్లాహ్ కుమారులుగా, దైవత్వంలో భాగస్వాములుగా కల్పించుకున్నారు. ఇది ఘోరమైన అపరాధం. వారికి దైవత్వంలో ఎటువంటి స్థానమూ లేదు, వాళ్ళూ మానవులే, అని సూచించడం జరిగింది. రెండవ విషయం ఏమిటంటే మీరు మీ ధార్మిక పండితులకు, విద్వాంసులకు ధర్మాధర్మ అధికారాన్ని అప్పజెప్పి దైవత్వంలో వారికి కూడా భాగస్వామ్యం కల్పించారు. ఇది కూడా ఘోర అపరాధమే, ధర్మా ధర్మఅధికారం కేవలం అల్లాహ్‌కే చెల్లుతుంది.

(ఇబ్నెకసీర్, ఫత్‌హుల్ ఖదీర్)

ఖుర్‌ఆన్‌లోని ఈ ఆదేశం ప్రకారం ప్రవక్త (స) రోమ్ చక్రవర్తి హిర్‌ఖల్‌కు ఒక ఉత్తరం వ్రాసారు. అందులో ఈవాక్యం యొక్క వివరణ ఇస్తూ ఇస్లామ్ స్వీకరించమని పిలుపునిచ్చారు. ఇంకా నీవు ఇస్లామ్ స్వీకరిస్తే నీకు రెట్టింపు పుణ్యం లభిస్తుంది. లేదా నీ ప్రజల పాపమంతా నీపై పడుతుంది. అని పేర్కొన్నారు. (బుఖారీ)

పైవాక్యాలవల్ల ప్రవక్తలందరూ కేవలం అల్లాహ్‌ను ఆరాధించాలనే సందేశ ప్రచారం చేసారని, ఇదే వారి ముఖ్య అంశంగా ఉండేదని తెలుస్తుంది. నమాజ్, రోజ, జకాత్ హజ్, ఖుర్బానీ, దానధర్మాలు, రుకూ, సజ్దా, మొక్కుబడులు నైవేద్యాలు, ప్రార్థనలు, వేడుకోలు, తవాఫ్, ఏతెకాఫ్, సహాయం కోరటం, సహాయం అర్థించటం, విధేయత మొదలైనవన్నీ అల్లాహ్ ప్రీతి కొరకే చేయాలి. వీటిలో ఇతరులను భాగస్వాములుగా చేర్చటం షిర్క్ ఫిల్ ఇబాదహ్ అంటే "ఆరాధనలో సాటి కల్పించటం" అవుతుంది.

ముహమ్మద్ ఇఖ్‌బాల్ కీలానీ కితాబుత్తౌహీద్‌లో ఇలా పేర్కొన్నారు:-

قُلْ يَاَهْلَ الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ

**ఓ ప్రజలారా! మాకూ మీకూ మధ్య సమానమైన ఒక విషయం వైపుకురండి. (ఆలిఇమ్రాన్ - 64)**

**ఓ ఇస్రాయీలు సోదరులారా!** ఉజైర్ (అ) అల్లాహ్ (త) సంతానమని మీరు విశ్వసిస్తున్నారు. ఇంకా అతనికి చావు వచ్చిందని కూడా నమ్ముతున్నారు. అల్లాహ్ (త) సజీవుడు, నిత్యుడు అనే విషయాన్ని గురించి ఎప్పుడైనా ఆలోచించారా? ఆయన సంతానం లోనూ ఈగొప్పగుణాలు ఉండాలి మరి, ఉజైర్ (అ)కి మరణం ఎందుకు సంభవించింది. మరణించినవాడు అల్లాహ్ (త) సంతానం ఎలా కాగలడు?

**ఓ క్రైస్తవ సోదరులారా!** ఈసా (అ) అల్లాహ్ కుమారులని మీరు విశ్వసిస్తున్నారు, ఇంకా అతనికి శిలువపైకి ఎక్కించారని కూడా నమ్ముతున్నారు. అల్లాహ్ (త) మహాబలవంతుడు, ఆధిక్యతగలవాడు అనే విషయాన్ని గురించి ఎప్పుడైనా ఆలోచించారా? మరి ఆయన కుమారుడు శిలువపైకి. ఎక్కించ బడేంత బలహీనుడా? శిలువపైకి ఎక్కించబడిన వాడు దైవకుమారుడు ఎలా కాగలడు?

**ఓ హిందూ సోదరులారా!** ప్రపంచంలో 33 కోట్ల దేవుళ్ళు ఉన్నారని, ప్రతి ఒక్కరికీ వారి కోర్కెలు తీర్చే దేవుడు ఉన్నాడని, మిగతా 32 కోట్ల 99 లక్షల 99 వేల 9 వందల 99 దేవుళ్ళు అతని కోర్కెలు తీర్చలేరని మీరు విశ్వసిస్తున్నారు. ఒకవేళ 32,99,99,999 దేవుళ్ళు ఏమీ చేయలేని వారైతే, మరివారిలో నుండే ఒక దేవుడు కోరికలు ఎలా తీర్చగలడు? అనే విషయాన్ని మీరెప్పుడైనా ఆలోచించారా?

**ఓ బౌద్ధమతస్తులారా!** గౌతమ బుద్ధుడు సత్యాన్వేషణలో అనేక సంవత్సరాలు అనేక చోట్ల మైదానాల్లో, అడవుల్లో, ఎడారుల్లో సంచరించారని మీరు భావిస్తున్నారు. అనేక సంవత్సరాలు సత్యాన్వేషణలో పరితపించే వ్యక్తి విశ్వసత్య ఆరాధ్యుడు ఎలా కాగలడని మీరెప్పుడైనా ఆలోచించారా?



**ఓ ఇమామములను నమ్మే సోదరులారా!** విశ్వంలోని ప్రతివస్తువు ఇమామ్ గారి అధీనంలో ఉన్నదని మీరు భావిస్తున్నారు. అబూబకర్ (ర) మరియు ఉమర్ (ర) లవల్లే ప్రవక్త (స) కుటుంబంపై ఆపదలు వచ్చాయని మీరు భావిస్తున్నారు. విశ్వసంలోని ప్రతివస్తువు ఎవరి అధినంలో ఉందో వారిపై కష్టాలు ఆపదలు ఎలా వస్తాయన్నది. మీరెప్పుడైనా ఆలోచించారా? ఆపదలకు గురయినవాడు విశ్వపాలకుడు, యజమాని ఎలా కాగలడు?

**ఓ మహాపురుషులను నమ్మే సోదరులారా1** అలీ హజ్‌వేరీ (ర) నిధులు ప్రసాదిస్తారనీ, ఖ్వాజాముయీనుద్దీన్ చిష్తీ తుఫానుల నుండి రక్షిస్తారనీ, అబ్దుల్ ఖాదర్ జీలానీ కష్టాలను, ఆపదలను తొలగిస్తారని ఇమామ్ బరీఖోటే జాతకాలు సరి చేస్తారనీ సుల్తాన్ బాహూ సంతానం ప్రసాదిస్తారని మీ విశ్వాసం. అలీ హజ్‌వేరీ లేనప్పుడు నిధులు ఎవరు ప్రసాదించేవారు? ముయీనుద్దీన్ చిష్తీ లేనప్పుడు తుఫానుల నుండి ఎవరు రక్షించే వారు? అబ్దుల్ ఖాదర్ జీలానీ లేనప్పుడు కష్టాలనుండి, ఆపదల నుండి ఎవరు రక్షించేవారు? ఇమామ్ బరీ ఖోటే లేనప్పుడు జాతకాలు ఎవరు సరిచేసేవారు? సుల్తాన్ బాహూ లేనప్పుడు సంతానం ఎవరు ప్రసాదించేవారు? అనే విషయాలను మీరెప్పుడైనా ఆలోచించారా?

**ప్రజలారా!** మీకూ మాకూ మధ్య సమానమైన ఒక విషయం వైపుకురండి. దీని బోధనల్లో ఎలాంటి వ్యత్యాసం లేదు. ఆత్మలకు ఔన్నత్యాన్ని, స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తుంది. మానవులకు గౌరవ మర్యాదల్ని, గొప్పతనాన్ని ప్రసాదిస్తుంది. మానవులకు శాంతి భద్రతలు, ధర్మం, న్యాయం, సమానత్వం, సోదరభావం, ప్రేమానురాగాలు మొదలైన గొప్పవిలువలకు బాధ్యత వహిస్తుంది. మానవ జాతిని నరకాగ్ని నుండి కాపాడుతుంది. అది ఒకే ఒక్కవచనం "లాయిలాహఇల్లల్లాహ్" అంటే అల్లాహ్ తప్ప సత్యఆరాధ్య లెవరూ లేరు.

**అల్లాహ్ ఆదేశం :-**

ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ

**చాలామంది విభిన్న ప్రభువులు మేలా లేక సర్వశక్తి మంతుడు అయిన ఏకైక దేవుడు అల్లాహ్ మేలా? (యూసుఫ్ - 39)**

ఆధిక్యతగలవాడిని, అత్యంత శక్తిగలవాగడినే ఆరాధించాలి. ఆరాధన అంటే తన అసహాయతను, తన బలహీనతను వ్యక్తపరచటం.

**అల్లాహ్ ఆదేశం :-**

وَالْقَمَرُ لَا تَسْجُدُوْا لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِىْ خَلَقَهُنَّ

**సూర్యచంద్రులకు సాష్టాంగపడకండి. మీరు నిజంగానే దైవాన్ని ఆరాధించే వారయితే వాటిని సృష్టించిన అల్లాహ్‌నే ఆరాధించండి. (హామీమ్ సజ్దా - 37)**

రెండవ విషయం ఆరాధన అంటే విధేయత, ఆజ్ఞాపాలన అనే అర్థం వస్తుంది.

అల్లాహ్ ఆదేశం :-

اَلَمْ اَعْهَدْ اِلَيْكُمْ يٰبَنِىْٓ اٰدَمَ اَنْ لَّا تَعْبُدُوا الشَّيْطٰنَ ۚ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ مُّبِيْنٌ ۝

ఓ ఆదమ్ సంతానమా! షైతానుకు దాస్యం చేయువద్దని నేను మీకు ఆదేశించలేదా? ఎందుకంటే వాడు మీకు బహిరంగశత్రువు. (యాసీన్ - 60)

ఏకత్వమే ఆరాధనకు పునాది :- ఏకత్వాన్ని అంగీకరించని వ్యక్తిఆరాధన స్వీకరించబడదు.

కితాబుత్తౌహీద్ వ్యాఖ్యానం ఫత్‌హుల్ మజీద్‌లో దీని వివరణ ఈవిధంగా ఉంది :-

اِنَّ الْعِبَادَةَ هِيَ التَّوْحِيْدُ لِاَنَّ الْخُصُوْمَةَ فِيْهِ يَعْنِىْ اَنَّ الْخُصُوْمَةَ اِنَّمَا وَقَعَتْ بَيْنَ النَّبِيِّ
وَبَيْنَ الْمُشْرِكِيْنَ فِىْ تَحْقِيْقِ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ

ఆరాధన అంటే ఏకత్వం అని అర్థం అసలు ప్రవక్తలకు అవిశ్వాసులకు లాయిలాహ ఇల్లల్లాహ్ పరిశోధనలోనే బేధాభిప్రాయం తలెత్తింది. అవిశ్వాసులు ఏకత్వంలోనే అభ్యంతరం తెలిపారు.

వాస్తవం ఏమిటంటే ఏకత్వం లేకుండా ఆరాధన స్వీకరించబడదు. చిల్లర దేవతల వ్యతిరేకత లేకుండా అల్లాహ్ ఆరాధన స్వీకరించబడదు.

అల్లాహ్ ఆదేశం :-

فَمَنْ يَّكْفُرْ بِالطَّاغُوْتِ وَ يُؤْمِنْۢ بِاللّٰهِ فَقَدِ اسْتَمْسَكَ بِالْعُرْوَةِ الْوُثْقٰى ۚ لَا انْفِصَامَ لَهَا ۚ

తాగూత్‌ను తిరస్కరించి, అల్లాహ్‌ను విశ్వసించిన వాడు దృఢమైన, ఎన్నటికీ తెగిపోని ఆధారాన్ని పొందినట్టే. (అల్‌బఖరహ్ - 256)

అంటే అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించటమే తాగూత్ అవుతుంది.

وَلَقَدْ بَعَثْنَا فِىْ كُلِّ اُمَّةٍ رَّسُوْلًا اَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوْتَ ۚ

మేము ప్రతి జాతిలోనూ ఒక ప్రవక్తను "అల్లాహ్‌నే ఆరాధించండి కల్పితదైవాల ఆరాధనకు దూరంగా ఉండండనే" ఆదేశంతోనే ప్రభవింపజేసాము. (అన్నహ్ల్ - 36)

అదేవిధంగా మరోచోట ఇలా ఆదేశించాడు :-

وَاعْبُدُوا اللّٰهَ وَلَا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا

అల్లాహ్‌నే ఆరాధించండి. ఇతరులను ఆయనకు భాగస్వాములుగా కల్పించకండి. (అన్నిసా - 36)



وَقَضٰى رَبُّكَ اَلَّا تَعْبُدُوْٓا اِلَّآ اِيَّاهُ وَبِالْوَالِدَيْنِ اِحْسَانًا ۭ

నీ ప్రభువు మీరు కేవలం ఆయనను తప్పు మరెవ్వరినీ ఆరాధించకండని, తల్లితండ్రులతో గౌరవ మర్యాదలతో వ్యవహరించమని తీర్మానించాడు. (బనీఇస్రాయీల్ - 23)

قُلْ تَعَالَوْا اَتْلُ مَا حَرَّمَ رَبُّكُمْ عَلَيْكُمْ اَلَّا تُشْرِكُوْا بِهٖ شَيْـًٔا وَّبِالْوَالِدَيْنِ اِحْسَانًا ۚ

ఓ ప్రవక్తా ఇలా పలుకు! రండి మీకు బోధిస్తాను, మీ ప్రభువు మీపై విధించిన కట్టు బాట్లు ఏమిటో, ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా కల్పించరాదు. (అల్ అన్ ఆమ్ - 151)

అంతే కాకుండా మనపుట్టుక కేవలం ఆరాధన కొరకే అని గుర్తుచేయబడింది.

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ ۝

నేను జిన్నాతులను, మానవులను వారు నన్ను ఆరాధించటానికే తప్ప మరిదేని కొరకూ సృష్టించలేదు. (అల్ జారి యాత్ - 56)

ఒకసారి ప్రవక్త (స) మఆజ్ బిన్ జబల్‌ను ఉద్దేశించి ఇలా అన్నారు.

يَا مَعَاذُ! اَتَدْرِىْ مَا حَقُّ اللّٰهِ
عَلَى الْعِبَادِ وَمَا حَقُّ الْعِبَادِ عَلَى اللّٰهِ ؟ قُلْتُ : اَللّٰهُ وَ رَسُوْلُهٗ اَعْلَمُ قَالَ حَقُّ اللّٰهِ عَلَى الْعِبَادِ!
اَنْ يَّعْبُدُوْهُ وَلَا يُشْرِكُوْا بِهٖ شَيْئًا وَّحَقُّ الْعِبَادِ عَلَى اللّٰهِ اَنْ لَّا يُعَذِّبَ مَنْ لَّا يُشْرِكُ بِهٖ شَيْئًا
قُلْتُ ! يَا رَسُوْلَ اللّٰهِ ! اَفَلَا اُبَشِّرُ النَّاسَ ؟ قَالَ لَا تُبَشِّرْهُمْ فَيَتَّكِلُوْا (بخاری، مسلم)

ఓ మఆజ్! అల్లాహ్‌ది దాసులపై, దాసులది అల్లాహ్ పైగల హక్కు ఏమిటో నీకు తెలుసా? అని ప్రశ్నించారు దానికి నేనిలా అన్నాను. అల్లాహ్‌కూ ఆయన ప్రవక్తకే బాగా తెలుసు. ప్రవక్త (స) ఇలా అన్నారు. దాసులపై గల అల్లాహ్ హక్కు ఏమిటంటే వారు ఆయన్నే ఆరాధించాలి. ఇతరులను ఆయనకు సాటికల్పించరాదు. మరి అల్లాహ్‌పై గల దాసుల హక్కు ఏమిటంటే ఆయనకు సాటి కల్పించని దాసుల్ని ఆయన శిక్షించరాదు. దానికి నేను ప్రవక్తా! ప్రజలకు నేను ఈ శుభవార్తను వినిపిస్తాను అని అన్నాను. దానికి ప్రవక్త (స) "వద్దు ప్రజలు ఈ ఒక్క విషయాన్నే నమ్ముకొని కూర్చుండి పోతారు. ఆచరించడం మానివేస్తారు". అని అన్నారు. (బుఖారీ ముస్లిమ్)

తౌహీదె ఉలూహియత్ అంటే తౌహీదె ఇబాదత్ (ఆరాధన) యొక్క పూర్తి అంశాన్ని దాని సాక్ష్యాధారాలను పరిపూర్ణ దృష్టితో చూస్తే అవిశ్వాసులు, విగ్రహారాధకులు

రుబూబియత్ (సంరక్షణ) అంటే సృష్టికర్త, ఆహార ప్రదాత యజమాని, పరిపాలకుడు అల్లాహ్‌యే అని విశ్వసించేవారు, కాని ఆరాధనలో ఆయనకు సాటికల్పించేవారు. ఈనాడు ముస్లిముల్లో చాలా మంది ఇటువంటి విశ్వాసాన్నే కలిగి ఉన్నారు. అల్లాహ్ ఒకే ఒక్కడని భావిస్తూ మృతులను మధ్య వర్తులుగా సిఫారసు చేసేవారుగా సహాయకులుగా భావిస్తూ సమాధులపై సజ్దాలు వాటి చుట్టు ప్రదక్షణలు చేస్తారు. వారిపేర మొక్కుబడులు, నైవేద్యాలు చెల్లిస్తారు. స్వయం కల్పితకార్యాలన్ని చేస్తారు. ఇవన్నీ మహాపాపాలు.

**తౌహీద్ (ఏకత్వం) ప్రాధాన్యత :-** మానవుడు అక్కరగలవాడు, బలహీనుడు, అగత్యపరుడు. ఆందోళనకు గురి అవుతాడు మానవ జీవితంలో ఎన్నోసమస్యలు ఉన్నాయి. వీటన్నిటికీ పరిష్కారం ఏకత్వం ఏకదైవారాధనలోనే ఉంది. మానవుడు ఏకత్వాన్ని, ఏకదైవారాధనను అంగీకరించినప్పుడల్లా అతని సమస్యలు తీరిపోతాయి. అతని కష్టాలు దూరమవుతాయి. ఉదాహరణకి అవిశ్వాసులు, విగ్రహారాధకులు సముద్ర ప్రయాణంలో వారి నావలు తుఫానులో చిక్కుకున్నప్పుడు అల్లాహ్‌ను మొరపెట్టుకునేవారు ఇంకా ఇలా ప్రార్థించేవారు ఓ "అల్లాహ్! మమ్మల్ని ఈ తుఫాన్ నుండి రక్షించు, మానావలను ఒడ్డుకుచేర్చు, నీతప్ప రక్షించే వారెవరూ లేరు" అని ప్రార్థించేవారు.

**అల్లాహ్ ఆదేశం :-**

وَإِذَا غَشِيَهُم مَّوْجٌ كَالظُّلَلِ دَعَوُا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ فَلَمَّا نَجَّاهُمْ
إِلَى الْبَرِّ فَمِنْهُم مُّقْتَصِدٌ ۚ وَمَا يَجْحَدُ بِآيَاتِنَا إِلَّا كُلُّ خَتَّارٍ كَفُورٍ

వారి మీదకు ఒకకెరటం నీడల మాదిరిగా క్రమ్ముకొని వచ్చినపుడు వారు తమ ధర్మాన్ని పూర్తిగా దేవునికే ప్రత్యేకించి మొరపెట్టుకుంటారు. తరువాత ఆయన వారిని రక్షించి నేల మీదకు చేరవేసినపుడు వారిలో కొందరు హద్దుమీరి ప్రవర్తిస్తారు. మాసూచనలను ద్రోహి, కృతఘ్నుడు తప్ప మరెవ్వరూ తిరస్కరించరు. (లుఖ్మాన్ - 32)

ప్రమాదకరమైన కెరటాల గురించి అల్లాహ్ (త) ఇక్కడ ప్రస్తావించాడు. ఇలాంటి తుఫానులు సముద్రంలో లేవటం సర్వసాధారణం, ఆసమయంలో అవిశ్వాసి అయినా, విగ్రహారాధకుడైనా ఎవరైనా సరే అల్లాహ్‌నే మొరపెట్టుకుంటారు. (తైసీరుల్ ఖుర్ఆన్)

అహ్‌సనుల్ బయాన్ రచయిత ఇలా వ్రాస్తున్నారు "వారి నావలు భయంకరమైన కొండలాంటి, మబ్బుల్లాంటి తుఫానుకెరటాలలో చిక్కుకున్నప్పుడు చావు తప్పదు అని వారు నిర్ధారించుకున్నప్పుడు తమ చిల్లదైవాలన్నింటినీ మరచి వాస్తవ ఆరాధ్యుడైన అల్లాహ్‌ను మొరపెట్టుకునే వారు.



మక్కా అవిశ్వాసులు కష్టసమయాల్లో ముఖ్యంగా వారి నావ తుఫానులో చిక్కుకుంటే తమ చిల్లర దైవాలను మొరపెట్టు కోవటం ప్రారంభించేవారు. చివరికి వారి ఆపద తొలగక పోవటాన్ని, కళ్ళముందు తమ చావును చూచి ఇప్పుడు కేవలం అల్లాహ్‌కే మొరపెట్టుకోండి అని అనే అలవాటు ఉండేది.

మక్కా విజయం తరువాత ఇక్రమబిన్ అబీ జహల్ విజయం సాధించినవారు మాపట్ల ఎలా ప్రవర్తిస్తారో అనే భయంతో జద్దహ్ చేరుకొని అక్కడి నుండి పడవలో హబ్షా వైపు ప్రయాణమయ్యారు. మార్గంలో అతని నావ తుఫానులో చిక్కుకుంది అప్పుడు అవిశ్వాసులు అలవాటు ప్రకారం తమ చిల్లర దైవాల్ని మొరపెట్టుకోవటం ప్రారంభించారు. తుఫాను ఉధృత రూపం దాల్చింది. పడవమునిగి పోవటానికి ఏమాత్రం ఆలస్యం లేదు.

అప్పుడు అవిశ్వాసులు ఇప్పుడు కేవలం అల్లాహ్‌నే పిలవండి ఆయన తప్ప ఇతరులెవ్వరూ మనల్ని రక్షించలేరు అని అన్నారు. ఇటువంటి కష్ట సమయంలో ఈవాక్యం విని ఇక్రమ కళ్ళు తెరచుకున్నాయి. సముద్రంలో ఆపదలకు అల్లాహ్‌యే పనికి వస్తే నెలపై కూడా అల్లాహ్‌యే పనికి రావాలి. మనం ఈ విషయం పైనే ముహమ్మద్‌తో 20 సంవత్సరాల నుండి వివాదపడుతున్నాం. అని మనసులో అనుకొని ఒకవేళ ఈ ఆపద నుండి బ్రతికి బయటపడితే ముహమ్మద్ (స) వద్దకు వెళ్ళి ఇస్లాం స్వీకరిస్తాను అని వాగ్దానం చేసాడు. అల్లాహ్ దయవల్ల తుఫాను తగ్గిపోయింది నావలో ఉన్నవారందరూ బ్రతికి బయట పడ్డారు!

ఇక్రమ తిరిగివచ్చి ఇస్లామ్ స్వీకరించారు. ఈ విషయం ఇక్రమతోనే ఆగిపోదు. చావును తన కళ్ళతో చూస్తున్న ఎవరైనాసరే అనుకోకుండా అల్లాహ్‌నే పిలుస్తారు ఆయన్నే మొరపెట్టుకుంటారు. మానవుడు ఎంత పక్షపాతం, అహంకారంగా ప్రవర్తించినా అతనిలో సత్యాన్ని స్వీకరించే సహజగుణం ఒకటి ఉంటుంది కష్టసమయాల్లో అనుకోకుండా సత్యాన్నే అనుసరిస్తాడు. (తైసీరుల్‌ఖుర్ఆన్)

ఈ సంఘటన వల్ల కేవలం అల్లాహ్‌యే ఆపదలో పనికివస్తాడని తేలిపోయింది. అయితే చాలా మంది అల్లాహ్‌ను వదలి దైవభక్తులను, మహాపురుషులను, విగ్రహాలను మొరపెట్టుకుంటారు, సహాయాన్ని అర్థిస్తారు, ఇదంతా దైవానికి సాటి కల్పించడం అవుతుంది. మహాపరాధం అవుతుంది. ఎందుకంటే అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ కష్టాలను ఆపదలనూ దూరం చెయ్యలేరు.

**అల్లాహ్ ఆదేశం :-** وَلَئِن سَأَلْتَهُم مَّنْ خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ لَيَقُولُنَّ اللَّهُ ۚ قُلْ أَفَرَأَيْتُم
مَّا تَدْعُونَ مِن دُونِ اللَّهِ إِنْ أَرَادَنِيَ اللَّهُ بِضُرٍّ هَلْ هُنَّ كَاشِفَاتُ ضُرِّهِ أَوْ أَرَادَنِي بِرَحْمَةٍ
هَلْ هُنَّ مُمْسِكَاتُ رَحْمَتِهِ ۚ قُلْ حَسْبِيَ اللَّهُ ۖ عَلَيْهِ يَتَوَكَّلُ الْمُتَوَكِّلُونَ ۝

ఇలా పలుకు! ఒకవేళ అల్లాహ్ నాకేదైనా నష్టాన్ని కలిగించగోరితే మీరు అల్లాహ్‌ను కాదని వేడుకునే మీ దైవాలు, ఆయన కలిగించే నష్టం నుండి నన్ను కాపాడగలరా? లేదా అల్లాహ్ నాపై కనికరింపగోరితే వారు ఆయన కారుణ్యాన్ని అడ్డుకోగలరా? ఇందులో మీ అభిప్రాయం ఏమిటి? వారితో ఇలా పలుకు నాకు అల్లాహ్ ఒక్కడే చాలు. నమ్ముకునేవారు ఆయననే నమ్ముకుంటారు.

(అజ్జుమర్ - 38,39)

అల్లాహ్ ఆదేశం :-

مَا يَفْتَحِ اللّٰهُ لِلنَّاسِ مِنْ رَّحْمَةٍ فَلَا مُمْسِكَ لَهَا ۚ وَمَا يُمْسِكْ ۙ
فَلَا مُرْسِلَ لَهٗ مِنْ بَعْدِهٖ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝

అల్లాహ్ ప్రజల కోసం ఏ కారుణ్య ద్వారాన్ని తెరచినా, దానిని అడ్డుకునే వాడెవ్వడూ లేడు. ఆయన మూసివేసిన దానిని ఆయన తరువాత తెరిచేవాడెవ్వడూ లేడు ఆయనే శక్తి వంతుడూను, వివేకవంతుడూను. (ఫాతిర్ - 2)

దైవకారుణ్యం యొక్క ఒక రూపం వర్షం, మరో రూపం దైవవాణి, ఈరెండూ అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి. వీటిలో ఇతరుల భాగస్వామ్యానికి తావేలేదు. ఒకవేళ అల్లాహ్ కరవుకాటకాలకు గురి చేస్తే అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ నీటిని కురిపించలేరు. ఎందుకంటే అల్లాహ్‌యే ఆధిక్యత గలవాడు, వివేకవంతుడూను.

అల్లాహ్ ఆదేశం :-

اَلَّذِيْنَ اٰمَنُوْا وَلَمْ يَلْبِسُوْٓا اِيْمَانَهُمْ بِظُلْمٍ اُولٰٓئِكَ لَهُمُ الْاَمْنُ وَهُمْ مُّهْتَدُوْنَ ۝

వాస్తవం ఏమిటంటే విశ్వసించి, తమ విశ్వాసాన్ని దుర్మార్గంతో కలుషితం చేయని వారికే శాంతి భద్రతలు, ఇంకా వారే రుజుమార్గంపై ఉన్నారు. (అల్అన్ఆమ్ - 82)

ఈ వాక్యంలో దుర్మార్గం అంటే సాటికల్పించటం. హదీసుల ప్రకారం ఈ వాక్యం అవతరించబడినప్పుడు ప్రవక్త (స) అనుచరులు దుర్మార్గం అంటే సర్వసామాన్య అర్థం లోపం, అపరాధం, పాపం, హద్దుమీరి ప్రవర్తించటంగా భావించేవారు. ఆందోళనకు గురుయ్యారు. ప్రవక్త (స) వద్దకు వెళ్ళి ఇలా విన్నవించుకున్నారు. ''మాలో తమ్మతాను దుర్మార్గానికి గురిచేసుకోని వాడెవడు? అప్పుడు ప్రవక్త (స) ఇక్కడ దుర్మార్గం అంటే దైవానికి సాటి కల్పించడం అని బోధించారు. ఉదాహరణకు లుఖ్మాన్ (అ) తన కుమారునికి ఇలా హితబోధచేసారు.



قَالَ لُقْمٰنُ لِابْنِهٖ وَهُوَ يَعِظُهٗ يٰبُنَيَّ لَا تُشْرِكْ بِاللّٰهِ ۗ اِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيْمٌ ۝

నిస్సందేహంగా సాటికల్పించటం మహాదుర్మార్గం

(లుఖ్మాన్ - 13) (బుఖారీ)

ఉత్బాన్ ఉల్లేఖన :- قَالَ رَسُوْلُ اللّٰهِ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَاِنَّ اللّٰهَ حَرَّمَ
عَلَى النَّارِ مَنْ قَالَ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ يَبْتَغِي بِذٰلِكَ وَجْهَ اللّٰهِ

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. దైవ ప్రీతి కోసం "లాయిలాహా ఇల్లల్లాహ్‌ను" అంగీకరించి న వ్యక్తిపై అల్లాహ్ నరకాగ్నిని నిషేధించాడు. (బుఖారీ, ముస్లిమ్)

మానవునికి అన్నింటి కంటే గొప్ప కారుణ్యం ఏకదైవారాధన, మరియు సర్వకష్టాల, ఆపదల నివారిణి ఏకదైవారాధన.

అల్లాహ్ ఆదేశం :-

اَلَمْ تَرَ كَيْفَ ضَرَبَ اللّٰهُ مَثَلًا كَلِمَةً طَيِّبَةً كَشَجَرَةٍ طَيِّبَةٍ اَصْلُهَا ثَابِتٌ
وَّفَرْعُهَا فِي السَّمَآءِ ۝ تُؤْتِيْٓ اُكُلَهَا كُلَّ حِيْنٍۢ بِاِذْنِ رَبِّهَا ۗ وَيَضْرِبُ اللّٰهُ
الْاَمْثَالَ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ۝

పరిశుద్ధవాక్కును అల్లాహ్ ఏవస్తువుతో పోల్చాడో మీరు గమనించటం లేదా? దాని ఉదాహరణ ఇలా ఉంది. ఒక మేలు జాతి చెట్టు ఉంది. దాని వేళ్ళు భూమిలో పటిష్టంగా నాటుకొని ఉన్నాయి. కొమ్మలు ఆకాశాన్ని అంటుకొని ఉన్నాయి, అది ప్రతి క్షణం తన ప్రభువు ఆదేశానుసారం తన పండ్లను ఇస్తుంది. (ఇబ్రాహీమ్ - 24,25)

దీని అర్థం ఏమిటంటే విశ్వాసి ఒక వృక్షం వంటివాడు, ఏకాలమైనా పండ్లు ఇస్తూ ఉంటాడు, అదేవిధంగా విశ్వాసి యొక్క సత్కార్యాలు రాత్రి పగలు ఎల్లప్పుడూ ఆకాశం వైపు తీసుకొనివెళ్ళబడతాయి, కలిమహ్ తయ్యిబహ్ అంటే ఇస్లామ్ లేదా లాయిలాహఇల్లల్లాహ్, షజరతున్ తయ్యిబహ్ అంటే ఖర్జూరం చెట్టు, దీన్ని గురించి సహీహ్‌బుఖారీలోని కితాబుల్ ఇల్మ్‌లో వివరంగా పేర్కొనడం జరిగింది.

ఉబాదహ్ బిన్ సామిత్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు.

مَنْ شَهِدَ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ وَاَنَّ عِيْسَى بْنَ
مَرْيَمَ عَبْدُ اللّٰهِ وَرَسُوْلُهٗ وَكَلِمَتُهٗ اَلْقَاهَا اِلٰى مَرْيَمَ وَرُوْحٌ مِّنْهُ وَالْجَنَّةُ حَقٌّ وَالنَّارُ حَقٌّ اَدْخَلَهُ
اللّٰهُ الْجَنَّةَ عَلٰى مَا كَانَ مِنَ الْعَمَلِ (بخاری۔مسلم)

అల్లాహ్ తప్ప ఆరాధ్యులు లేరని, ఆయన ఒకేఒక్కడని, ఆయనకు ఎవరూసాటి

లేరని, ముహమ్మద్ (స) ఆయన దాసులు మరియు ప్రవక్త అని, ఈసా బిన్ మర్యమ్ అల్లాహ్ దాసులూ మరియు ఆయన ప్రవక్త మరియు ఆయన శుభవచనం మరియు మర్యమ్‌వైపు పంపబడిన ఆత్మఅని, స్వర్గం వాస్తవమని, నరకం వాస్తవమని సాక్ష్యం ఇచ్చిన వ్యక్తిని అల్లాహ్ స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాడు. అతని కర్మలు ఎలా ఉన్నా సరే. (బుఖారీ, ముస్లిమ్)

తౌహీద్ ఇస్లామ్ ధర్మం పునాదిరాయి :-

عَنْ عَبْدالله بن عباس رضى الله عنهما ان النبى صلى الله عليه و سلم بعث معاذا رضى الله عنه الى اليمن فقال ادعهم الى شهادة ان لا اله الا الله وانى رسول الله فان هم اطاعو لذلک فاعلمهم وان الله قد افترض عليهم خمس صلوت فى كل يوم وليلة فان هم اطاعوا لذلک فاعلمهم ان الله قد افتراض عليهم صدقة فى اموالهم توخذ من اغنياء هم وترد على فقراء هم (بخاری)

ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ముఆజ్ బిన్ జబల్‌ని యమన్‌కి అధికారిగా నియమించి పంపుతూ ఇలా ఉపదేశించారు. "ప్రజలకు ముందు లాయిలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప ఆరాధ్యులెవరూ లేరని) ఆతరువాత నేను అంటే ముహమ్మద్ (స) అల్లాహ్ ప్రవక్త అని బోధించు. ఒకవేళ దాన్ని వారు స్వీకరిస్తే, రాత్రీ పగలలో వారిపై 5 పూటల నమాజు విధించబడిందని బోధించు. దాన్ని కూడా వారు ఒప్పుకుంటే అల్లాహ్ వారి ధనంలో జకాత్ విధించాడు అని చెప్పు, అది వారి ధనవంతుల నుండి తీసుకోబడుతుంది వారి పేదల్లో పంచిపెట్టబడుతుంది". (బుఖారీ)

మరో హదీసులో లాయిలాహ ఇల్లల్లాహ్ అని పలికి, చిల్లర దేవతల ఆరాధనను తిరస్కరిస్తే అతని ధన ప్రాణాలు నిషిద్ధమవుతాయి. (అంటే అతని ధనాన్ని దోచుకోవటంగానీ, అతన్ని చంపే ప్రయత్నం చేయటంగానీ చేయరాదు) మరియు అతని బాధ్యత అల్లాహ్ పై ఉంది. (ముస్లిమ్)

తౌహీద్ అన్నిటి కంటే విలువైనది బరువైనది :-

అబూసయీద్ ఖుద్రీ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు, మూసా (అ) అల్లాహ్‌ను ఇలా విన్నవించుకున్నారు.

نے اللہ سے عرض کی يَا رَبِّ عَلِّمْنِىْ شَيْئًا اَذْكُرُكَ وَاَدْعُوْكَ بِهٖ قَالَ قُلْ يَا مُوْسٰى لَا اِلٰهَ اِلَّا اللّٰهُ قَالَ : كُلُّ عِبَادِكَ يَقُوْلُوْنَ هٰذَا قَالَ يَا مُوْسٰى : لَوْ اَنَّ السَّمٰوٰتِ السَّبْعَ وَعَامِرَ هُنَّ غَيْرِىْ وَالْاَرَضِيْنَ السَّبْعَ فِىْ كِفَّةٍ وَلَا اِلٰهَ اِلَّا اللّٰه فِىْ كِفَّةٍ : مَالَتْ بِهِنَّ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ (رواه ابن حبان والحاکم وصححہ)



ఓదేవా! నాకేదైనా మంచి మంత్రాన్ని తెలుపు దాని ద్వారా నేను నిన్ను స్మరించటానికి, నిన్ను ప్రార్థించటానికి దానికి అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు ఓ మూసా "లాయిలాహ ఇల్లల్లాహ్" అని పలుకు. దానికి మూసా (అ) దీన్నయితే అందరూ పఠిస్తారు అని విన్నవించుకున్నారు. దానికి అల్లాహ్ ఓ మూసా! సప్తాకాశాలను భూములను, విశ్వాన్నంతటినీ ఒక పళ్ళెంలో పెట్టి రెండవ పళ్ళెంలో లాయిలాహఇల్లల్లాహ్ పెడితే తూనిక లాయిలాహ ఇల్లల్లాహ్ వైపే వంగుతుంది" అని ఆదేశించాడు. (ఇబ్నెహిబ్బాన్, హాకిమ్)

తౌహీద్ పాపాలన్నిటినీ తుడిచి వేస్తుంది :-

అనస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

يَا ابْنَ اٰدَمَ لَوْ اَتَيْتَنِىْ بِقُرَابِ الْاَرْضِ خَطَايَا ثُمَّ لَقِيْتَنِىْ لَا تُشْرِكُ بِىْ شَيْئًا لَاَ تَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً (ترمذی، بسند حسن)

ఓ ఆదమ్ కుమారా! ఒకవేళ నువ్వు భూమినిండా పాపాలు చేసి నాదగ్గర కు వచ్చినా, నీవు నాకు సాటికల్పించకుండా ఉంటే, నేను అదే పరిమాణంలో మన్నింపు, క్షమాపణ తీసుకొని వస్తాను. (తిర్‌మిజి)

ప్రతివ్యక్తి ఏకదైవారాధకుడుగానే జన్మిస్తాడు :-

అల్లాహ్ ఆదేశం:-

فَاَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ فِطْرَتَ اللّٰهِ الَّتِىْ فَطَرَ النَّاسَ عَلَيْهَا ۚ لَا تَبْدِيْلَ لِخَلْقِ اللّٰهِ ۚ ذٰلِكَ الدِّيْنُ الْقَيِّمُ ۙ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿٣٠﴾

కనుక ఓ ప్రవక్తా! ఏకాగ్రతతో మీ ముఖాన్ని ఈ ధర్మంవైపు స్థిరంగా నిలపండి, ఏ స్వభావం ఆధారంగా అల్లాహ్ మానవులను సృష్టించాడో దాని పైనే స్థిరంగా ఉండండి. అల్లాహ్ సృష్టిస్వభావాలు మార్చటానికి వీలుకానివి, ఇదే స్థిరమైన ధర్మం, కాని చాలా మందికి తెలియదు (అర్రూమ్ - 30)

సహజ స్వభావం అంటే పుట్టుక అని అర్థం. ఇక్కడ ఇస్లామ్, ఏకత్వంగా భావించడం జరిగింది. అంటే మానవులందరూ విధేయతా భావంతోనే జన్మిస్తారు. అందువల్లే విధేయతా గుణం అందరిలోనూ ఉంటుంది. అయితే వాతావరణం, పరిస్థితుల కారణంగా సహజస్వభావానికి దూరం అవుతారు. ఫలితంగా అవిశ్వాసానికి గురవుతారు. ప్రవక్త (స) ప్రవచనం "ప్రతిబిడ్డ సహజ స్వభావంతోనే జన్మిస్తాడు. కాని వారి తల్లి దండ్రులు వారిని యూదులుగానో, క్రైస్తవులుగానో, నాస్తికులుగానో మార్చేస్తారు. (బుఖారీ, అహ్‌సనుల్‌బయాన్)

వాస్తవ ఏకదైవారాధకుడు విచారణ లేకుండా స్వర్గంలోనికి ప్రవేశిసాడు .-

అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. అనేక

జాతులను నాముందుకు రప్పించడం జరిగింది. ఒక ప్రవక్తతో చాలా పెద్ద సమూహం ఉండటం, ఒక ప్రవక్తతో ఒక్కరు లేక ఇద్దరు ఉండటం, ఒక ప్రవక్తతో నైతే ఎవరూ లేకపోవటం నేను చూసాను. అదే సమయంలో ఒక పెద్ద సమూహం నాకు కనబడింది. అది నా అనుచర సంఘం అని నేను అనుకున్నాను. కాని అది మూసా (అ) అనుచర సంఘం అని తెలియపర్చబడింది. ఆతరువాత మరో పెద్ద సమూహాన్ని చూసాను. ఇది మీ అనుచర సంఘం అని వీరిలో 70 వేల మంది విచారణ, శిక్ష లేకుండా స్వర్గంలో ప్రవేశిస్తారని నాకు తెలియ పర్చబడింది. ఇంత తెలిపిన తరువాత ప్రవక్త (స) లేచి, ఇంటికి వెళ్ళారు. ప్రవక్త (స) అనుచరులు తమ అభిప్రాయాలను పరస్పరం తెలుపుకోసాగారు. కొందరు ప్రవక్త (స) అనుచరులని, మరి కొందరు ప్రవక్త (స) కాలంలో జన్మించి అల్లాహ్‌కు సాటి కల్పించని వారని, ఇవే కాక అనేక విధాలుగా చర్చించుకున్నారు. ఇంతలో ప్రవక్త (స) తిరిగి వచ్చారు. అనుచరులు ప్రవక్త (స)కు తమ అభిప్రాయాలను విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా అన్నారు.

هُمُ الَّذِيْنَ لَا يَسْتَرْقُوْنَ وَلَا يَكْتَوُوْنَ وَلَا يَتَطَيَّرُوْنَ وَعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ

فَقَامَ عُكَّاشَةُ بْنُ مِحْصَنٍ فَقَالَ ادْعُ اللّٰهَ اَنْ يَّجْعَلَنِىْ مِنْهُمْ قَالَ اَنْتَ مِنْهُمْ ثُمَّ قَامَ رَجُلٌ آخَرَ

فَقَالَ ادْعُ اللّٰهَ اَنْ يَّجْعَلَنِىْ مِنْهُمْ فَقَالَ سَبَقَكَ عُكَّاشَةُ (رواه البخاري ومسلم)

వీళ్ళు మంత్రించుకోనివారు, తమ శరీరాలపై వాతలు వేయించుకోనివారు, అశుభసూచకాలుగా భావించనివారు, వీరు కేవలం అల్లాహ్‌నే నమ్ముకున్నారు. ఇది విని ఉక్కాష నిలబడి అల్లాహ్ నన్ను వీరిలో చేర్చమని ప్రార్థించండని విన్నవించుకున్నాడు. దానికి ప్రవక్త (స) నీవు వారిలో ఒకరివి అని అన్నారు. ఆతరువాత మరోవ్యక్తి నిలబడి నన్ను కూడా వీరిలో చేర్చమని ప్రార్థించండని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) ఈ దుఆలో ఉక్కాషా నిన్ను అధిగమించాడు అని అన్నారు.

ఈ హదీసు ద్వారా అవగతమయిన విషయం ఏమిటంటే ఏకత్వమే అన్నిటి కంటే గొప్ప సాఫల్యం. దాని ప్రతి ఫలం స్వర్గం సత్కార్యాల స్వీకరణ ఈ ఏకత్వం పైనే ఆధారపడి ఉంది. ఏకత్వం ఉంటే సత్కార్యాలు స్వీకరించబడతాయి. ఏకత్వం లేకుంటే సత్కార్యాలన్నీ తిరస్కరించబడతాయి.

ఇబ్రాహీమ్ బిన్ సాలిహ్ అల్ ఖజ్‌రమీ "అఖీదయెతౌహీద్" లో ఇలా పేర్కొన్నారు. అల్లాహ్ ఏకదైవారాధకుల కొరకు ప్రపంచంలో విజయం, సహాయం, గౌరవం, ఉన్నతస్థానం, సన్మార్గం, సుఖసంతోషాలు కలుగజేస్తాడు అల్లాహ్ ఏకదైవారాధకుని తరపున పోరాడుతాడు. ఉభయలోకాల్లోనూ కష్టాలను దూరం చేస్తాడు. పరిశుద్ధ జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఏకత్వానికి ప్రతిఫలం స్వర్గం. దైవానికి సాటికల్పించటానికి, కల్పితాలకూ, మూఢాచారాలకు, పాపాలకు దూరంగా ఉండటానికే ఏకత్వాన్ని నిరూపించడం జరిగింది.



అల్లాహ్ ఆదేశం :-

لَوْ كَانَ فِيْهِمَآ اٰلِهَةٌ اِلَّا اللّٰهُ لَفَسَدَتَا ۚ فَسُبْحٰنَ اللّٰهِ رَبِّ الْعَرْشِ عَمَّا يَصِفُوْنَ ﴿٢٢﴾

ఒకవేళ భూమ్యాకాశాల్లో ఒక్క అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు ఉంటే భూమ్యాకాశాల వ్యవస్థ చిన్నాభిన్నమయిఉండేది. కనుక మహాసింహాసనానికి ప్రభువైన అల్లాహ్ వారు కల్పించే విషయాల నుండి పరిశుద్ధుడు. (అల్ అంబియా - 22)

**తౌహీద్ విధులు :-** అల్లాహ్‌యే ఆపద్బాంధవుడు, కష్టాలను తొలగించేవాడు. ఈ విశ్వంలో అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ ఎటువంటి నిర్ణయాధికారంలేదు. అంటే అల్లాహ్‌యే మానవులందరి కష్టాలను, దుఃఖాలను తొలగించేవాడు, కనుక కష్టాల్లో ఆపదల్లో అల్లాహ్‌నే మొరపెట్టుకోవాలి. అల్లాహ్‌ను తప్ప ఇతరులను సహాయం అర్థించేవాడు, మొరపెట్టుకునే వాడు వారికి కూడా ఈవిశ్వంలో నిర్ణయాధికారాలు ఉన్నాయని భావిస్తున్నాడన్న మాట, ఇది అల్లాహ్‌కు వ్యతిరేకత అవుతుంది.

ఖుర్ఆన్‌లో వలీ అనే పదం ఉపయోగించబడింది, అంటే అల్లాహ్‌యే మానవుల వలీ మరియు సహాయకుడూను. అయినప్పటికీ చాలా మంది మానవులనే సహాయకులుగా, రక్షకులుగా భావిస్తారు, ఇలాంటి వారు దైవతిరస్కారానికి గురవుతున్నారు. దీన్ని గురించి అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు.

وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿١٠٧﴾

అల్లాహ్ తప్ప మిమ్మల్ని రక్షించేవారు, మీకు సహాయంచేసేవారు మరెవ్వరూ లేరు. (అల్‌బఖరహ్ - 107)

قُلْ اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا فَاطِرِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ

ఇలా పలుకు భూమ్యాకాశాల సృష్టికర్త, ఉపాధి ప్రదాతేగానీ, ఉపాధి గ్రహీత కాని అల్లాహ్‌ను కాదని నేను మరొకర్ని నా సంరక్షకుడుగా చేసుకోవాలా? (అల్‌అన్ఆమ్ - 14)

اَفَحَسِبَ الَّذِيْنَ كَفَرُوْٓا اَنْ يَّتَّخِذُوْا عِبَادِيْ مِنْ دُوْنِيْٓ اَوْلِيَآءَ ۭ اِنَّآ اَعْتَدْنَا جَهَنَّمَ لِلْكٰفِرِيْنَ نُزُلًا ﴿١٠٢﴾

అయితే ఈ తిరస్కారులు, నన్ను కాదని, నాదాసులను తమ కార్యసాధకులుగా చేసుకునే ఆలోచన కలిగి ఉన్నారా? ఇటువంటి అవిశ్వాసులకు ఆతిథ్యంగా మేము నరకాన్ని సిద్ధంచేసి ఉంచాము. (అల్‌కహఫ్ - 102)

مَثَلُ الَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اَوْلِيَآءَ كَمَثَلِ الْعَنْكَبُوْتِ ۚ اِتَّخَذَتْ بَيْتًا ۭ وَاِنَّ اَوْهَنَ الْبُيُوْتِ لَبَيْتُ الْعَنْكَبُوْتِ ۘ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ۝

**అల్లాహ్‌ను కాదని ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు సాలె పురుగును పోలి ఉన్నారు. అది తన కొరకు ఒక ఇల్లు కట్టుకుంటుంది అన్నిటి కంటే అతి బలహీనమైన ఇల్లు సాలెపురుగుఇల్లు, ఈ విషయం వారికి తెలిస్తే ఎంత బాగున్ను! (అల్‌అన్‌కబూత్ - 41)**

సాలెపురుగు ఇల్లు ఎంత బలహీనమైనదో అవ్‌లియాలు కూడా అంతే బలహీనులు. వారు ఎవరికీ సహాయం చేయలేరు. సాలెపురుగు ఉదాహరణ ఇచ్చి అల్లాహ్ ఎటువంటి ప్రాణి అయినా అందరూ సమానమేనని, అందరూ బలహీనులే అని అవ్‌లియాలు కూడా బలహీనులే అని బలవంతుడూ, రక్షకుడు కేవలం అల్లాహ్‌యే అని విశదపరచడం జరిగింది.

قُلْ اَفَاتَّخَذْتُمْ مِّنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ لَا يَمْلِكُوْنَ لِاَنْفُسِهِمْ نَفْعًا وَّلَا ضَرًّا ۭ

**వారితో ఇలా పలుకు! "యదార్థం ఇదైనప్పుడు మీరు ఆయనను వదలి స్వయంగా తమ విషయంలో కూడా లాభనష్టాల అధికారం లేనటువంటి ఆ చిల్లరదైవాలను మీరు మీ సమస్యలు నెరవేర్చేవారుగా ఎన్నుకున్నారా.? (అర్రఅద్ - 16)**

చాలా విచారకరమైన విషయం ఏమిటంటే స్పష్టమైన ఖుర్‌ఆన్ బోధనలు ఉన్నప్పటికీ ముస్లిముల్లో చాలా మంది సమాధుల్లో ఉన్న మృతులను కష్టాలను ఆపదలను దూరం చేసేవారుగా, సహాయకులుగా భావిస్తున్నారు. ఈ విషయంలో భారతదేశ ముస్లిములు చాలా ముందు ఉన్నారు. ఒకవ్యక్తి ఇలా అన్నాడు "బాగ్దాద్ చేరిన వెంటనే మేము అబ్దుల్ ఖాదిర్ జీలాని సమాధి వద్దకు చేరుకున్నాం, నాతో పాటు ముగ్గురు విలేకరులు ఉన్నారు. వారిద్దరు భారతీయ హిందువులు ఒకరు పాకిస్తాన్‌కి చెందిన ముస్లిం. ఈ ముగ్గురు నాబలవంతం వల్ల సమాధివద్దకు వచ్చారు. నేను సమయం వృథా చేస్తున్నానని వారి అభిప్రాయం, కాని వారికేం తెలుసు ఈనాడు చేసిన దర్శనం రేపు ప్రాణాలు రక్షిస్తుందని. మరుసటి రోజు వాళ్ళు ప్రయణిస్తున్న వాహనాన్ని ఒక ఇరాకీ టేంకు ఢీకొంది. పలితంగా ఒక తుర్కీ విలేకరి మరణించాడు, ఇంకా ఇతర విలేకరులు తీవ్రంగా గాయపడ్డారు.



కాని నిన్న అబ్దుల్ ఖాదిర్ జీలానీని దర్శించిన విలేకరులకు ఇంతచిన్న గాయం కూడా తగలలేదు. ఈ సంఘటనను ప్రస్తావిస్తూ భారతీయ ముస్లిమ్ విలేకరి ఇలా వ్రాస్తున్నాడు, "భారతీయ ముస్లిమ్ విలేకరికి రవ్వంత గాయం కూడా తగలలేదు ఇదంతా గౌస్ గారి సమాధిని దర్శించిన ఫలితమే మేమందరం క్షేమంగా ఉన్నాం. ఆతరువాత అక్కడ ఉన్నన్ని రోజులు మేము ప్రతి రోజు ఆయన సమాధిని దర్శించటానికి వెళ్ళాము. (తౌహీద్‌కా ఖుర్‌ఆనీ తసవ్వుర్)

ప్రియ సోదరులారా! ఈ సంఘటన ద్వారా ముస్లిముల అజ్ఞానం, అమయకత్వంపై ఎంత విచారించినా తక్కువే, ఇస్లామ్ ఆదేశాలు, ఉపదేశాలు వెలుగులా స్పష్టంగా ఉన్నాయి. ఖుర్‌ఆన్ మరియు హదీసుల్లో స్పష్టమైన నియమనిబంధనలు ఉన్నాయి. అయినప్పటికీ ముస్లిములు అల్లాహ్‌ను వదలి సమాధుల్లో ఉన్న మృతులను పిలవటం, మొరపెట్టుకోవటం, వేడుకోవటం చేస్తున్నారు. వాస్తవం ఏమిటంటే జీవన్మరణాలు అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. అబ్దుల్ ఖాదిర్ జీలానీ మరణించారు వినలేరు, చూడలేరు, కష్టాలను దూరం చేయలేరు.

اَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا ۙ

**సర్వశక్తియుక్తులూ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. (అల్‌బఖరహ్ - 165)**

అంటే విశ్వసామ్రాజ్యాధికారం కేవలం అల్లాహ్ చేతిలోనే ఉంది. ఆయన ఒక్కడే పరిపాలిస్తున్నాడు. ఆయనకు భాగస్వాములెవరూ లేరు.

اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ ۭ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝

**గుర్తుంచుకోండి! సృష్టించడం, పాలించడం ఆయనకే సొంతం, అల్లాహ్, పరిశుద్ధుడు సకలలోకాలకు ప్రభువు (అల్‌ఆరాఫ్ - 54)**

తౌహీద్ ప్రధాన సూత్రాల్లో ఒకటి అల్లాహ్ పై నమ్మకం, ఇది తౌహీద్‌లో ప్రధానమైన అంశం.

قُلْ هُوَ رَبِّيْ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ وَاِلَيْهِ مَتَابِ ۝

**వారితో ఇలా పలుకు, ఆయనే నాప్రభువు ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయన్నే నేను నమ్ముకున్నాను. ఆయనే నా ఏకైక ఆశ్రయం. (అర్రఅద్ - 30)**

అల్లాహ్‌ను వదలి ఇతరులను నమ్మడం తౌహీద్‌కి వ్యతిరేకం.

وَقَالَ مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْٓا اِنْ كُنْتُمْ مُّسْلِمِيْنَ ۝

**మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు. ప్రజలారా! మీకు నిజంగా అల్లాహ్ పైనే విశ్వాసం ఉంటే, మీరు ముస్లిములే అయితే ఆయన్నే నమ్మండి. (యూనుస్ - 84)**

ఈవాక్యంవల్ల తెలిసిన విషయం ఏమిటంటే అల్లాహ్‌పై నమ్మకం కలిగి ఉండని వారు విశ్వాసులుగా పరిగణించబడరు.

ఉమర్ (ర) ఉల్లేఖన:- ప్రవక్త (స) ఇలా బోధించారు.

انّهُ سمع النبی صلی الله علیه و سلم یقول : لَوْ اَنّكُمْ تَتَوَكَّلُوْنَ عَلَى اللّٰهِ حَقَّ تَوَكُّلِهٖ لَرَزَقَكُمْ كَمَا يَرْزُقُ الطَّيْرُ تَغْدُوا خِمَاصًا وَ تَرُوْحُ بِطَانًا۔

ఒకవేళ మీరు నమ్మవలసిన విధంగా అల్లాహ్‌ను, నమ్మితే, ఆయన కూడా మీకు పక్షులకు ఆహారం ప్రసాదించినట్లు మీకూ ఆహారాన్ని ప్రసాదిస్తాడు. అవి ఉదయం ఖాళీకడుపులతో తమగూళ్ళ నుండి బయలు దేరుతాయి, సాయంత్రం కడుపునిండి తిరిగివస్తాయి. (ముస్నద్ అహ్మద్)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

مَـا اَنْزَلَ اللّٰهُ دَاءً اِلَّا اَنْزَلَ مَعَهٗ شِفَاء (بخاری کتاب الطب)

అల్లాహ్ (త) ప్రతి రోగంతో పాటు దాని చికిత్సను కూడా సృష్టించాడు. (బుఖారీ)

ఉసామాబిన్ షరీక్ (ర) ఉల్లేఖన :- ఆయన ఇలా అన్నారు. నేను ప్రవక్త (స) వద్దకు వెళ్ళాను. అప్పుడు ప్రవక్త (స) అనుచరులు మౌనంగా ఉన్నారు. తలపై పక్షులు కుర్చున్నట్లు, నేను సలామ్ చేసి కూర్చున్నాను. ఇంతలో కొందరు గ్రామీణులు వచ్చి ప్రవక్తా! మేము చికిత్స చేయాలా? అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త (స) తప్పకుండా చికిత్స చేయండి. ఎందుకంటే అల్లాహ్ (త) ప్రతి వ్యాధితోపాటు దాని చికిత్సను కూడా సృష్టించాడు. అయితే ఒక్క ముసలితనం తప్ప అని అన్నారు. (బుఖారీ)

నమ్మకం విశ్వాసం యొక్క ఒక భాగం, అది లేకుండా విశ్వాసం పరిపూర్ణం కాజాలదు. నమ్మకం అంటే ప్రయత్నించి ఫలితాన్ని అల్లాహ్‌పై వదలివేయాలి.

అల్లాహ్ ఆదేశం :-

وَاَعِدُّوْا لَهُمْ مَّا اسْتَطَعْتُمْ مِّنْ قُوَّةٍ وَّمِنْ رِّبَاطِ الْخَيْلِ تُرْهِبُوْنَ بِهٖ عَدُوَّ اللّٰهِ وَعَدُوَّكُمْ وَ اٰخَرِيْنَ مِنْ دُوْنِهِمْ ۚ لَا تَعْلَمُوْنَهُمْ ۚ

మీరు మీ శక్తి మేరకు అత్యధికబలాన్ని, కట్టి వేసి సిద్ధంగా ఉన్న గుర్రాలను వారిని ఎదుర్కొనటానికి సమయాత్త పరచుకోండి. తద్వారా అల్లాహ్ శత్రువులనూ మీ శత్రువులనూ, ఇంకా మీరు ఎరుగని, అల్లాహ్‌కు, తెలిసి ఉన్న ఇతర శత్రువులనూ భయకంపితులుగా చెయ్యండి. (అల్‌అన్‌ఫాల్ - 60-62)



శక్తిసామర్థ్యాల గురించి ప్రవక్త (స) వివరంగా పేర్కొన్నారు. బాణవిద్య, ఎందుకంటే ఆకాలంలో బాణవిద్య యుద్ధసామగ్రిగా పరిగణించబడేది. అదేవిధంగా గుర్రాలు కూడా యుద్ధసామాగ్రిగా పరిగణించబడేవి. ఈ వాక్యం ద్వారా ఈనాడు కూడా యుద్ధసామాగ్రి చాలా అవసరం అంటే ప్రయత్నించకుండా, శ్రమించకుండా కేవలం అల్లాహ్‌ను నమ్మకుంటే అది అల్లాహ్ పై నమ్మకం కాజాలదు. ఎందుకంటే అల్లాహ్ (త) ప్రయత్నించి, శ్రమించి, ఆతరువాత అల్లాహ్ పై నమ్మకం ఉంచాలి. అనే శిక్షణ ఇచ్చి ఉన్నాడు.

శక్తి యుక్తులు వినియోగించటం, నమ్మకం రెండూ తప్పనిసరి :-

మానవుడు శక్తిసామర్థ్యాలను వినియోగించేవరకే బాధ్యుడు. జయాపజయాలు అల్లాహ్ చేతిలోనే ఉన్నాయి. అల్లాహ్ ఆదేశం :-

وَقَالَ يٰبَنِيَّ لَا تَدْخُلُوْا مِنْ بَابٍ وَّاحِدٍ وَّادْخُلُوْا مِنْ اَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ؕ وَمَا اُغْنِيْ عَنْكُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا لِلّٰهِ ؕ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ۝

అతను ఇలా అన్నాడు! ఓ నాకుమారులారా! ఒకే ద్వారం గుండా ప్రవేశించకండి. వివిధ ద్వారాలద్వారా ప్రవేశించండి. కాని నేను అల్లాహ్ సంకల్పం నుండి మిమ్మల్ని కాపాడలేను. ఆజ్ఞ ఆయనది తప్ప మరెవరిదీ చెల్లదు. ఆయిననే నేను నమ్ముకున్నాను. నమ్మదలచుకున్నవారందరూ ఆయననే నమ్ముకోవాలి. (యూసుఫ్ - 67)

బిన్‌యామిన్‌తో పాటు ఇతర సోదరులు ఈజిప్టు వెళ్ళినపుడు ఈ విధంగా ఉపదేశించడం జరిగింది. అందరూ కలసి వెళితే వారిపై ప్రజల దృష్టిపడుతుంది. వారిని ఆశ్చర్యంగా చూస్తారు. ఈవిధంగా దిష్టి తగులుతుంది. తన కుమారులను దిష్టి నుండి కాపాడటం కోసమే, ఇలా ఆదేశించడం జరిగింది. దిష్టి తగలటం వాస్తవం, దీన్ని గురించి ప్రామాణిక హదీసుల్లో పేర్కొనడం జరిగింది. ప్రవక్త (స) దిష్టి నుండి కాపాడుకునే దుఆను కూడా బోధించారు. ఉదాహరణకి మీకేదైనా వస్తువు మంచిదని పిస్తే బారకల్లాహ్ అనండి అదేవిధంగా.

مَا شَآءَ اللّٰهُ ۙ لَا قُوَّةَ اِلَّا بِاللّٰهِ ۚ

"మాషా అల్లాహ్" అని పలకటాన్ని కూడా ఖుర్‌ఆన్‌లో పేర్కొనడం జరిగింది. (అల్‌కహఫ్ - 39)

అల్లాహ్‌పై నమ్మకం హృదయం నుండి ఇతరుల భయాన్ని తీసివేస్తుంది. అల్లాహ్ అజ్ఞ లేనిదే ఎవరూ ఎవరినీ లాభం గాని నష్టంగానీ చేకూర్చలేరు.

అల్లాహ్ ఆదేశం :- وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ نُوْحٍ

اِذْ قَالَ لِقَوْمِهٖ يٰقَوْمِ اِنْ كَانَ كَبُرَ عَلَيْكُمْ مَّقَامِيْ

وَتَذْكِيْرِيْ بِاٰيٰتِ اللّٰهِ فَعَلَى اللّٰهِ تَوَكَّلْتُ فَاَجْمِعُوْٓا

اَمْرَكُمْ وَشُرَكَآءَكُمْ ثُمَّ لَا يَكُنْ اَمْرُكُمْ عَلَيْكُمْ

غُمَّةً ثُمَّ اقْضُوْٓا اِلَيَّ وَلَا تُنْظِرُوْنِ ۝

వారికి నూహ్ గాధను వినిపించు. అతను తన జాతి వారితో ఇలా అన్నాడు. నాజాతి ప్రజలారా! నేను మీ మధ్య ఉండటం, అల్లాహ్ వాక్యాలను మాటిమాటికీ వినిపించి మిమ్మల్ని ఏమరుపాటు నుండి మేల్కొలపటం మీకు సహించకుంటే, నేను మాత్రం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. మీరు కల్పించుకున్న భాగస్వాములను తీసుకొని ఒక ఏకగ్రీవ నిర్ణయానికి రండి. మీ పథకం గురించి శ్రద్ధగా ఆలోచించండి. దానికి సంబంధించిన ఏవిషయము మీకు గోప్యంగా ఉండకూడదు. ఆతరువాత దానిని నాకు వ్యతిరేకంగా ప్రయోగించండి. నాకు ఏ మాత్రం వ్యవధి నివ్వకండి. (యూనుస్ - 71)

అల్లాహ్ నూహ్‌జాతిని ముంచివేసాడు :-

షిర్క్ నూహ్ (అ) జాతి నుండి ప్రారంభమయింది. నూహ్ (అ) దైవసందేశ ప్రచారం చేసారు, కాని ప్రజలు అతని పట్ల హాస్యంగా ప్రవర్తించారు. అల్లాహ్ (త) నూహ్ (అ)ను పడవ తయారు చేయమని ఆదేశించాడు. (అ) పడవ తయారు చేసిన తర్వాత తన జాతిని మీపై దైవశిక్ష అవతరించనున్నదని, అయితే మీలో నుండి ఈ పడవలో ఎక్కిన వారు దైవశిక్ష నుండి తప్పించుకుంటారు అని హెచ్చరించాడు.

وَقَالَ ارْكَبُوْا فِيْهَا بِسْمِ اللّٰهِ مَجْرٖىهَا وَمُرْسٰىهَا اِنَّ رَبِّيْ لَغَفُوْرٌ رَّحِيْمٌ ۝

నూహ్ (అ) ఇలా అన్నాడు. ఇందులోకి ఎక్కండి, అల్లాహ్ పేరుతోనే దాని పయనం కూడా, దాని ఆగటం కూడా, నా ప్రభువు క్షమించే వాడూ. కరుణించేవాడూనూ (హూద్ - 41)

అంటే దాని ప్రయాణం దాని ఆగటం అల్లాహ్ పేరుతోనే దీని ద్వారా విశ్వాసులను ఓ దార్చుతూ, ప్రోత్సహిస్తూ నిర్భయంగా పడవలో ఎక్కండని ఆదేశించటం జరిగింది. అల్లాహ్‌యే ఆ పడవకు రక్షకుడు, సంరక్షకుడూను, ఆయన ఆదేశంతోనే నడుస్తుంది.



ఆయన ఆదేశంతోనే ఆగుతుంది. మరోచోట ఓనూహ్! నీవు నీ అనుచరులు నిశ్చింతగా పడవలో కూర్చున్న తరువాత ఇలా పలకండని ఆదేశించడం జరిగింది.

فَاِذَا اسْتَوَيْتَ اَنْتَ وَمَنْ مَّعَكَ عَلَى الْفُلْكِ فَقُلِ الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ نَجّٰىنَا مِنَ الْقَوْمِ

الظّٰلِمِيْنَ ۝ وَقُلْ رَّبِّ اَنْزِلْنِيْ مُنْزَلًا مُّبٰرَكًا وَّاَنْتَ خَيْرُ الْمُنْزِلِيْنَ ۝

నీవు నీ సహచరులతో పాటు పడవపైకి ఎక్కినప్పుడు దుర్మార్గుల నుండి మాకురక్షణ కలిగించిన దేవునికి కృతజ్ఞతలు అని పలుకు, ఇంకా స్వామీ నన్ను శుభప్రదమైన స్తలంలో దించు, నీవు స్థలం ఇచ్చేవారిలో ఉత్తముడవు అని పలుకు. (అల్‌మువినూన్ - 28,29)

అందువల్లే కొందరు పండితులు వాహనంపై కూర్చున్న తరువాత బిస్మిల్లాహిమజ్రేహా వముర్‌సాహా అని పఠించటం అభిలషనీయంగా భావించడం జరిగింది. కాని హదీసులో మాత్రం. ఇలా పఠించటమే ఉత్తమం.

وَهِيَ تَجْرِيْ بِهِمْ فِيْ مَوْجٍ كَالْجِبَالِ ۣ وَنَادٰى نُوْحُ ۨابْنَهٗ وَكَانَ فِيْ مَعْزِلٍ

يّٰبُنَيَّ ارْكَبْ مَّعَنَا وَلَا تَكُنْ مَّعَ الْكٰفِرِيْنَ ۝

పడవ వారిని తీసుకొని నడవసాగింది. ఒక్కొక్క కెరటం పర్వతం మాదిరిగా లేస్తూ ఉంది. నూహ్ కుమారుడు చాలా దూరాన ఉన్నాడు. నూహ్ ఎలుగెత్తి ఇలా పిలిచాడు. "కుమారా! మాతోపాటు ఎక్కిపో అవిశ్వాసులలో చేరకు." (హూద్ - 42)

కాని నూహ్ కుమారుడు నేనైతే పెద్ద కొండపైకి ఎక్కి నన్ను నేను రక్షించుకోగలను. అది నన్ను నీటి నుండి కాపాడుతుంది. అని గర్వంగా సమాధానమిచ్చాడు. దానికి నూహ్ (అ) ఇలా అన్నారు. قَالَ لَا عَاصِمَ الْيَوْمَ مِنْ اَمْرِ اللّٰهِ اِلَّا مَنْ رَّحِمَ ۚ وَحَالَ

بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ الْمُغْرَقِيْنَ ۝

అల్లాహ్ తీర్పు నుండి ఈనాడు రక్షించేవాడెవడూలేడు అల్లాహ్‌యే ఎవరినైనా కరుణిస్తే తప్ప ఇంతలోనే ఒక కెరటం వారిద్దరి మధ్య అడ్డుగాఏర్పడింది. అతడు కూడా మునిగిపోయే వారిలో కలసిపోయాడు. (హూద్ - 43)

తండ్రి కొడుకులమధ్య సంభాషణ జరుగుతూ ఉంది. ఒక భయంకర కెరటం వచ్చి కొడుకుని తన చిక్కులో బంధించింది. ఏకదైవారాధకుడు రక్షించుకోబడ్డాడు, బహుదైవారాధకుడు ముంచివేయబడ్డాడు. పడవ ఆలోచన మరియు సామాగ్రి మానవునిది, కాని ఫలితం అల్లాహ్ చేతుల్లో ఉండినది. ఫలితంగా రక్షించుకోబడ్డారు.

**తవక్కుల్ తౌహీద్ ఆత్మ మరియు జీవితసామాగ్రి :-**

**సౌర్‌గుహ సంఘటన :- అబూబకర్ (ర) కథనం :-** సౌర్‌గుహలో ఉన్నప్పుడు నేను ప్రవక్త (స)తో మనల్ని వెదుకుతున్న ఈ అవిశ్వాసులు తమ పాదాల వైపు చూస్తే తప్పకుండా మనం కనబడతాము, అని అన్నాను, దానికి ప్రవక్త (స) ఓ అబూబకర్ మూడవవాడు అల్లాహ్ అయి ఉన్న ఆ ఇద్దరి గురించి నీ అభిప్రాయం ఏమిటి? అని అన్నారు. అంటే అల్లాహ్ సహాయం ఎవరితో ఉంటుందో వారిని ఎవరూ నష్టం కలిగించలేరు.

**అల్లాహ్ ఆదేశం :-**

اِذْ يَقُوْلُ لِصَاحِبِهٖ لَا تَحْزَنْ اِنَّ اللّٰهَ مَعَنَا ۚ فَاَنْزَلَ اللّٰهُ

విచారపడకు అల్లాహ్ మనకు తోడుగా ఉన్నాడు. (అత్తౌబహ్ - 40)

అసలు ఈ నమ్మకమే తౌహీద్‌కి మూలం, గుహలో దాక్కోవటం వివేకం అల్లాహ్‌ను నమ్మటం విశ్వాసంలోని భాగం.

ప్రవక్త (స) నజ్‌ద్ యుద్ధం నుండి తిరిగి వస్తున్నప్పుడు మధ్యాహ్నం అయింది. ఒక చోట విశ్రాంతి కోసం ఆగారు, అనుచరులు కూడా వేరుగా చెట్ల క్రింద విశ్రాంతి తీసుకున్నారు. ప్రవక్త (స) కూడా ఒక చెట్టు క్రింద ఒంటరిగా విశ్రాంతి తీసుకున్నారు. ఆయన కరవాలం ఒక చెట్టుకు వ్రేలాడుతూ ఉంది. ఇదంతా చాటు నుండి చూస్తున్న ఒక వ్యక్తి అకస్మాత్తుగా వచ్చి ఓ ముహమ్మద్! నా నుండి నిన్ను ఎవరు రక్షించగలరు? అని అన్నాడు. అప్పుడు ప్రవక్త (స) "అల్లాహ్" అని అన్నారు. కరవాలం అతని చేతి నుండి పడిపోయింది. దైవంపై నమ్మకం, విశ్వాసం అంటే ఇదే. అల్లాహ్ ఆదేశంపై ప్రవక్త (స) అబూబకర్‌తో పాటు మక్కా నుండి వలస పోయినప్పుడు మక్కా అవిశ్వాసులు 100 ఒంటెలు బహుమానం నిర్ణయించారు. (అంటే సజీవంగా లేదా నిర్జీవంగా పట్టి ఇచ్చిన వారికి 100 ఒంటెలు బహుమానం ఇవ్వబడును). సురాఖా బిన్ మాలిక్ బిన్‌జుషుమ్ నేను బహుమానం ఆశలో బయలు దేరాను. వారిని వెంబడిస్తూ వారి వెంట పడ్డాను, నేను ప్రవక్త (స) పఠనాన్ని వింటూ ఉన్నాను.

اللہ صلی اللہ علیہ وسلم کی قراٴت سن رہا تھا۔ حَتّٰی سَمِعْتُ قِرَاءَةَ رَسُوْلِ اللّٰهِ وَهُوَ لَا يَلْتَفِتُ وَاَبُوْبَكْرٍ

يُكْثِرُ الْاِلْتِفَاتَ (بخاری باب ہجرۃ النبی واصحابہ الی المدینہ)

చివరికి నేను వారికి దగ్గరయ్యాను, ప్రవక్త (స) పఠనాన్ని వినగలిగాను, ప్రవక్త (స) నావైపు తిరిగి చూడటంలేదు. కాని అబూబకర్ (ర) అనేక సార్లు వెనుతిరిగి చూసారు.

ఇదే అల్లాహ్ పై అసలైన నమ్మకం ఇదే వాస్తవ ఏకదైవారాధన ఇది అల్లాహ్‌యేతరుల భయాన్ని హృదయాల నుండి తీసి వేస్తుంది. ముస్లిములు అల్లాహ్ పై ధృఢనమ్మకం ప్రదర్శించినప్పుడల్లా విజయం సాధించారు.



وَاَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗٓ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۝١ اِنَّمَا الْمُؤْمِنُوْنَ

الَّذِيْنَ اِذَا ذُكِرَ اللّٰهُ وَجِلَتْ قُلُوْبُهُمْ وَاِذَا تُلِيَتْ

عَلَيْهِمْ اٰيٰتُهٗ زَادَتْهُمْ اِيْمَانًا وَّعَلٰى رَبِّهِمْ يَتَوَكَّلُوْنَ ۝٢

మీరు విశ్వాసులే అయితే అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి, సత్య విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావన విన్న వెంటనే భయంతో కంపిస్తాయి. వారి సమక్షంలో అల్లాహ్ వాక్యాలు పఠించబడినప్పుడు వారి విశ్వాసం అధికమవుతుంది. వారు తమ ప్రభువు పట్ల నమ్మకం కలిగి ఉంటారు. (అల్‌అన్‌ఫాల్ - 2)

ఈ వాక్యంలో విశ్వాసుల గుణగణాలు పేర్కొనడం జరిగింది.

1. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు.
2. దైవస్మరణ వల్ల వారి హృదయాలు కంపిస్తాయి.
3. ఖుర్‌ఆన్ పారాయణం వల్ల వారి విశ్వాసం అధికమవుతుంది.
4. వారు తమ ప్రభువుపట్ల ధృడమైన నమ్మకం కలిగి ఉంటారు.
5. తవక్కుల్ అంటే సాధనా సంపత్తులను వినియోగించి, అంతిమ ఫలితాన్ని దైవంపై వదలివేయాలి.

సాధనా సంపత్తినే విజయ కారకాలుగా భావించరు. అల్లాహ్ నిర్ణయం లేనిదే ఏ సాధనం ఏ ఆయుధం ఏమీ చేయజాలదు, ఒక్క నిమిషానికి కూడా వీరు అల్లాహ్ పట్ల ఏమరుపాటుకు గురికారు. ముందు వాక్యంలో సత్య విశ్వాస ధృవీకరణ, క్షమాపణ, దైవకారుణ్యం ఉన్నత ఉపాధి గురించి ప్రస్తావించబడింది. మరికొన్ని సుగుణాలను. కూడా ప్రస్తావించడం జరిగింది.

الَّذِيْنَ يُقِيْمُوْنَ الصَّلٰوةَ وَمِمَّا رَزَقْنٰهُمْ

يُنْفِقُوْنَ ۝٣ اُولٰٓئِكَ هُمُ الْمُؤْمِنُوْنَ حَقًّا ۚ لَهُمْ

دَرَجٰتٌ عِنْدَ رَبِّهِمْ وَمَغْفِرَةٌ وَّرِزْقٌ كَرِيْمٌ ۝٤

వారు నమాజును స్థాపిస్తారు. వారికి మేము ప్రసాదించిన దాని నుండి ఖర్చు చేస్తారు. ఇటువంటి వారే సత్య విశ్వాసులు. వారి కొరకు వారి ప్రభువు వద్ద ఉన్నత స్థానాలు ఉన్నాయి. తప్పులకు మన్నింపు ఉంది. గొప్ప శ్రేష్టమైన ఆహారం ఉంది. (అల్‌అన్‌ఫాల్ - 3,4)

**అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :-** ఉహుద్‌నాడు ఒక అన్సారీ అనుచరుని గాయం నుండి దుర్వాసన రాసాగింది. ప్రవక్త (స) మదీనా నుండి ఇద్దరు వైద్యులను పిలిపించి అతనికి

చికిత్స చేయండని ఆదేశించారు. దానికి వారు మేము అజ్ఞాన కాలంలో ప్రజలకుచికిత్స చేసేవాళ్ళం కాని ఇస్లామ్ వచ్చిన తర్వాత దైవాన్ని నమ్ముకోవటమే సరిపోతుంది. దానికి ప్రవక్త (స) చికిత్స చేయండి ఎందుకంటే వ్యాధిని సృష్టించినవాడే దాని మందును కూడా సృష్టించాడు. వారు అతనికి చికిత్స చేసారు. అతని వ్యాధి నయమయింది. అంటే చికిత్స చేయడం దైవంపై నమ్మకానికి వ్యతిరేకం కాదు సూఫీల నమ్మకం సరాసరి తప్పు మరియు ప్రవక్త సాంప్రదాయానికి విరుద్ధం.

షిర్క్ (బహుదైవారాధన) వాస్తవం :-

షిర్క్ అంటే అల్లాహ్ ఉనికి, గుణగణాలలో, దైవత్వంలో ఇతరులను భాగస్వాములుగా చేర్చటం, అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా పిలవటం, మొర పెట్టుకోవటం, భయపడటం, మొక్కుబడులు, నైవేద్యాలు చెల్లించటం, ప్రేమించటం, పొగడటం, లేదా దైవానికి సమానులుగా భావించటం మొదలైనవి.

షిర్క్ అన్నిటికంటే నీచమైన ఘోరమైన మహాపాపం :-

అల్లాహ్ ఆదేశం:-

قَالَ لُقْمٰنُ لِابْنِهٖ وَهُوَ يَعِظُهٗ يٰبُنَيَّ لَا تُشْرِكْ بِاللّٰهِ ۭؔ اِنَّ الشِّرْكَ لَظُلْمٌ عَظِيْمٌ ۝

దేవునికి భాగస్వాములుగా ఇతరులను చేర్చటం పరమ దుర్మార్గం. (లుఖ్మాన్ -13)

اِنَّ اللّٰهَ لَا يَغْفِرُ اَنْ يُّشْرَكَ بِهٖ وَ يَغْفِرُ مَا دُوْنَ ذٰلِكَ لِمَنْ يَّشَاۗءُ

అల్లాహ్ (త) అతనికి పాటి కల్పించటాన్ని క్షమించడు అయితే ఇతర ఏపాపాన్నయినా ఆయన తాను కోరిన వారిని క్షమిస్తాడు. (అన్నిసా - 48)

షిర్క్ సత్కార్యాలన్నిటినీ నాశనం చేస్తుంది :-

అల్లాహ్ (త) సూరహ్ అన్‌ఆమ్‌లో 18 మంది ప్రవక్తలను ఉద్దేశిస్తూ ఇలా ఆదేశించాడు.

وَلَوْ اَشْرَكُوْا لَحَبِطَ عَنْهُمْ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ۝

వీరు కూడా ఒకవేళ షిర్క్ చేసి ఉండినట్లయితే వారు చేస్తూ ఉండిన సత్కార్యాలన్ని నాశనం అయిఉండేవి. (అల్‌అన్‌ఆమ్ - 88)

అదే విధంగా మరోచోట ఇలా ఆదేశించటం జరిగింది.

لَىِٕنْ اَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ۝

ఒకవేళ నీవుకూడా షిర్క్‌కు పాల్పడితే, నీ కర్మలన్నీ సర్వనాశనం అయిపోతాయి, నీవు అందరికంటే అధికంగా నష్టపోతావు. (అజ్జుమర్ - 65)



అంటే దీని అర్థం ప్రవక్తలు ఇటువంటి నీచ కార్యాలకు పాల్పడతారా? కాదు. ఇక్కడ ఉద్దేశం వారి జాతులకు వినాశాన్ని కొని తెచ్చే ప్రమాదాన్నుండి హెచ్చరించడం (అహ్‌సనుల్ బయాన్)

ముష్‌రిక్ (పాటికల్పించేవాని)కి స్వర్గం నిషేధించబడింది :-

అల్లాహ్ ఆదేశం :-

اِنَّهٗ مَنْ يُّشْرِكْ بِاللّٰهِ فَقَدْ حَرَّمَ اللّٰهُ عَلَيْهِ الْجَنَّةَ وَمَاْوٰىهُ النَّارُ ۭ
وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ اَنْصَارٍ ۝

ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించేవారికి అల్లాహ్ స్వర్గాన్ని నిషేధించాడు వారి నివాసం నరకం ఇటువంటి దుర్మార్గులకు సహాయకులెవరూ ఉండరు. (అల్‌మాయిదహ్ - 72)

షిర్క్‌కి రెండు కారణాలు ఉన్నాయి :-

1) అశ్రద్ధ 2) ద్రోహం, మొదటిది తెలివితేటలకు సంబంధించింది. రెండవది నైతికతకు సంబంధించింది.

తౌహీద్ మానవ స్వభావంలోని ఒక ముఖ్యమైన భాగం. బుద్ధీజ్ఞానాలను వినియోగించకుండా, ఆలోచించకుండా, పరికించకుండా అనుకరించడం అల్లాహ్ ప్రభుత్వాన్ని ప్రాపంచిక ప్రభుత్వంలా భావించడం అతిగా ప్రవర్తించడం, అజ్ఞానం అవుతుంది. అనుకరణ అనేది షిర్క్ ముఖ్యద్వారాల్లో ఒకటి నూహ్‌జాతి అంధానుసరణకు పాల్పడి ముష్రికులుగా పరగణించబడ్డారు. నూహ్ జాతిలో అయిదుగురు మహాపురుషులు ఉండేవారు వద్, సువా, యగూస్, యఊఖ్, నస్‌ర్ మొదలైన వారు. అల్లాహ్ ఆదేశం :-

وَقَالُوْا لَا تَذَرُنَّ اٰلِهَتَكُمْ وَلَا تَذَرُنَّ وَدًّا وَّلَا سُوَاعًا ڏ وَّلَا يَغُوْثَ وَ يَعُوْقَ
وَنَسْرًا ۝

వారు "మీరు మీ ఆరాధ్యదైవాలను ఎంతమాత్రం వదలి పెట్టకండి, వద్ద్, సువాలను విడిచిపెట్టకండి, యగూస్, యఊఖ్, నస్‌ర్‌లను కూడా విడిచిపెట్టకండి అని అన్నారు. (నూహ్ - 23)

పైన పేర్కొన్నవారందరినీ నూహ్‌జాతి పూజించేది. వీరి ఖ్యాతి ఎంతగా వ్యాపించిందంటే అరబ్ దేశంలో కూడా వీరిని పూజించేవారు. ఈ ఐదు నూహ్ జాతిలోని మహాపురుషులపేర్లు, వీరు మరణించిన తరువాత షైతాన్ వీరి అభిమానులను వారి చిత్రపటాలు చేసి మీ ఇళ్ళల్లో దుకాణాల్లో, అలంకరించండని దానివల్ల వారు మీకు గుర్తుంటారని, వారు గుర్తుంటే మీరు కూడా సత్కార్యాలు చేస్తుంటారని ప్రేరేపించాడు. ఆతరువాత ఈ చిత్ర పటాలు తమ ఇళ్ళల్లో అలంకరించిన వాళ్ళు మరణించిన తరువాత

వారి నంతానాన్ని షైతాన్ మీపెద్దలు వీరిని పూజించే వార తప్పుదారి పట్టించాడు ఈ విధంగా వారు అల్లాహ్‌కు సాటి కల్పించసాగారు. వారిని ఆరాధించడం ప్రారంభించారు.

(బుఖారీ, తఫ్సీర్ సూరహ్ నూహ్).

అంటే వీరు బుద్ధిని వదలి అజ్ఞానానికి, ఏమరుపాటుకు గురై అంధానుకరణకు గురై, సాటికల్పించేవారిలో చేరిపోయారు. ఇబ్రాహీమ్ జాతి కూడా అంధానుకరణకు గురై దైవానికి సాటికల్పించేవారిలో చేరిపోయారు. అసలు వాస్తవం ఏమిటంటే.

اِنْ كَانَ لِضَلَالٍ اُمٌّ فَالتَّقْلِيْدُ اُمُّهٗ

**ఒకవేళ అంజ్ఞానాంధకారాలకు తల్లి అంటూ ఉంటే అది అంధానుకరణే**

అంధులై ఇతరుల మాటలను నమ్మటం, ప్రవక్త (స)ను వ్యతిరేకించటం, పండితులను మహాపురుషులను ప్రవక్తలతో సమానంగా భావించటం, ఇస్లామ్ గురించి తెలియక పోవడమే కారణం, ఇంకా ఇది అజ్ఞానం, అంధకారానికి చిహ్నం.

ఈ కారణంగానే చాలా మంది పీర్లను, ప్రవక్తలను, ఇమాములను, అమరవీరులను, దైవదూతలను, దైవకన్యలను కష్టసమయాల్లో, దుఃఖ సమయాల్లో పిలుస్తారు, మొరపెట్టుకుంటారు. వారి పేర మొక్కుబడులు నైవేద్యాలు చెల్లించుకుంటారు. కష్టాలు దూరం కావటానికి తన సంతాన సంబంధాన్ని వారి వైపు అంటగడతారు. కొందరు తన కొడుకు పేరు అబ్దున్నబీ పెడతాడు, మరొకరు అలీబఖ్ష్ హుసైన్ బఖ్ష్, గులామ్ ముహియుద్దీన్, గులామ్ ముయీనుద్దీన్ అనే పేర్లు పెడతారు. మరికొందరు వారి పేర జుట్టు పెంచుతారు. కొందరు వారిపేర దారాన్ని, కడియాన్ని ధరిస్తారు. కొందరు వారిపేర వస్త్రాన్ని ధరిస్తారు. కొందరు వారి పేర బేడీలు ధరిస్తారు. కొందరు వారి పేర పశువును జుబహ్ చేస్తారు. కొందరు వారి పేర ప్రమాణాలు చేస్తారు. అంటే విగ్రహారాధకులు విగ్రహాలతో ప్రవర్తించినట్లు పట్టి పేరుకు మాత్రమే ముస్లిములైన వీరు ప్రవక్తల పట్ల, అవ్‌లియాల పట్ల, ఇమాముల పట్ల, అమరవీరుల పట్ల, దైవదూతల పట్ల, దైవకన్యల పట్ల ప్రవర్తిస్తారు. ఇవన్నీ చేస్తూ మేము ముస్లిములము అని గర్వంగా చెప్పుకుంటారు. సుబ్‌హానల్లాహ్! ఈనోరు ఈవాదన ఎంత ఆశ్చర్యం!.

**అల్లాహ్ ఆదేశం :-**

وَمَا يُؤْمِنُ اَكْثَرُهُمْ بِاللّٰهِ اِلَّا وَهُمْ مُّشْرِكُوْنَ

**వారిలో చాలామంది అల్లాహ్‌ను విశ్వసిస్తూ, ఇతరులను ఆయనకు భాగస్వాములుగా నిలబెడుతూ ఉంటారు. (యూసుఫ్ - 106)**



ఈ వాస్తవాన్నే ఖుర్ఆన్ అనేకచోట్ల వివరంగా పేర్కొంది. ఈ అవిశ్వాసులు అల్లాహ్‌యే భూమ్యాకాశాలకూ సృష్టికర్త అని, ఆయనే ఆహార ప్రదాత అని, యజమాని అని, పరిరక్షకుడని అంగీకరిస్తారు. కాని ఆరాధనలో ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా అంటగడతారు. ప్రతి యుగంలో ప్రజలు అల్లాహ్‌యే సృష్టికర్త, ప్రభువని అంగీకరిస్తున్నారు. కాని ఆరాధన విషయానికి వచ్చేసరికి నిరాకరిస్తున్నారు, ఈనాటి సమాధిపూజారుల షిర్క్ కూడా ఇటువంటిదే, వీరు సమాధిలో ఉన్న వారిలో దైవత్వం ఉందని, సహాయం కోసం వారిని అర్థిస్తుంటారు. (అహ్‌సనుల్ బయాన్)

గుర్తుంచుకోండి! షిర్క్ (అల్లాహ్‌కు సాటికల్పించటం దైవానికి వ్యతిరేకంగా యుద్ధ ప్రకటనగా, పరిగణించబడుతుంది. ఇబ్నెఖయ్యూమ్ షిర్క్ సృష్టిఉద్దేశానికి వ్యతిరేకం అని, అన్నిటికంటే ఘోరమైన పాపం అని అభిప్రాయపడ్డారు.

**షిర్క్ రెండు రకాలు:- 1. షిర్క్ అక్‌బర్ 2. షిర్క్ అస్గర్**

**1. షిర్క్ అక్‌బర్ :-** అంటే ఏవిధంగానైనా దైవేతరులను ఆరాధించడం ఉదా:- దైవాన్ని వదలి ఇతరులను ప్రార్థించడం, మొక్కుబడలు, నైవేద్యాలు చెల్లించడం, దైవేతరుల కొరకు ఖుర్‌బానీ (బలి) ఇవ్వడం, దైవేతరులను ఆపదలను, దుఃఖాలను, సమస్యలను తీర్చేవారుగా భావించడం, సమాధుల్లో ఉన్నవారు సహాయం చేయగలరని భావించడం, దీన్నే షిర్క్ అక్బర్ అని అంటారు. అల్లాహ్ (త) దీన్ని కఠినంగా నిషేధించాడు.

وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهُمْ وَلَا يَنْفَعُهُمْ وَيَقُوْلُوْنَ هٰٓؤُلَآءِ شُفَعَآؤُنَا عِنْدَ اللّٰهِ

**ప్రజలు అల్లాహ్‌ను కాదని తమకు నష్టాన్ని గానీ, లాభాన్నిగానీ కలిగించలేనివారిని పూజిస్తున్నారు. పైగా వారు అల్లాహ్‌వద్ద మాకొరకు సిఫారసు చేస్తారు. అని అంటున్నారు. (యూనుస్ - 18)**

వీరు ప్రార్థిస్తూ ఆరాధిస్తున్న ఈ వస్తువులు వీరికి లాభాన్నిగానీ నష్టాన్ని గానీ కలిగించలేవు. అసలు వీరు ఆరాధించటానికి కారణం ఏమిటంటే వారు అల్లాహ్ వద్ద సిఫారసు చేస్తారని భావించడమే, అంటే వారి సిఫారసు వల్ల అల్లాహ్ మాకు లాభాన్ని కలిగించి నష్టాన్నుండి రక్షిస్తాడని భావించడం, అవిశ్వాసులు కూడా విగ్రహాలు లాభాలు, నష్టాలు కలుగజేస్తాయని భావించేవారుకారు. వీరు అల్లాహ్‌కూ మాకు మధ్యవర్తులు అని భావించేవారు. **అల్లాహ్ ఆదేశం :-**

هُوَ الَّذِىْ يُسَيِّرُكُمْ فِى الْبَرِّ وَالْبَحْرِ ۗ حَتّٰٓى اِذَا كُنْتُمْ فِى
الْفُلْكِ ۚ وَجَرَيْنَ بِهِمْ بِرِيْحٍ طَيِّبَةٍ وَّفَرِحُوْا بِهَا
جَآءَتْهَا رِيْحٌ عَاصِفٌ وَّجَآءَهُمُ الْمَوْجُ مِنْ كُلِّ
مَكَانٍ وَّظَنُّوْٓا اَنَّهُمْ اُحِيْطَ بِهِمْ ۙ دَعَوُا اللّٰهَ مُخْلِصِيْنَ
لَهُ الدِّيْنَ ۚ لَئِنْ اَنْجَيْتَنَا مِنْ هٰذِهٖ لَنَكُوْنَنَّ مِنَ الشّٰكِرِيْنَ ۝

మిమ్మల్ని నేలపైనా నీటిపైనా నడిపేవాడు అల్లాహ్‌యే, అందువల్లే మీరు ఓడలపై ఎక్కి అనుకూల గాలులు వీస్తూ ఉండగా ఆనందంగా, ఆహ్లాదంగా ప్రయాణం చేస్తూఉంటారు. ఆతరువాత అకాస్మాత్తుగా ఎదురుగాలి ఉధృతమై అన్ని దిశల నుండి అలల దెబ్బలు తగలగా ప్రయాణీకులు తాము తుఫానులో చిక్కుకు పోయామని నిర్ధారించుకుంటారు. ఆసమయంలో అందరూ తమ ఆరాధనను కేవలం అల్లాహ్‌కే ప్రత్యేకించి నీవు గనుక మాకు ఈ ఆపద నుండి విముక్తి ప్రసాదిస్తే, మేము తప్పకుండా నిన్ను కృతజ్ఞతలు తెలుపుకుంటాము. అని వేడుకుంటారు. (యూనుస్ - 22)

అంటే ఆ కష్టసమయంలో ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పించరు. సుఖసంతోషాలలో మాత్రం ఈమహాపురుషులకు కూడా దైవత్వంలో స్థానముందని, వీరి ద్వారా మేము అల్లాహ్ సాన్నిహిత్యం పొందగలమని భావిస్తారు. కష్టాన్ని చూడగానే చిల్లర దైవాలన్నిటినీ మరచి అల్లాహ్‌నే ప్రార్థిస్తారు వేడుకుంటారు. దీనివల్ల తెలిసిన విషయం ఏమిటంటే తౌహీద్ మానవుని సహజగుణం, దీన్ని ఏమానవుడూ తిరస్కరించరాదు. ఎందుకంటే దీన్ని తిరస్కరిస్తే సహజ ప్రకృతినే తిరస్కరించినట్లవుతుంది. ఇది మహా అపరాధం. (అహ్‌సనుల్ బయాన్)

**2. షిర్క్ అస్‌గర్ :-** దీనికి పాల్పడినవాడు ఇస్లామ్ పరిధి నుండి తొలగిపోడు, కాని షిర్కె అక్‌బర్‌కి చేరువయ్యే అవకాశం ఉంది. ఇందులో రెండు రకాలు ఉన్నాయి.

**1. షిర్కె జలీ ( బహిర్గతషిర్క్ ) :-** దైవాన్ని వదలి ఇతరుల పేర ప్రమాణం చేయుట ప్రవక్త (స) ఉపదేశం :-

مَنْ حَلَفَ بِغَيْرِ اللّٰهِ فَقَدْ كَفَرَ اَوْ اَشْرَكَ (ترمذی)

అల్లాహ్‌ను వదలి ఇతరుల పేర ప్రమాణం చేసిన వాడు దైవధిక్కారణకు పాల్పడ్డాడు లేదా దైవానికి సాటికల్పించాడు. (తిర్‌మిజి)

అదేవిధంగా ఒకవేళ అల్లాహ్ మీరు లేకపోతే ఈపని అయ్యేదికాదు అని పలకటం షిర్క్ అవుతుంది. అయితే ఒకవేళ అల్లాహ్ మరియు మీరు లేకపోతే ఈ పని అయ్యేదికాదు



అని అనాలి మరియు అని చేర్చటంవల్ల మానవుని శక్తి సామర్థ్యాలు ప్రయత్నాలు అల్లాహ్‌కు అనుగుణంగా ఉన్నాయని తెలుస్తుంది. అల్లాహ్ ఆదేశం :-

وَمَا تَشَآءُوْنَ اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ۝

**సకలలోకాల ప్రభువైన అల్లాహ్ తలచనంతవరకు, మీరు తలచినంత మాత్రాన ఏమీకాదు. (అత్తక్వీర్ - 29)**

అంటే మీరు కోరినంత మాత్రాన ఏమీ అవదు. అల్లాహ్ కోరితేనే అవుతుంది. లేదా నాకోసం అల్లాహ్ మరియు మీరున్నారు. ఇదంతా అల్లాహ్ మరియు మీ శుభం వల్ల జరిగింది. తావీజులు, తాయెత్తులు. కడియాలు ధరించటం, దానివల్ల ఆపదలు, కష్టాలు దూరమవుతాయని భావించడం, ఈ పనులు, ఈపదాలూ అన్నీ షిర్క్‌కి సంబంధించినవి.

**2. షిర్కె ఖఫీ :-** అంటే చూపుగోలు, ఒక పని చేసి ఇతరులు దాన్ని చూడాలని ఉద్దేశించడం ప్రార్థనలు ఆరాధనలు, స్మరణలు, దాన ధర్మాలు మొదలైనవి. దాని ఉద్దేశ్యం ప్రజలు చూసి మెచ్చుకోవాలని. అల్లాహ్ ఆదేశం :-

فَمَنْ كَانَ يَرْجُوْا لِقَآءَ رَبِّهٖ فَلْيَعْمَلْ عَمَلًا صَالِحًا وَّلَا يُشْرِكْ بِعِبَادَةِ رَبِّهٖٓ اَحَدًا ۝

**కనుక తన ప్రభువును కలవగోరేవారు సత్కార్యాలు చేయాలి. తన ప్రభువు ఆరాధనలో ఇతరులను భాగస్వాములుగా చేర్చరాదు. (అల్‌కహఫ్ - 110)**

ప్రవక్త (స) సాంప్రదాయానికి అనుగుణంగా నెరవేర్చేదే సత్కార్యం అవుతుంది. అంటే తన ప్రభువును కలువగోరేవారు చేసే ప్రతిసత్కార్యం ప్రవక్త (స) సాంప్రదాయానికి అనుగుణంగా ఉండాలి. అంతే కాదు అల్లాహ్ ఆరాధనలో ఇతరులను భాగస్వాములుగా చేర్చరాదు. ఎందుకంటే సాటికల్పించడం, ధర్మంలో లేనివి కల్పించడం రెండూ సత్కార్యాలు వ్యర్థమవడానికి కారకాలు. అల్లాహ్ (త) ప్రతిముస్లిమ్‌ని ఈ రెంటి నుండి కాపాడుగాక. అల్లాహ్ ఆదేశం :-

اِلَيْهِ يَصْعَدُ الْكَلِمُ الطَّيِّبُ وَالْعَمَلُ الصَّالِحُ يَرْفَعُهٗ

**ఆయన వైపు పరిశుద్ధ వచనాలు మాత్రమే ఎక్కుతాయి. ఈ పరిశుద్ధవచనాన్ని సత్కార్యాలు మాత్రమే పైకి ఎక్కిస్తాయి. (ఫాతిర్ - 10)**

అంటే ఈప్రపంచంలో గౌరవ ప్రతిష్టలు కోరేవారు, అల్లాహ్‌కు విధేయులై ఉండాలి. ఎందుకంటే ఉభయలోకాలకు యజమాని అల్లాహ్‌యే, గౌరవం అంతా ఆయన వద్దే ఉంది. గౌరవం ప్రసాదించబడినవాడే గౌరవనీయుడు, అదేవిధంగా అల్లాహ్ (త) అవమాన పరచిన వాడు ఎంత ప్రయత్నించినా గౌరవం పొందలేడు. పరిశుద్ధ వచనాలు అంటే ధ్యానం,

ప్రార్థన, ఖుర్‌ఆన్ పఠనం, మంచిని ఆదేశించడం, చెడును నిర్మూలించడం మొదలైనవి. అంటే స్వీకరించబడతాయి. దైవదూతలు వాటిని తీసుకొని దైవసన్నిధికి చేరటం. వాటికితగిన ప్రతిఫలం ఇవ్వటానికి, పరిశుద్ధవచనం సత్కార్యం లేకుండా చేరదు అంటే స్వీకరించబడదు.

అల్లాహ్ ఆదేశం :- قُلْ اَنَدْعُوْا مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُنَا وَلَا يَضُرُّنَا وَنُرَدُّ عَلٰٓى اَعْقَابِنَا بَعْدَ اِذْ هَدٰىنَا اللّٰهُ كَالَّذِى اسْتَهْوَتْهُ الشَّيٰطِيْنُ فِى الْاَرْضِ حَيْرَانَ ۖ لَهٗٓ اَصْحٰبٌ يَّدْعُوْنَهٗٓ اِلَى الْهُدَى ائْتِنَا ۗ قُلْ اِنَّ هُدَى اللّٰهِ هُوَ الْهُدٰى ۗ وَاُمِرْنَا لِنُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿٧١﴾

ఓ ప్రవక్తా! వారిని ఇలా ప్రశ్నించు "అల్లాహ్‌ను వదలి మాకు లాభంగాని, నష్టంగానీ చేకూర్చలేని వారిని మేము వేడుకోవాలా? అల్లాహ్ మాకు రుజుమార్గం చూపిన తర్వాత మేము ముందుకు వేసిన అడుగు వెనక్కు తీసుకోవాలా? షైతానులు ఎడారిలో దారి తప్పించగా సహచరులు ఇటురా సరైన మార్గం ఇక్కడుంది. అని పిలుస్తూ ఉన్నప్పటికీ తొందరపడి కలవరపాటుతో తిరుగాడే వాని స్థితి మాదిరిగానే మేము మాస్థితిని కూడా చేసుకోవాలా? వారితో ఇలా అను! వాస్తవానికి నిజమైన మార్గ దర్శకత్వం కేవలం అల్లాహ్ మార్గ దర్శకత్వమే, ఆయన దగ్గర నుండి మాకు ఇవ్వబడిన ఆజ్ఞ ఇదే "విశ్వ ప్రభువు ముందు విధేయతతో తల వంచండి." (అల్‌అన్‌ఆమ్ - 71)

ఈవాక్యంలో ఒక గొప్ప వాస్తవాన్ని పేర్కొనడం జరిగింది. అదేమిటంటే వాస్తవఆరాధ్యుడే లాభనష్టాలు చేకూర్చగలడు అదేవిధంగా తాను సజీవంగా ఉండటానికి ఇతరులపై ఆధారపడి ఉండడు. ఈ సూత్రాల దృష్ట్యా చూస్తే చిల్లర దైవాలన్ని అంటే మహాపురుషులు, మరణించిన వారు, చిల్లర దైవాలు, రాళ్ళు రెప్పలు, విగ్రహాలు, వృక్షాలు, ఇతర ప్రాణులు అన్ని దీనికి వ్యతిరేకంగా ఉన్నారు. వీరు మొరపెట్టుకుంటున్న ప్రతి ఒక్కరి జీవితంలో ఎన్నో కష్టనష్టాలు సంభవించాయి. వాళ్ళు తమంతట తాము కష్టాలను దూరం చేసుకున్నారా? లేదు. వాళ్ళు తమకష్టాలను దూరం చేసుకోలేనప్పుడు ఇతరులను కష్టాల నుండి, ఆపదల నుండి ఎలా రక్షించగలరు? దీర్ఘంగా ఆలోచిస్తే అల్లాహ్‌యే రక్షించగలడని తెలుస్తుంది. అందువల్ల అల్లాహ్‌యే లాభం చేకూర్చగలడు, నష్టాలకు గురి చేయుగలడు. కాని దురదృష్టకరమైన విషయం ఏమిటంటే ఈ నాడు ముస్లిములకు ప్రతి ఒక్కరూ కష్టాలను, ఆపదలను, దూరం చేసేవారుగా కనబడుతున్నారు.

వీరి పరిస్థితి ఎలా ఉందంటే ఒక సమాధిని దర్శించినా మొక్కుకున్నా తన అవసరం



తీరక పోతే మరో సమాధికి వెళ్ళిఅక్కడ కూడా ఇదే పనిగా జరుగుతుంది. ఇలా లెక్క లేనన్ని సమాధులను దర్శించడం జరుగుతుంది. వీళ్ళను పంపేవాళ్ళు కూడా షైతానులే. అల్లాహ్ (త) విగ్రహారాధకులతో వాదనకు దిగవద్దని హితబోధ చేసాడు. ఇంకా మనమంతా ఆయనకే విధేయులమై ఉండాలని, ఆయన పట్లే భీతికలిగి ఉండాలని ఆయన ఆదేశాల ప్రకారమే ఆచరించాలని వారికి బోధిస్తూ ఉండమని ఆదేశించడం జరిగింది. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

ప్రవక్త (స) ఉపదేశం :-

تَعِسَ عَبْدُ الدِّيْنَارِ تَعِسَ عَبْدُ الْخَمِيْصَةِ تَعِسَ عَبْدُ الْخَمِيْلَةِ اِنْ اُعْطِىَ رَضِىَ : وَاِنْ لَّمْ يُعْطَ سَخِطَ (بخاری)

డబ్బుదాసుడు నాశనం అవుగాక! పట్టు దుప్పటి దాసుడు నాశనం అవుగాక! ఒకవేళ ఇవ్వబడితే సంతోషిస్తాడు, ఇవ్వకపోతే దుఃఖానికి గురవుతాడు.

ఈ హదీసులో ప్రపంచిక వ్యామోహం గురించి ప్రస్తావించబడింది. ప్రాపంచిక భోగభాగ్యాలను పొందటానికి మనిషి ధర్మాధర్మాలను లక్ష్యపెట్టడు, దైవశాసనాల్ని ఉల్లంఘిస్తాడు. (బుఖారీ)

ఒక హదీసులో ప్రవక్త (స) "మీ గురించి నేను అన్నిటికంటే అధికంగా షిర్క్ అస్‌గర్ గురించే భయపడుతున్నాను. "అని తెలిపారు. దానికి అనుచరులు షిర్క్ అస్‌గర్ అంటే ఏమిటి అని విన్నవించుకున్నారు. అప్పుడు ప్రవక్త (స) "ప్రదర్శనా బుద్ధి" అని తెలిపారు. (అహ్‌మద్) ప్రదర్శనాబుద్ధితో హజ్ చేయడం, అజాన్ పలకటం, ఇమామత్ చేయుటం, జీహాద్ చేయుటం మొదలైన వన్ని షిర్క్ ఖఫీ పరిధిలోనికే వస్తాయి.

బహుదైవారాధకులు నరకంలో శాశ్వతంగా ఉంటారు. :-

عن عبدالله بن مسعود رضى الله عنه قال قال رسول الله صلى الله عليه وسلم مَنْ مَّاتَ يَجْعَلُ لِلّٰهِ نِدًّا اُدْخِلَ النَّارُ (بخاری)

అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ (ర) ఉల్లేఖన :- అల్లాహ్‌కు సాటి కల్పించే స్థితిలో మరణించిన వాడు నరకంలో వేయుబడతాడు (బుఖారీ)

షిర్క్ నాలుగు రకాలు :-

1. షిర్క్ ఫిల్ ఇబాదహ్ :- అల్లాహ్ ఆరాధనలో ఇతరులను భాగస్వాములుగా భావించడం, అల్లాహ్ హక్కును ఇతరులకు అందజేయడం లేదా వారిని దానికి తగిన వారుగా భావించడం, లేక ఆయనకు సమానులుగా భావించడం, ఉదా:- రుకూ, సజ్దా, మొక్కుబడులు, నైవేద్యాలు, ఖుర్బానీ మొదలైనవి.

2. షిర్క్ ఫిల్ ఇల్మ్ :- అల్లాహ్ జ్ఞానం సమస్త వస్తువుల్ని ఆవరించిఉంది. అల్లాహ్ అన్నిటినీ

పరివేష్టించి ఉన్నాడు. గోచర అగోచరాలన్నీ ఆయనకు తెలుసు, అల్లాహ్‌కు దూరం, దగ్గర ఉన్నవన్నీ తెలుసు. అల్లాహ్‌కు ఉన్న జ్ఞానం వంటిది ప్రవక్తలకు మహాపురుషులకు, పీర్లకు, దైవభక్తులకు ఉందని భావించటం షిర్క్ అంటే మహాపరాధం.

**3. షిర్క్‌ఫి త్తసర్రుఫ్ :-** అల్లాహ్‌యే సృష్టికర్త, ఆహార ప్రదాత, యజమాని, పర్యవేక్షకుడు, నీటిని కురిపించేవాడు, జీవన్మరణాల ఆదేశాలు జారీ చేయడం మొదలైనవన్నీ కేవలం అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. ఇవన్నీ ప్రవక్తల్లో, వలీల్లో మహాపురుషుల్లో ఉన్నాయని భావించడం మహాపాపం. వ్యాపారంలో శుభాన్ని ప్రసాదించటం, సంతానం ప్రసాదించటం, ఆరోగ్యం ప్రసాదించడం, గౌరవం ప్రసాదించడం, విజయం ప్రసాదించడం, ఇవన్నీ అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి. ఇతరుల్లో కూడా ఈశక్తులు ఉన్నాయని భావిస్తే అది షిర్క్ మహాపాపం అవుతుంది.

**4. షిర్క్ ఫిల్ ఆదహ్ :-** సాధారణంగా అల్లాహ్ కొరకు చేసేపనులను ఇతరుల కొరకు చేయడం ఉదా: ప్రమాణం చేయుట లేస్తూ కూర్చుంటూ యా గౌస్ అల్‌మదద్ లేదా యా పీర్ అజ్మీరీ అని అనటం, ఆహార పానీయాలను త్రాగేటప్పుడు అల్లాహ్‌ను వదలి ఇతరుల పేర్లు పలకటం, మొదలైనవి షిర్క్ అవుతాయి.

**బహుదైవారాధకులు వారి చిల్లరదైవాలు ఇద్దరూ బలహీనులే :-**

يَاَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوا لَهٗ ؕ اِنَّ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ لَنْ يَّخْلُقُوْا ذُبَابًا وَّلَوِ اجْتَمَعُوْا لَهٗ ؕ وَاِنْ يَّسْلُبْهُمُ الذُّبَابُ شَيْـًٔا
لَّا يَسْتَنْقِذُوْهُ مِنْهُ ؕ ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوْبُ ۝

**ఓ మానవులారా! ఒక ఉపమానం ఇవ్వబడింది. దాన్ని శ్రద్ధగా వినండి అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న చిల్లర దైవాలు అందరూ కలసి ఒక్క ఈగను సృష్టించదలచినా అలా చేయలేరు. అంతే కాదు, ఒక వేళ ఈగవారి నుండి ఏదైనా వస్తువును తీసుకొని పోయినా దాన్ని వారు విడిపించుకు రానూలేరు. సహాయాన్ని అర్థించేవారూ అర్థించబడేవారూ ఇద్దరూ బలహీనులే. (అల్‌హజ్ - 73)**

సహాయాన్ని అర్థించేవాడు బలహీనుడే, అర్థించబడే వాడు కూడా బలహీనుడే, అంటే ఇద్దరూ సమానులే. సమాధి పూజరులు సమాధుల్లో ఉన్నవారు ఇద్దరూ మానవులే. ఇద్దరూ బలహీనులే.

అల్లాహ్ (త) మానవులందరినీ ఈ విషయం గురించి చాలెంజ్ చేసాడు. ప్రజలారా! మీముందు ఒక ఉపమానం ఇవ్వబడింది. శ్రద్ధగా వినండి మీరూ మీ చిల్లరదైవాలూ ఇద్దరూ బలహీనులు. అసహాయులు. మానవులు ఎంత బలహీనులంటే మానవులందరూ కలసి



ఒక్క ఈగను కూడా సృష్టించలేరు. పెద్దపెద్ద సృష్టితాలు తరువాత విషయం. ఈగను సృష్టించడం కూడా ఒంటె, ఏనుగులను సృష్టించడంతో సమానం.

అంటే చిన్నచిన్న పనులు చేయలేని ఈ చిల్లరదైవాలు పెద్దపెద్ద పనులు ఎలా చేయ గలవు. అల్లాహ్ (త) వారి బలహీనతను విపులంగా విప్పిచూపించాడు. ఈ చిల్లర దైవాలు ఎంత బలహీనులంటే ఈగలు వారి నుండి ఏదైనా తీసుకొని పోతే అవి తిరిగి తీసుకురాలేవు. ఈ చిల్లర దైవాలు జీవులైనా, నిర్జీవులైనా ఈగ మాత్రం రోగాలను వ్యాపింపజేస్తూ ఉంటుంది. కొన్ని సమయాల్లో మానవుని ప్రధాన అవయవాలు కూడా పనికిరాకుండా పోతాయి కంటి జబ్బు, అవయవాలు పనికిరాకుండా పోవటం దగ్గు, టైపాయిడ్, ప్రాణం కూడా పోతుంది. అల్లాహ్ (త) "జఉఫత్తాలిబు వల్ మత్‌లూబ్ అని "తెలిపి అల్లాహ్ తప్ప ఇతరులందరూ బలహీనులే అని నిరూపించాడు.

1. అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ ఉల్లేఖన అరబ్బులు విగ్రహాల ముందు సువాసన ద్రవ్యాలు రుచికరమైన తిను బండారాలు ఉంచేవారు, ఈగలు ఆవస్తువులను లాక్కొదలిస్తే ఆవిగ్రహాలు వాటిని పట్టుకోవటం అలా ఉంచి తనస్థానం నుండి కదలలేవు కూడా. అందువల్లే అర్థించేవారూ అర్థించపబడేవారూ ఇద్దరూ బలహీనులే.

2. ఒక హదీసె ఖుదుసీలో చిల్లర దైవాల బలహీనత ఈవిధంగా వివరించబడింది. నాలా సృష్టించదలచుకున్నవాడికంటే పరమ దుర్మార్గుడెవడు? ఒకవేళ ఎవరిలో అయినా ఈ శక్తి ఉంటే ఒక్క రవ్వ లేదా ఒక్క గింజనైనా సృష్టించి చూపమనండి. అని అల్లాహ్ (త) ఆదేశించాడు. (బుఖారీ)

ఒక విలువైన ఉపమానం ఉంది. అజ్ఞాన కాలంలో రాషిద్ బిన్ అబ్దురబ్బిహి అనే ఒక కవి ఉండేవాడు. అతను ఒక విగ్రహాన్ని ఆరాధించేవాడు, దాన్నిచాలా ప్రేమించేవాడు. ఒకరోజు ఆవిగ్రహంపై నీటిచుక్కలు పడి ఉండటం చూసాడు. ఆలోచనలో మునిగి పోయాడు మరో రోజు విగ్రహాన్ని దర్శించటానికి వెళ్ళాడు. అక్కడ ఒక తోడేలు విగ్రహం తలపై మూత్ర విసర్జన చేస్తుంది. విగ్రహం మాత్రం మౌనంగా ఉంది. ఆ విగ్రహం తోడేలుని వారించడం లేదు కదా కనిసం కదలనైనా కదలలేదు అది చూసి రాషిద్ అమాంతంగా ఇలా కేకవేసాడు :-

**తన తలపై మూత్ర విసర్జన చేస్తున్నా వారించలేని నీచుడు దైవం ఎలా కాగలడు?**

షిర్క్ నీచత్వాన్ని, తౌహీద్ ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు :-

ضَرَبَ لَكُمْ مَّثَلًا مِّنْ اَنْفُسِكُمْ ؕ هَلْ لَّكُمْ مِّنْ مَّا مَلَكَتْ اَيْمَانُكُمْ مِّنْ شُرَكَآءَ فِىْ مَا رَزَقْنٰكُمْ
فَاَنْتُمْ فِيْهِ سَوَآءٌ تَخَافُوْنَهُمْ كَخِيْفَتِكُمْ اَنْفُسَكُمْ ؕ كَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّعْقِلُوْنَ ۝

ఆయన మీకు స్వయంగా మీకే చెందిన ఒక ఉపమానాన్ని ఇస్తున్నాడు. మీ అధీనంలో ఉన్న బానిసలలో కొందరు మేము మీకు ఇచ్చిన ధన సంపదలలో మీతో పాటు సమానమైన భాగస్వాములుగా ఉన్నవారూ, మీరు పరస్పరం మీ సమానులకు భయపడే విధంగా మీరు భయపడేటటువంటి వారు వారిలో ఎవరైనా ఉన్నారా? ఈ విధంగా బుద్ధిమంతుల కొరకు మేము సూచనలను స్పష్టంగా వివరిస్తాము. (అర్రూమ్ - 28)

అంటే మీరు మీలాంటి మానవులే అయిన మీసేవకులను మీధనంలో భాగస్వాములుగా చేర్చడానికి సిద్ధపడనప్పుడు అల్లాహ్ (త) సృష్టితాలైన దైవదూతలు, దైవభక్తులు, ఇతర సృష్టితాలు అల్లాహ్ దైవత్వంలో భాగస్వాములు ఎలా కాగలరు? అందువల్లే అల్లాహ్‌తో పాటు ఇతరులను ఆరాధించడం వారిని లాభనష్టాలు చేకూర్చే వారుగా భావించడం సరాసరి తప్పు. (అహ్ సనుల్ బయాన్)

అల్లాహ్ ఆదేశం :- ضَرَبَ اللّٰهُ مَثَلًا عَبْدًا

مَّمْلُوْكًا لَّا يَقْدِرُ عَلٰى شَيْءٍ وَّمَنْ رَّزَقْنٰهُ مِنَّا

رِزْقًا حَسَنًا فَهُوَ يُنْفِقُ مِنْهُ سِرًّا وَّجَهْرًا ۭ هَلْ

يَسْتَوٗنَ ۭ اَلْحَمْدُ لِلّٰهِ ۭ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۝

అల్లాహ్ ఒక ఉదాహరణ ఇస్తున్నాడు. ఒకవ్యక్తి బానిస ఇతరుల యాజమాన్యంలో ఉన్నవాడు, స్వయంగా ఏ అధికారమూ లేనివాడు, ఇక రెండవవ్యక్తి అతనికి మేము మా తరఫు నుండి మంచి ఉపాధిని ప్రసాదించాము. అతడు అందులో నుండి బహిరంగంగా, రహస్యంగా తన ఇష్ట ప్రకారం ఖర్చు చేస్తాడు. ఇప్పుడు మీరే చెప్పండి, వారిద్దరూ సమానులేనా! స్తోత్రాలన్ని అల్లాహ్ కొరకే, కాని చాలా మంది ఈ విషయాన్ని ఎరుగరు (అన్నహ్ల్ - 75)

కొందరు దీన్ని ఇది సేవకుల, దాసుల ఉపమానం అని అంటారు. కొందరు దీన్ని విశ్వాసి అవిశ్వాసుల ఉపమానం అంటారు. కొందరు దీన్ని అల్లాహ్ మరియు విగ్రహాల ఉపమానం అంటారు. ఇద్దరు సమానులు కాలేనప్పుడు అల్లాహ్‌కు రాతి విగ్రహాలైనా, మట్టిదిబ్బ అయిన సమాధి అయినా సమానులెలా కాగలరు?

మరో ఉదాహరణ :-

وَضَرَبَ اللّٰهُ مَثَلًا رَّجُلَيْنِ اَحَدُهُمَآ اَبْكَمُ لَا

يَقْدِرُ عَلٰي شَيْءٍ وَّهُوَ كَلٌّ عَلٰي مَوْلٰىهُ ۙ اَيْنَمَا

يُوَجِّهْهُّ لَا يَاْتِ بِخَيْرٍ ۭ هَلْ يَسْتَوِيْ هُوَ ۙ وَمَنْ

يَّاْمُرُ بِالْعَدْلِ ۙ وَهُوَ عَلٰي صِرَاطٍ مُّسْتَقِيْمٍ ۝



అల్లాహ్ (త) మరొక ఉపమానం ఇస్తున్నాడు ఇద్దరు మనుషులున్నారు ఒకడు మూగవాడు, చెవిటివాడు, ఏపనీ చెయ్యలేడు. తన యజమానికి భారమై కూర్చున్నాడు. ఆయన అతన్ని ఎక్కడికి పంపినా అతని వల్ల మంచి పని ఏదీ జరుగదు. ఇక రెండో మనిషి అతడు న్యాయం చెయ్యండి అని ఆజ్ఞాపిస్తాడు. స్వయంగా సన్మార్గంలో స్థిరం ఉన్నాడు. చెప్పండి, ఇద్దరూ సమానులెలా కాగలరు? (అన్నహ్ల్ - 76)

అవిశ్వాసుల గురించి మరో ఉపమానం ఉంది. ఒకవైపు ఒకవ్యక్తి ఉన్నాడు. అతడు మూగవాడు, చెవిటివాడు, అంగవైకల్యం గలవాడు అతడు నడవలేడు, ఏపనీ చేయలేడు అతని యజమాని అతనికి ఏదైనా పని చెబితే ఆపనికూడా సరిగ్గా చేయలేడు ఇంకా దాన్ని పాడు చేస్తాడు. యజమాని తిట్లు తింటాడు. అంతేకాక యజమానికి భారంగా ఉంటాడు రెండవ వైపు ఆరోగ్యంగా ఉన్న బుద్ధిమంతుడొకడు ఉన్నాడు. అతడు తాను స్వయంగా రుజుమార్గంపై ఉన్నాడు. ఇతరులకు కూడా రుజుమార్గంపై నడమని ఆదేశిస్తాడు వీరిద్దరూ సమానులు కాగలరా? ఎంత మాత్రం కాలేరు.

ఈ ఉపమానానికి అరబ్బుల సామాజిక జీవితంతో సంబంధం ఉంది. అరబ్బులు సేవకులు, పని వాళ్ళను ఉంచుకునే వారు. వీళ్ళకు ఎటువంటి అధికారాలు ఉండేవి కావు. ఈ వాక్యంలో యజమాని, సేవకుని ఉపమానం ఇచ్చి మీరు అల్లాహ్‌ను ఆయన సృష్టితాలను సమానులుగా ఎలా నిలబెడుతున్నారని చీవాట్లు పెట్టటం జరిగింది. అల్లాహ్ యజమాని, సృష్టికర్త, ఆహార ప్రదాత ఇతరులందరూ దాసులు, సేవకులు మీకేదైనా అవసరం ఉంటే బలవంతుడైన యజమాని దగ్గరకు వెళ్ళాలి, కాని సేవకుని దగ్గరకు, దాసుని దగ్గరకు వెళ్ళరాదు. అక్కరగలవాడు దైవం కాలేడు. సృష్టితాలు దైవాలు కాలేరు. ఆరాధ్యులు కాలేరు.

اَيُشْرِكُوْنَ مَا لَا يَخْلُقُ

شَيْـــًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۝ وَلَا يَسْتَطِيْعُوْنَ لَهُمْ نَصْرًا

وَّلَآ اَنْفُسَهُمْ يَنْصُرُوْنَ ۝

ఏ వస్తువునూ సృష్టించలేని వారిని, స్వయంగా తామే సృష్టించబడిన వారినీ ఎవరికీ ఎటువంటి సహాయము చేయలేని వారినీ స్వయంగా తమకు తామే సహాయం చేసుకోలేని వారిని వీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా కల్పిస్తున్నారు. (అల్ఆరాఫ్ - 191,192)

అంటే ప్రతీది సృష్టించబడింది. సృష్టించబడిన ప్రతి వస్తువు నాశనం అయ్యేదే. నాశనం అయ్యేది ఆరాధ్య దైవం ఎలా కాగలదు? ఎంత మాత్రం కాలేదు.

إِنَّ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللَّهِ عِبَادٌ أَمْثَالُكُمْ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا لَكُمْ إِنْ كُنْتُمْ صَادِقِينَ ۝

అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న వారు కేవలం మీలాంటి దాసులే, మీరు వారిని ప్రార్థించి చూడండి. మీకు వారిపట్ల ఉన్న నమ్మకాలు నిజమే అయితే మీ ప్రార్థనలకు వారు సమాధానం ఇవ్వాలి. (అల్‌ఆరాఫ్ - 194)

అంటే దైవదూతలైనా, ప్రవక్త లైనా, దైవభక్తులైనా అందరూ సృష్టితాలే. సృష్టితాలు ఆపద్బాంధవులు కాలేరు, ఇదే సత్యం దైవభక్తులు, ప్రవక్తలు గతించారు మరణించిన తరువాత పిలుపులను వినలేరు. సమాధానం ఇవ్వలేరు. మరి సహాయం ఎలా చెయ్యగలరు? రాతివిగ్రహాలకు ఆరాధన అనే పదం ఉపయోగించబడదు. వారు ఆరాధ్యులు కాదనడానికి ఈ ఒక్క నిదర్శనం చాలు. మీరు పిలిచినపుడు సమాధానం కూడా ఇవ్వలేరు, ఎందుకంటే వారు మీలాంటి మానవులే, మీకంటే ఉన్నతమైన సృష్టితాలు కారు, అందువల్ల పిలుపు, మొరలు ఆలకించలేనివారు ఆరాధ్యులెలా అవుతారు?

ఇది షిర్కె అక్‌బర్ (ఘోరమైన పాపం) మృతుల సాన్నిహిత్యం పొందటానికి సమాధులపై పశువులను జబహ్ చేసేవారు, సమాధులచుట్టు తవాఫ్ ప్రదక్షిణ చేసేవారు, చేస్తున్నారు ఒక హదీసె ఖుదుసీలో ఇలా ఉంది.

إِنَّ اللَّهَ تَعَالَى قَالَ! يَاابْنَ آدَمَ لَوْ أَتَيْتَنِي بِقُرَابِ الْأَرْضِ خَطَايَا ثُمَّ لَقِيتَنِي لَا تُشْرِكُ بِي شَيْئًا لَأَتَيْتُكَ بِقُرَابِهَا مَغْفِرَةً :

అల్లాహ్ ఇలా ఆదేశించాడు. ఓ ఆదమ్ కుమారా ఒకవేళ నీవు భూమి నిండా పాపాలు తీసుకొని నాకు ఎవరినీ భాగస్వాములుగా కల్పించని స్థితిలో నావద్దకు వస్తే నేను అంతే పరమాణంలో క్షమాపణను తీసుకువస్తాను. ( తిర్‌మిజి)

షిర్క్‌ని వ్యతిరేకిస్తూ ప్రవక్త (స) ఇలా ప్రార్థించారు :-

لَا تَجْعَلْ قَبْرِي وَثَنًا يُعْبَدُ (مسلم)

ఓ అల్లాహ్! నా సమాధిని ఆరాధించబడే పూజాస్థలంగా చేయకు. (ముస్లిమ్)

మరోహదీసులో ఇలా ప్రవచించారు :-

لَعَنَ اللَّهُ قَوْمًا اتَّخَذُوا قُبُورَ أَنْبِيَاءِهِمْ مَسَاجِدَ: (مسلم)

తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా మర్చుకున్న జాతిని అల్లాహ్ శపించాడు. (ముస్లిమ్)



మరో హదీసులో ఇలా హితబోధ చేసారు :-

نَهَى رَسُولُ اللَّهِ أَنْ يُجَصَّصَ الْقَبْرُ وَأَنْ يُقْعَدَ عَلَيْهِ وَأَنْ يُبْنَى عَلَيْهِ وَأَنْ يُكْتَبَ عَلَيْهِ (مسلم)

సమాధులను ఎత్తుగా చేయుటాన్ని, వాటిపై కూర్చోవటాన్ని, వాటిపైకట్టడాలు కట్టడాన్ని, వాటిపై శిలాఫలకాలు ఉంచటాన్ని ప్రవక్త (స) విషేధించారు.

షిర్క్‌మార్గాలు :-

అల్లాహ్‌ను వదలి ఇతరుల పేర ప్రమాణం చేయటం షిర్క్‌గా పరగణించబడుతుంది. అంటే దైవభక్తుల, మహా పురుషుల స్థానాల ప్రమాణం చేయటం, కాబతుల్లాహ్ పై ప్రమాణం చేయటం, ప్రవక్తలపై ప్రమాణం చేయటం, తాతముత్తాతల ప్రమాణం చేయటం, వ్యాపారంలో తన దుకాణంపై ప్రమాణం చేయటం షిర్క్ అవుతుంది.

مَنْ حَلَفَ بِغَيْرِ اللَّهِ فَقَدْ أَشْرَكَ (ترمذی صحہ البانی)

అల్లాహ్‌ను వదలి ఇతరుల పేర ప్రమాణం చేసిన వాడు అల్లాహ్‌కు సాటి కల్పించినట్లే !

దిష్టితగలకుండా ఉండటానికి, వ్యాధులు రాకుండా ఉండటానికి తావీజులు, పత్రాలు, హారాలు, ఏనుగుదంతంతో చేయబడిన వస్తువును నల్లదారం, గవ్వలు వేసుకోవడం షిర్క్ అవుతుంది. అదేవిధంగా ఎవరైనా వీటిద్వారా కష్టాలు, ఆపదలు, నష్టాలు తొలగిపోతాయని భావించడం కూడా అన్నిటికంటే పెద్ద షిర్క్ అవుతుంది. (తిర్‌మిజి)

مَنْ تَعَلَّقَ تَمِيمَةً فَلَا أَتَمَّ اللَّهُ لَهُ وَمَنْ تَعَلَّقَ وَدَعَةً فَلَا وَدَعَ اللَّهُ لَهُ (احمد)

తావీజాలు ధరించేవాడి కోరిక తీరకూడదు గాక!

అదేవిధంగా గవ్వలు ధరించేవాడిపై కూడా అశాంతి ఆవతరించుగాకా! అని ప్రవక్త (స) శపించారు. (అహ్‌మద్)

ఒకవ్యక్తి జ్వరం కారణంగా తన చేతికి దారం కట్టుకొని ఉండటం హుజైఫ బిన్ యమాన్ (ర) చూసారు, దాన్ని త్రెంచివేశారు ఇంకా ఇలా అన్నారు.

وَمَا يُؤْمِنُ أَكْثَرُهُمْ بِاللَّهِ إِلَّا وَهُمْ مُشْرِكُونَ ۝

వీరిలో చాలా మంది అల్లాహ్‌ను విశ్వసిస్తూ షిర్క్‌కి పాల్పడుతున్నారు. (యూసుఫ్ - 106)

"ماهذه؟ قال من الواهنة. فقال: انزعها فانها لاتزيدك الا وهنا فانك لومت وهي عليك ما افلحت ابدا" (رواه احمد)

ఇమ్‌రాన్ బిన్ హుసైన్ ఉల్లేఖన :- ప్రవక్త (స) ఒకవ్యక్తి చేతిలో ఒక ఇత్తడి కడియాన్ని చూసి ఇది ఏమిటి? అని అన్నారు, దానికి అతడు "వాహిన" అంటే బలహీనత దూరం చేసే పరికరం అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) దాన్ని తొలగించు, దానివల్ల

నీ బలహీనత మరీ పెరిగిపోతుంది. ఒకవేళ ఇదే స్థితిలో మరణిస్తే ఎన్నటికీ నీవు సాఫల్యం పొందలేవు! అని హిత బోధ చేసారు. (అహ్మద్)

అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ ఉల్లేఖన (ర) :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

الرقى والتمائم والتولة شرك (احمد، ابوداؤد)

మంత్ర తంత్రాలు, తావీజులు, తాయెత్తులు మరియు ప్రేమకోసం చేయబడే పనులన్ని షిర్క్ అవబడతాయి.

అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ (ర) భార్య జైనబ్ (ర) కథనం :- నాభర్త అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ నామెడలో ఒక దారం చూసి, ఇది ఏమిటి? అని అడిగారు. దానికి నేను ఇది మంత్రించబడిన దారం అన్నాను. అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ (ర) దాన్ని త్రెంచివేసి, అబ్దుల్లాహ్ ఇంట్లో షిర్క్ ఎప్పుడు ప్రవేశించింది. అని అన్నారు. అంటే నీకు దీని అవసరమేలేదు ఎందుకంటే ప్రవక్త (స) ఇలా ప్రవచిస్తూ ఉండగా నేను విన్నాను ఈ మంత్ర తంత్రాలు, తావీజులు, తాయెత్తులు ధరించడం, ప్రేమ తావీజులు ఇవన్ని షిర్క్ అవుతాయి. అని అన్నారు. దానికి నేను ఇలా అన్నాను. నాకళ్ళల్లో గుచ్చుకునట్టు అని పించేది. ఫలానా యూదుని దగ్గర మంత్రించడానికి వెళ్ళేదాన్ని, సుఖంగా ఉండేది. దానికి అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ ఇవన్ని షైతానీ పనులు నువ్వు తావీజు తీసి వేస్తే తన చేత్తో గుచ్చేవాడు, మంత్రించినపుడు తన చేతిని ఆపుకునేవాడు. అందువల్ల ప్రవక్త (స) బోధించిన దాన్ని ఆచరించు. ప్రవక్త (స) పఠించే దుఆ నువ్వు పఠిస్తే నీకు సరిపోతుంది అని అన్నారు.

اَللّٰهُمَّ اَذْهِبِ الْبَاسَ رَبَّ النَّاسِ وَاشْفِ اَنْتَ الشَّافِيْ لَاشِفَاءَ اِلَّا شِفَاءُكَ شِفَاءً لَا يُغَادِرُ سَقَمًا (ابن ماجہ، احمد، ابوداؤد)

ఓ అల్లాహ్! ప్రజలందరి ప్రభువవు నా బాధను దూరం చేయి స్వస్థత ప్రసాదించు, నీవే స్వస్థత ప్రసాదించేవాడవు, నీ తప్ప ఇతరులెవ్వరూ స్వస్థత ప్రసాదించలేరు. (అబూదావూద్, అహ్మద్, ఇబ్నెమాజ)

అబ్దుల్లాహ్ బిన్ హకీమ్ ఉల్లేఖన :-

مَنْ تَعَلَّقَ شَيْئًا وُكِّلَ اِلَيْهِ (احمد، ترمذی)

ఎవరు దేన్ని ధరిస్తే అతన్ని దానికే అప్పగించడం జరుగుతుంది. (తిర్మిజి, అహ్మద్)

విగ్రహారాధకుల సాక్ష్యాధారాలు :- ఖుర్ఆనె మజీద్‌లో విగ్రహారాధకులు తాము చేస్తున్న షిర్క్‌ను సమర్థిస్తూ మూడు రకాల సాక్ష్యాధారాలను పేర్కొనే వారు. వాటన్నిటినీ క్రింద వేరువేరుగా పేర్కొనడం జరిగింది.



**మొదటి సాక్ష్యం :-** విగ్రహారాధకులు అల్లాహ్ (త)ను తమ ప్రభువుగా స్వామిగా తమ సృష్టికర్తగా, ఆహార ప్రదాతగా, యజమానిగా అంగీకరించేవారు. అతికష్ట సమయాల్లో చిల్లర దైవాలన్నిటినీ వదలి అల్లాహ్‌నే మొరపెట్టుకునేవారు. అయితే దీనికి తోడు దైవభక్తులు అల్లాహ్ వద్ద ఉన్నత స్థానం కలిగి ఉన్నారని, వీరు అల్లాహ్ ప్రియులని అల్లాహ్ (త) తన అధికారాల్లోని కొన్నిటిని వారికి ఇచ్చాడని, అందువల్ల వారిని కూడా పూజించవచ్చని, సహాయం కోరవచ్చని, వారు కూడా అదృష్ట, దుర దృష్టాలను మార్చగలరని, మొరలు, ప్రార్థనలు ఆలకించగలరని, భావించేవారు. అల్లాహ్ (త) ఖుర్ఆనె మజీద్‌లో బహుదైవారాధకుల ఈ నమ్మకాలను గురించి ఈవిధంగా పేర్కొన్నాడు.

وَاتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ اٰلِهَةً لَّعَلَّهُمْ يُنْصَرُوْنَ ۝

వారు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆరాధ్యులుగా చేసుకున్నారు. (యాసీన్ - 74)

ఈ నమ్మకాల వల్లే అరబ్ విగ్రహారాధకులు విగ్రహాల రూపాల్లో ఉన్న తమ పూర్వీకులను, దైవ భక్తులను, ఆరాధించేవారు మొరపెట్టకునే వారు, ప్రార్థించే వారు. ఈతప్పుడు భావనలవల్లే హిందువులు, బౌద్ధులు, చైనీయులు విగ్రహాల శిలల రూపాల్లో తమ పూర్వీకులను, పుణ్యాత్ములను ప్రార్థించేవారు, మొరపెట్టుకునేవారు ఈ తప్పుడు భావన వల్లే చాలా మంది ముస్లిములు మృతులను వేడుకోవటం, తమ అవసరాలను, కష్టాలను తీర్చమని మొరపెట్టుకోవటం మొదలైనవి చేస్తున్నారు.

ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే సజీవంగా ఉన్నవ్యక్తిని సహాయం కోరటం షిర్క్‌గా పరిగణించబడదు. అయితే అల్లాహ్‌ను వదలి ఇతరుల్ని పిలవటం, మొరపెట్టుకోవటం షిర్క్‌గా పరిగణించబడుతుంది. ఉదాహరణకి సముద్రంలో మునిగిపోతున్న ఓడలో ఉన్నవారు ఓడరేవు అధికారులను వైర్‌లేస్ ద్వారా ప్రస్తుత విషమ పరిస్థితిని తెలియజేసి సహాయం కోరటం షిర్క్ కాదు. ఎందుకంటే మునిగిపోతున్న వారిని రక్షించడం, పరిస్థితిని వివరించడం, ప్రమాదస్థలానికి వెళ్ళటం మానవసహజగుణాలు, మానవులు సహాయం కోరటం, సహాయం చేయటం మొదలైనవి మానవత్వంలో ఉన్నాయి. అయితే మునిగి పోతున్న వాడు ఓ ముయినుద్దీన్ చిష్తి నాఓడ మునిగిపోతుంది. నన్ను కాపాడు, అని అంటే ఇది షిర్క్ అవుతుంది. అంటే ఈవ్యక్తి తన కేకలను ముయినుద్దీన్ చిష్తి వింటాడనే ధృడ నమ్మకం కలిగి ఉంటాడు అంటే ఆయన కూడా అల్లాహ్ (త) వంటి వినే శక్తి కలిగి ఉన్నాడని సహాయం చేసేశక్తి, అపదలను తొలగించే శక్తి కలిగి ఉన్నాడని భావిస్తున్నాడన్న మాట, ఇది షిర్క్ అవుతుంది. ఈ రెంటిలో ఉన్న వ్యత్యాసం చాలా సులభంగా అర్థం అవుతుంది.

సయ్యిద్ అలీ హజ్‌వేరీ తన ప్రఖ్యాత పుస్తకం కష్ఫుల్ మహ్‌జూబ్‌లో ఇలా పేర్కొన్నారు. దైవభక్తులు ప్రపంచనిర్వాహకులని, పర్యవేక్షకులని, అల్లాహ్ (త) వారికి

ప్రపంచ ప్రత్యేక అధికారులుగా నియమించాడని, ప్రపంచ సమస్యల పరిష్కారాలన్నీ వీరి చేతుల్లో ఉన్నాయని, ప్రాపంచిక సమస్యలన్ని వీరితో ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. (తసవ్వుఫ్ మూడు పుస్తకాలు, సయ్యిద్ అహ్మద్ ఉరూజ్ ఖాదిరీ, హిందుస్తాన్ పబ్లికేషన్స్, ఢిల్లీ.)

నిజాముద్దీన్ అవ్లియా తన పుస్తకం "ఫవాయిదుల్ ఫువాద్" లో ఇలా పేర్కొన్నారు. షేఖ్ నిజాముద్దీన్ అబుల్ముయీద్ తరచూ ఇలా అనేవారు. "నా మరణానంతరం ఎవరికైనా ఏదైనా ఆపద వస్తే మూడు రోజులు నన్ను దర్శించాలి, ఒక వేళ మూడు రోజులు గడచిన తర్వాత కూడా సమస్య తొలగక పోతే నాలుగు రోజులు దర్శించాలి. అప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే నా సమాధిని కూల్చివేయాలి.

(తసవ్వుఫ్ మూడు పుస్తకాలు సయ్యిద్ ఉరూజ్ అహ్మద్ ఖాద్రీ)

అహ్మద్ రజాఖాన్ బరేల్వీ ఇలా అనేవారు! అవ్లియాలు మృతులను సజీవ పరచగలరు. పుట్టు గ్రుడ్డి వారిని, కుష్టురోగిని స్వస్థత ప్రసాదించగలరు. అంతే కాదు భూమిని ఒక్క అడుగులో చుట్టిరాగలరు, అవ్లియాలు తమ సమాధుల్లో సజీవంగా ఉన్నారు. వారి వినే శక్తి, చూచే శక్తి ముందుకన్నా పటిష్టంగా ఉన్నాయి. (బరేల్వియత్ - 141)

ఒక ఫార్సీ కవి ఇటువంటి భావాలను ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు అవ్లియాలకు అల్లాహ్ తరుపునుండి ఎలాంటి శక్తి లభించిందంటే వారు విల్లు నుండి బయలు దేరిన బాణాన్ని కూడా వెనక్కి రప్పించగలరు.

ఒక పంజాబీ కవి తన భావనలను ఇలా వ్యక్త పరిచాడు :- అల్లాహ్ (త) కలం వలీ చేతిలో ఉంది. అతను తన ఇష్టం వచ్చినట్టు వ్రాయవచ్చు అల్లాహ్ (త) వలీకి ఈ శక్తినిచ్చాడు. కోరింది వ్రాయగలడు, కోరింది చెరపగలడు.

పూర్వీకుల, పుణ్యాత్ముల పట్ల గల ఇటువంటి పట్టుతప్పిన భావోద్రేకాలు అసహజ భావనల ఫలితమే. ప్రజలు వాళ్ళను ఆరాధిస్తున్నారు. వారిని మొరపెట్టుకుంటున్నారు. వారిని సహాయం కొరకు అర్థిస్తున్నారు. స్వయంగా తన్ను తాను అహ్లెసున్నత్ ఇమాముగా భావిస్తున్న అహ్మద్ రజాఖాన్ బరేల్వీ షేఖ్ అబ్దుల్ఖాదిర్ జీలానీ గురించి ఇలా పేర్కొన్నారు.

ఓ అబ్దుల్ ఖాదిర్! ఓ కారుణ్యం కురిపించే వాడా, అడగకుండా ఇచ్చేవాడా, బహు గౌరవపురస్కారాలకు యజమాని, నీవు ఔన్నత్యం, గొప్పతనం, గలవాడవు, మాపైకరుణించు అర్థించేవాడి పిలుపును విను, ఓ అబ్దుల్ ఖాదిర్ మాకోరికలను తీర్చు (బరేల్వియత్ - 130 - 131)

షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జీలానీ గురించి ఒక కవి ఇలా పేర్కొన్నాడు :- ఓ అబ్దుల్ ఖాదిర్ జీలానీ నాకు సహాయం చేయండి నన్ను దుఃఖ విచారాలనుండి విడుదల చేయండి. ఇంకా ధార్మిక ప్రాపంచిక వ్యవహారాలన్నిటిలో నన్ను సంతోషపరచండి.



అలీ (ర) గురించి ఒక కవి తన భావనల్ని ఇలా వ్యక్తపరిచాడు:-

نـاد علـيـا مـظـهـر الـعـجـائـب تـجـده عونا فى النوائب

كل هم و غم سينجلى بولايتك يـاعلى يا على

వింతలను సృష్టించే అలీని పిలవండి కష్టసమయాల్లో అతన్ని మీరు సహాయకునిగా పొందుతారు ఓ అలీ నీ అధికారం వల్ల అతిత్వరలో వ్యా దుఃఖాలు, విచారాలు అన్ని తొలగి పోతాయి.

ఇటువంటి ఆలోచనలను, నమ్మకాలను దృష్టిలో పెట్టుకొని యాముహమ్మద్! యా అలీ! యాహుసైన్! యాగౌసుల్ ఆజమ్ వంటి పిలుపునిచ్చే పదాల వాస్తవం సులభంగా అర్థం అవుతుంది. వీటివెనుక ఎటువంటి అసహజ నమ్మకాలు ఉన్నాయో గ్రహించడమే కష్టం అవుతుంది. వీరి అనుచరులు భావిస్తున్నట్లు ఈ మహాపురుషులు, పుణ్యాత్ములు నిజంగా ఇలాంటి శక్తులు కలిగి ఉన్నరా? లేదా, ఇంకా ఇతర మూఢవిశ్వాసాల గురించి కూడా మనం ఖుర్అన్ హదీసుల వెలుగులో పరిశీలించాలి.

ముందు ఖుర్ఆన్ వాక్యాలను పరిశీలిద్దాం :-

وَالَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِهٖ مَا يَمْلِكُوْنَ مِنْ قِطْمِيْرٍ ۝

1. ఆయనను కాదని మీరు పిలిచే ఇతరులు కనీసం ఒక్క గడ్డిపూచకు కూడా యజమానులు కారు. (ఫాతిర్ - 13)

قُلِ ادْعُوا الَّذِيْنَ زَعَمْتُمْ مِّنْ دُوْنِ اللّٰهِ ۚ لَا يَمْلِكُوْنَ

مِثْقَالَ ذَرَّةٍ فِي السَّمٰوٰتِ وَلَا فِي الْاَرْضِ وَمَا لَهُمْ فِيْهِمَا مِنْ شِرْكٍ وَّمَا لَهٗ مِنْهُمْ مِّنْ ظَهِيْرٍ ۝

ఓ ప్రవక్తా! ఇలా పలుకు అల్లాహ్‌ను కాదని మీరు ఆరాధ్యులుగా భావించిన వారిని పిలిచి చూడండి వారు ఆకాశాలలో గానీ, భూమిలో గానీ రవ్వంత వస్తువుకు కూడా యజమానులు కారు ఇంకా వారు భూవ్యాకాశాల ఆధిపత్యంలో భాగస్వాములూ కారు. వారిలో ఎవ్వడూ అల్లాహ్‌కు సహాయకుడూ కాడు. (సబా-22)

مَا لَهُمْ مِّنْ دُوْنِهٖ مِنْ وَّلِيٍّ ز وَّلَا يُشْرِكُ فِيْ حُكْمِهٖٓ اَحَدًا ۝

సృష్టితాలకు ఆయన తప్ప ఆదుకునేవాడు మరెవ్వడూ లేడు అంతేకాదు ఆయన తన ప్రభుత్వాధికారంలో ఎవరినీ భాగస్వామిగా చేర్చుకోడు (అల్‌కహఫ్ - 26)

ఈ అంశానికే చెందిన మరి కొన్ని వాక్యాలు అల్అన్అమ్ - 17, బనీ ఇస్రాయీల్ - 56,57, అల్అంబియా - 43, అన్నమ్ల్ - 62, అల్‌మాయిదహ్ - 76, అల్‌ఫుర్ఖాన్ - 3, అల్‌జిన్ - 20, అర్రఅద్ - 11 మొదలైనవి.

అల్లాహ్ (త) తన రాజ్యాధికారాల్లో, తన వ్యహారాల్లో ఎవరినీ భాగస్వాములుగా చేర్చుకోడని ఆయన్నువదలి ప్రజలు పిలుస్తున్న, వేడుకుంటున్న, సహాయం కోరుతున్న వారు చిన్న రవ్వలకు కూడా యజమానులు కారని, వారిలో ఎవ్వరూ అల్లాహ్‌కు సహాయకులూ కారని ఈవాక్యాల్లో స్పష్టపర్చబడింది.

ప్రవక్తలు, దైవ సందేశహరులు, అల్లాహ్ ప్రతి నిధులు. వీరు ఈ ప్రపంచంలో అందరికంటే అల్లాహ్‌కు సన్నిహితులు, ప్రియులు, ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ (త) అనేక మంది ప్రవక్తల గాధలను వారు ఏవిధంగా తమ జాతి వద్దకు ఏకత్వసందేశాన్ని తీసుకువచ్చారు. జాతి వారు వారి పట్ల ఎలా ప్రవర్తించారు, కొంతమంది ప్రవక్తలను వారిజాతి వారు దేశబహిష్కరణకు గురిచేసారు. కొంత మంది తమ ప్రవక్తలను బంధించారు. కొంతమంది తమ ప్రవక్తలను హత్య చేసారు. కొందరు తమ ప్రవక్తలను హింసించారు. కాని ప్రవక్తలు తమ జాతి వారికి ఏ మాత్రం హాని చేయలేదు. అనే మొదలైన విషయాలు పేర్కొన్నాడు. హూద్ (అ) తన జాతికి ఏకత్వ సందేశం అందజేసారు. అతని జాతి స్వీకరించలేదు పైగా ఇలా అన్నారు.

فَاْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ۝

**సరే, నీవు నిజం చెప్పేవాడివే అయితే, నీవు మమ్మల్ని బెదిరిస్తూ ఉన్న ఆశిక్షను తీసుకురా. (అల్‌ఆరాఫ్ - 70)**

**అప్పుడు అల్లాహ్ ప్రవక్త, కేవలం ఇలా పలికి మౌనం వహించారు :-**

فَانْتَظِرُوْٓا اِنِّیْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝

**సరే, అయితే మీరూ నిరీక్షించండి, మీతో పాటు నేనూ నిరీక్షిస్తాను. (అల్‌ఆరాఫ్ - 71)**

ఇతర ప్రవక్తల పట్ల కూడా ఇదే విధంగా ప్రవర్తించడం జరిగింది. ఇక్కడ మేము అల్లాహ్ ప్రియ ప్రవక్తల్లో ఒకరైన లూత్ (అ) సంఘటనను క్లుప్తంగా వివరించ గోరుతున్నాము. వీరిజాతివారు స్వలింగ సంపర్కానికి గురయ్యారు. దైవదూతలు దైవశిక్ష తీసుకొని అందమైన యువకుల రూపంలో లూత్ (అ) వద్దకు వచ్చారు. తన జాతి చరిత్ర తెలిసిన లూత్ (అ) ఆందోళన చెంది ఈనాడు చాలా కష్టమైన దినం అని అన్నారు. తన జాతిని ఇలా హితబోధచేసారు.

فَاتَّقُوا اللّٰهَ وَلَا تُخْزُوْنِ فِیْ ضَيْفِیْ ؕ اَلَيْسَ مِنْكُمْ رَجُلٌ رَّشِيْدٌ ۝

**కొంచమైన దేవునికి భయపడండి. నా అతిధుల విషయంలో నన్ను అవమానం పాలు చెయ్యకండి. మీలో ఒక్కడైనా మంచి వాడులేడా? (హూద్ - 78)**

జాతిని విన్నవించుకోవడం, బ్రతిమాలడం ఏమాత్రం ప్రభావం చూపలేదు చివరికి నిస్సహాయులై దీనంగా మీకు వివాహం చేసుకోవాలనే ఉంటే నా కుమార్తెలు



ఉన్నారు అని అన్నారు. కాని ఆ నీచజాతి దాన్ని స్వీకరించలేదు. హూద్ (అ) చివరికి విసిగి పోయి ఇలా అన్నారు.

قَالَ لَوْ اَنَّ لِیْ بِكُمْ قُوَّةً اَوْ اٰوِیْٓ اِلٰی رُكْنٍ شَدِيْدٍ ۝

**మీకు గుణపాఠం నేర్పేబలం నాకు ఉంటే ఎంత బాగుండేది! లేదా శరణు పొందటానికి ఏదైనా పటిష్టమైన ఆధారం అయినా ఉంటే ఎంత బాగుండేది. (హూద్ - 80)**

లూత్ (అ) యొక్క ఈ గాధను దృష్టిలో పెట్టుకొని ఆలోచించండి. అంత పెద్ద దైవప్రవక్త నిస్సహాయ స్థితిలో, దీనంగా బ్రతిమాలాడు ఆలోచించ వలసిన విషయం ఏమిటంటే దైవశక్తులు గల వ్యక్తి అతిధుల ముందు ఇలా విలపిస్తాడా? లేదా బలవంతుడు తన కూతుళ్ళను పోకిరీ వెధవలకు ఇచ్చి పెళ్ళి చేయ నిర్ణయిస్తాడా?

ఒక్కసారి ప్రవక్తలనాయకులు చివరి ప్రవక్త అయిన ముహమ్మద్ (స) జీవిత చరిత్రపై దృష్టిసారించండి. ఆయన మస్జిదుల్ హరామ్‌లో నమాజు చదువుతున్నప్పుడు అవిశ్వాసులు సజ్దాస్థితిలో ఆయన వీపుపై ఒంటె ప్రేగులను ఉంచారు. ఫాతిమ (ర) వచ్చి తనతండ్రి వీపుపై నుండి వాటిని తొలగించారు. ఒకసారి ఒక అవిశ్వాసి ఉఖ్బ బిన్ అబీముయీత్ ప్రవక్త (స) మెడలో దుప్పటివేసి బలంగా పీక పిసకనారంభించాడు, వెంటనే అబూబకర్ (ర) వచ్చి ప్రవక్త (స)ను రక్షించారు. తాయిఫ్‌లో విగ్రహారాధకులు ప్రవక్త (స)ను రాళ్ళతో కొట్టి తీవ్రంగా గాయ పరిచారు. ఫలితంగా చెప్పులు రక్తమయం అయిపోయాయి. ప్రవక్త (స) పట్టణానికి వెలుపల ఒక తోటలో విశ్రాంతి తీసుకున్నారు. తాయిఫ నుండి తిరిగి వచ్చిన తర్వాత మక్కా నగరంలో ప్రవేశించడానికి ప్రవక్త (స) కు ఒక అవిశ్వాసి ముత్‌అమ్ బిన్ అదీ శరణు పొందవలసి వచ్చింది. అవిశ్వాసుల హింసలు, దౌర్జన్యాలు భరించలేక రాత్రికి రాత్రి చీకట్లో ప్రవక్త (స) కు తన ఇల్లూ వాకిలీ వదలవలసి వచ్చింది. ఉహుద్ యుద్ధంలో ఒక అవిశ్వాసి ప్రవక్త (స)ను రాళ్ళతో కొట్టాడు. దాని వల్ల ప్రవక్త (స) క్రింద పడిపోయారు. క్రింద పన్ను ఒకటి విరిగిపోయింది. అదే యుద్ధంలో మరో, అవిశ్వాసి ప్రవక్త (స) ముఖంపై కరవాలంతో దాడి చేసాడు. ఫలితంగా తీవ్రంగా గాయపడ్డారు ప్రవక్త (స) అనుచరులు చికిత్స చేసారు ప్రవక్త (స) భార్య అయిన ఆయిషహ్ (ర) పై అపనింద మోపబడింది. నలభై రోజుల వరకు ప్రవక్త (స) తీవ్రఆందోళనకు గురయ్యారు. చివరికి దైవవాణి ద్వారా ఆయిషహ్ (ర) నిరపరాధి అని సమర్ధిస్తూ దైవవాణి అవతరించబడింది. ప్రవక్త (స) 1500 మంది అనుచరులను వెంట బెట్టుకొని మదీనా నుండి ఉమ్‌రహ్ చేయడానికి బయలు దేరారు. అవిశ్వాసులు ప్రవక్త (స)ను మార్గమధ్యలో అడ్డుకున్నారు. ప్రవక్త (స)ను రెండు సార్లు మోసం చేసి దైవసందేశ ప్రచారం పేరుతో ప్రవక్త (స) ప్రియ అనుచరులను తీసుకొని వెళ్ళి (వీరిసంఖ్య 70 నుండి ఎనభై ఉండేది) హత్యచేసారు. దీనివల్ల ప్రవక్త (స) తీవ్ర దుఃఖానికి గురయ్యారు.

ప్రవక్త (స) యొక్క జీవిత చరిత్రలోని సంఘటనలన్నింటినీ పరిశీలిస్తే ఒక వ్యక్తి దైవప్రవక్త అయిఉండి కూడా ఎటువంటి దైవిక శక్తులు లేని సామాన్య, అసహాయ మానవుడిలా దర్శనమిస్తాడు.

ఒకవైపు మహాపురుషుల, పుణ్యాత్ముల నమ్మకాలు వారిపై అంటగట్టిన సంఘటనలు, కథలు ఉంచండి. మరోవైపు ఖుర్ఆన్ బోధనలు, ఖుర్ఆన్‌లో పేర్కొన్న ప్రవక్తల సంఘటనలు, గాథలు బోధనలు ఉంచండి. రెంటినీ పరిశీలించండి. ఖుర్ఆన్ హదీసుల బోధనలు, గాథలు, సంఘటనలు వాస్తవమని, నిజమని మహాపురుషుల, పుణ్యాత్ముల గాథలు, లీలలు, మహాత్యాలు వట్టి కల్పితాలని అసత్యమని తేలిపోతుంది. ఈ రెండు మార్గాల్లోని ఏది ఇష్టమైతే దాన్ని అవలంభించండి అయితే విశ్వాసులకు ఒకే ఒక్క మార్గం ఉంది.

رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُوْلَ فَاكْتُبْنَا مَعَ الشّٰهِدِيْنَ ۝

**ఓ మా ప్రభూ! నీవు అవతరింపజేసిన ఆదేశాన్ని మేము విశ్వసించాము ప్రవక్తను అనుసరించాము మమ్మల్ని సాక్షులుగా పరిగణించు. (ఆలిఇమ్రాన్ - 53)**

**రెండవ సాక్ష్యం పరిశీలన :-** కొంత మంది ప్రజలు మృతులకు, మహాపురుషులకు దేవునివద్ద ఉన్నత స్థానం ఉందని, దేవుని సన్నిధికి చేరటానికి, ఆయన్ను సంతృప్తి పరచటానికి వీరిని మధ్యవర్తులుగా అనుసరించడం తప్పనిసరి అని భావిస్తారు. దానికి ఉదాహరణగా ప్రపంచంలో పై అధికారిని కలవడానికి (కిందివారిని కలవడం, వారి సిఫారసులు పొందడం, వారిని మధ్య వర్తులుగా భావించడం తప్పని సరి అని పేర్కొంటారు. అదేవిధంగా అల్లాహ్ సన్నిధిలో తమ సమస్యలను ప్రవేశపెట్టటానికి వీరి మధ్య వర్తిత్వం తప్పని సరిగా భావిస్తారు. ఒకవేళ ఎవరైనా మధ్య వర్తిత్వం లేకుండా తన సమస్యలను దేవుని ముందు పెడితే ఫలించవని, స్వీకరించబడవని భావిస్తారు. ఖుర్ఆన్‌లో ఇటువంటి భావనల్ని ఇలా పేర్కొనడం జరిగింది.

وَالَّذِيْنَ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ۘ مَا نَعْبُدُهُمْ اِلَّا لِيُقَرِّبُوْنَآ اِلَى اللّٰهِ زُلْفٰى ؕ

**ఆయనను వదలి ఇతరులను సంరక్షకులుగా చేసుకున్నవారు వారు మమ్మల్ని అల్లాహ్ వద్దకు చేరుస్తారని మాత్రమే మేము వారిని ఆరాధిస్తున్నాము అని అంటారు. (అజ్జుమర్ - 3)**

షేఖ్ అబ్దుల్ ఖాదిర్ జిలానీ పై అంటగట్టిన క్రింది వాక్యాలు ఇటువంటి భావనల్నే బహిర్గతం చేస్తున్నాయి. అల్లాహ్‌ను ఎప్పుడు ఏది కొరినా నన్ను మధ్యవర్తిగా ఉంచి అర్థించండి. అది ఫలిస్తుంది. కష్టాలో నన్ను మధ్యవర్తిగా భావించి అల్లాహ్‌ను ప్రార్థిస్తే ఆ ఆపదలు కష్టాలు తొలగిపోతాయి. నన్ను ప్రార్థిస్తే విశాల ఉపాధి లభిస్తుంది. నాద్వారా కోరిన కోరికలన్నీ ఫలిస్తాయి. (షరీఅత్ - తరీఖత్ / 396)



ఫలితంగా షేఖ్ అబ్దుల్ ఖదిర్ జీలానీ అభిమానులు, నమ్మేవారు ఈవిధంగా ప్రార్థిస్తారు. "ఓ అల్లాహ్ ఉభయలోకాల విన్నపాలు ఆలకించేవాడా అబ్దుల్ ఖాదిర్ జీలానీ మధ్యవర్తిత్వం ద్వారా నాకోరిక తీర్చు, అహ్మద్ రజాఖాన్ ఇలా అంటున్నారు. అవ్‌లియాలను సహాయం కోరటం, వారిని మొరపెట్టుకోవటం, వారిని మధ్య వర్తులుగా భావించటం ధర్మసమ్మతం, అభిలషనీయం, దీన్ని కేవలం ధిక్కారి మరియు దుర్మార్గుడే తిరస్కరిస్తాడు. (బురేల్వియత్ / 110)

మధ్యవర్తిత్వం గురించి జునైద్ బాగ్దాదీ సంఘటన కూడా పేర్కొన దగ్గది. ఒకసారి జునైద్ బగ్దాదీ యాఅల్లాహ్ యాఅల్లాహ్ అంటూ నదిని దాటారు. అయితే తన భక్తునికి మాత్రం యాజునైద్ యాజునైద్ అని పలకమని ఉపదేశించారు. షైతాన్ అతన్ని నేను యాఅల్లాహ్ అని ఎందుకు పలక కూడదు అనే చెడుభావనకు గురిచేసాడు. అతను యా అల్లాహ్ అనగానే మునిగిపోసాగాడు. వెంటనే యా జునైద్ అని పిలిచాడు, దానికి జునైద్ యాజునైద్ తర్వాత గురువుగారూ ఇలా ఎందుకు అయింది అని విన్నవించుకున్నాడు. దానికి ఆయన ఒరే వెర్రివాడా! ఇంకా నువ్వు జునైత్ దాకా చేరనే లేదు అల్లాహ్ వరకు చేరడానికి ఆరాటపడుతున్నావు. అని అన్నాడు. (షరీఅత్ తరీఖత్ / 328)

అల్లాహ్ సన్నిధికి చేరటానికి మృతులను, మహాపురుషులను మధ్య వర్తులుగా భావించడం అనే ఈ నమ్మకం తప్పా ఒప్పా? అనేది తెలుసుకోవాలంటే ఖుర్ఆన్, హదీసుల్ని పరికించాలి. ధర్మన్యాయస్థానం దీన్ని గురించి ఏటువంటి తీర్పు ఇస్తుందో చూడాలి. దీన్ని గురించి ఖుర్ఆన్ వాక్యాలు పరిశీలిద్దాం.

وَقَالَ رَبُّكُمُ ادْعُوْنِيْٓ اَسْتَجِبْ لَكُمْ ؕ

నీ ప్రభువు ఇలా ఆదేశిస్తున్నాడు. నన్ను ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను స్వీకరిస్తాను. (అల్‌మూమిన్ - 60)

وَاِذَا سَاَلَكَ عِبَادِيْ عَنِّيْ فَاِنِّيْ قَرِيْبٌ ؕ اُجِيْبُ دَعْوَةَ الدَّاعِ اِذَا دَعَانِ

**నా దాసులు నన్ను గురించి నిన్ను అడిగితే నేను వారికి అత్యంత సమీపంలోనే, ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినపుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం పలుకుతాను" అని పలుకు. (అల్‌బఖరహ్ - 186)**

اِنَّ رَبِّيْ قَرِيْبٌ مُّجِيْبٌ ۝

**నిస్సందేహంగా నా ప్రభువు అతి దగ్గరలో ఉండేవాడూను, సమాధానం ఇచ్చేవాడూను (హూద్ - 61)**

పైవాక్యాల ద్వారా ఈ క్రింది విషయాలు తెలియ పరచబడ్డాయి. అల్లాహ్ (త) అందరినీ అంటే పుణ్యాత్ములను, పాపాత్ములను, దైవభీతిపరులను, జ్ఞానులను, అజ్ఞానులను, పండితులను, భక్తులను, ధనవంతులను, పేదవాళ్ళను, పురుషులను, స్త్రీలను అందరిని మీరు నేరుగా నన్నే ప్రార్థించండి, మీ అపదలను కష్టాలను కోరికలను నన్నే మొరపెట్టుకోండి. నన్నే అర్థించండి అని ఆదేశిస్తున్నాడు.

అల్లాహ్ (త) తన దాసులకు అతి సమీపంగా ఉన్నాడు కుక (తన జ్ఞానంశక్తులతో) ప్రతి వ్యక్తి తన విన్నపాలను కష్టాలను, దుఃఖాలను గురించి అల్లాహ్‌కే మొరపెట్టుకోవాలి, చీకటిలో వెలుగులో, ఇంట్లో బయట, ఒంటరిగా, ప్రజల ముందు అడవుల్లో, ఎడారుల్లో, సముద్రాల్లో, ఎప్పుడు కోరితే అప్పుడు అల్లాహ్‌నే పిలవాలి. ఆయన్నే స్మరించాలి. ఆయన్నే గుర్తు చేసుకోవాలి. ఎందుకంటే ఆయనే అన్నిటికంటే అతి దగ్గరగా ఉన్నాడు.

అల్లాహ్ (త) తన దాసుల విన్నపాలను, కష్టాలను, దుఃఖాలను వినడానికి మధ్య వర్తిత్వాన్ని ఎంత మాత్రం అంగీకరించడు. ఎందుకంటే చక్రవర్తి ప్రజల ఫిర్యాదులను తాను స్వయంగా వింటాడు వారికోసం తన సభను ఎల్లప్పుడు తెరచి ఉంచుతాడు. కోరికలు, పిర్యాదులు ఆయనే పరిష్కరిస్తాడు. ఆయన్ను విన్నవించుకోడానికి ఇతరులను మధ్యవర్తులుగా భావించడం అజ్ఞానం కాకపోతే మరేమిటి?

ప్రవక్త (స) ద్వారా అనేక దుఆలు ఉల్లేఖించబడ్డాయి. వీటిలో ఏఒక్క హాదీసు కూడా మధ్యవర్తిత్వాన్ని సమర్థించేదిగా లేదు, అల్లాహ్ (త) ప్రవక్తల మధ్యవర్తిత్వాన్ని గానీ, పుణ్యాత్ముల మధ్యవర్తిత్వాన్ని గానీ ఎంత మాత్రం సహించడు. అదేవిధంగా ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త (స) మరణానంతరం తమ ప్రార్థనల్లో, విన్నపాల్లో ప్రవక్త (స) ను మధ్యవర్తిగా చేర్చడం ఎంత మాత్రం జరగలేదు. మధ్యవర్తిత్వానికి ప్రవక్త (స)కు మించిన వ్యక్తి ఈ ప్రపంచంలోనే లేడు. అయితే మధ్యవర్తిగా వ్యవహరించడానికి ప్రవక్త (స)కు ఎంత మాత్రం అధికారం లేదు. మరి ఇతరులెలా మధ్యవర్తులుగా వ్యవహరిస్తున్నారు? వీరికీ అధికారం ఎవరిచ్చారు.?

అల్లాహ్ (త) సాన్నిధ్యాన్ని పొందటానికి, మధ్యవర్తులుగా నిలబెట్టడానికి ప్రాపంచిక ఉాహరణలు ఇవ్వబడుతుంటాయి, వీటిలో ఎంత వాస్తవం ఉంో రండి పరిశీలిాం. ప్రపంచంలో ఒక అధికారిని కలవడానికి మ్యవర్తి అవసరం ఈ క్రింది కారణాల వల్ల కలుగుతుంది.

1. అధికారుల కార్యాలయ ్వారం వ్ద ఎల్లప్పుడూ సేవకులు కూర్చుంటారు. వీరు అంరినీ లోపలికి రానివ్వరు. అధికారి స్నేహితులైనా, సన్నిహితులైనా లోపలికి వెళ్ళలనుకుంటే ఎటువంటి ఆటంకమూ కలుగు. అటువంటప్పుడు మ్యవర్తి అవసరం ఏర్పడుతుంది.



2. సంబంధిత అధికారికి వ్యక్తి పరిస్థితి, సమస్య, తెలియక పోవటంవల్ల కూడా మ్యవర్తిత్వ అవసరం ఏర్పడుతుంది. ఎంుకంటే అధికారికి సమస్య ఏమిటో స్పష్టంగా తెలియపరచడం తప్పనిసరి.

3. ఒకవేళ పైఅధికారి దుర్మార్గుడు, నిర్దయ, కఠినుడు, కోపిష్టి అయితే అప్పుడు మధ్యవర్తిత్వం, సిఫారసు అవసరం ఏర్పడుతుంది. వీటివల్ల అధికారి అతనికి అన్యాయం తలపెట్టడు.

4. ఒకవేళ అధికారి అధర్మకార్యాలకు పాల్పడేవాడయితే లంచం ఇచ్చి లేదా దగ్గరిబంధువుల ద్వారా ఒత్తిడికి గురిచేసి ప్రయత్నించే సందర్భంవస్తే అప్పుడు కూడా మధ్య వర్తిత్వం, సిఫారసు అవసరం ఏర్పడుతుంది.

ఈ ప్రాపంచిక వివిధ సందర్భాల్లో మధ్యవర్తిత్వం, సిఫారసుల అవసరం తప్పకుండా ఏర్పడుతుంది. వీటన్నిటినీ దృష్టిలో ఉంచి ఆలోచించండి. అల్లాహ్ వద్ద ద్వారపాలకులు ఉన్నారా? ఒక సామాన్య వక్తి అల్లాహ్‌ను తన విన్నపాన్ని సమర్పించాలంటే ఆటంకం కలుగుతుందా? అల్లాహ్ సన్నిహితులకే ఈ సౌకర్యం ఉందా? నిజంగా అల్లాహ్ ప్రాపంచిక అధికారుల్లా ప్రజలకష్టాలు, దుఃఖాలు, బాధలు, సమస్యలు ఎరుగడా? వీటిని తెలుసుకోవడానికి అల్లాహ్‌కు మధ్యవర్తుల, సిఫారసుల సహాయం అవసరమా? అల్లాహ్ పట్ల మన విశ్వాసం ఇంతేనా? ప్రాపంచిక న్యాయస్థానాల్లా ఆయన సన్నిధిలో లంచం, మధ్యవర్తిత్వం, సిఫారసులు, వత్తిడి మొదలైనవి సాధ్యమా? ఒక వేళ ఈ ప్రశ్నలకు జవాబు అవునని అంటే అల్లాహ్ గుణాలను రహ్మాన్, రహీమ్, కరీమ్, రఊఫ్, వదూద్, సమీ, బసీర్, అలీమ్, ఖదీర్, ఖబీర్, ముఖీత్ మొదలైన గుణాలను తిరస్కరించండి ఈ ప్రపంచంలో దుర్మార్గుల రాజ్యం ఏలుతుందని భావించండి. అల్లాహ్ క్షమించుగాక! అల్లాహ్ వద్దకూడా ఇలాంటి రాజ్యం ఏలుతుందన్న మాట, ఒకవేళ కాదు అని అంటే మరి ఈ మధ్యవర్తుల, సిఫారసుల అవసరం ఎందుకు?

(తౌహీద్‌కె అన్వా: ఇఖ్‌బాల్ కీలానీ)

అల్లాహ్ గుణాలను అంగీకరించిన అవిశ్వాసులను వాటి విధులను కూడా స్వీకరించాలని ఖుర్‌ఆన్ ఆదేశించింది మీరు భూమ్యాకాశాల సృష్టికర్త, యజమాని అల్లాహ్‌యే అని అంగీకరిస్తున్నప్పుడు పాలకుడు కూడా అల్లాహ్‌యే అని గుర్తించాలి. అని సూరే ఆరాఫ్‌లో ఉపదేశించడం జరిగింది. إِنَّ رَبَّكُمُ اللَّهُ الَّذِي خَلَقَ السَّمَٰوٰتِ وَالْأَرْضَ

فِي سِتَّةِ أَيَّامٍ ثُمَّ اسْتَوَىٰ عَلَى الْعَرْشِ يُغْشِي اللَّيْلَ النَّهَارَ يَطْلُبُهُ حَثِيثًا

وَالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُومَ مُسَخَّرَٰتٍ بِأَمْرِهِ ۗ أَلَا لَهُ الْخَلْقُ وَالْأَمْرُ ۗ

تَبَارَكَ اللَّهُ رَبُّ الْعَٰلَمِينَ (٥٤)

వాస్తవంగా మీ ప్రభువు అల్లాహ్‌యే ఆయన ఆకాశాలనూ భూమినీ ఆరుదినాలలో సృష్టించాడు. తరువాత తన రాజ్య పీఠాన్ని అలంకరించాడు. రాత్రిని పగటిపై కప్పివేస్తాడు ఆతరువాత పగలు రాత్రి వెంటపరుగు తీస్తూ ఉంటుంది. ఇంకా ఆయన సూర్యున్ని, చంద్రున్ని, నక్షత్రాలను సృష్టించాడు అన్నీ ఆయనకు కట్టుబడి ఉన్నాయి. తెలుసుకోండి సృష్టి ఆయనదే. దాని పై ఆధిపత్యమూ ఆయనదే అల్లాహ్ అనంతమైన శుభాలు కలవాడు, సకల లోకాలకు ప్రభువు ఆయనే. (అల్‌ఆరాఫ్ - 54)

అంటే ప్రజలారా! భూమ్యాకాశాల సృష్టికర్త అల్లాహ్‌యే అని భావిస్తున్న మీరు ఆయన్నే పాలకుడుగా చక్రవర్తిగా భావించండి. అల్లాహ్‌ను భూమ్యాకాశాల సృష్టికర్తగా భావిస్తూ మరొకర్ని భూమ్యాకాశాలకు చక్రవర్తిగా, యజమానిగా, సర్వాధికారిగా భావించడం ఎంత మాత్రం న్యాయంకాదు ఇది సాటి కల్పించటం తిరస్కారం అవుతుంది.

చాలామంది పరిస్థితి ఎలా ఉందంటే ప్రపంచానికి సృష్టికర్తగా మాత్రం అల్లాహ్‌ను భావిస్తూ, నడుపుతున్నది మాత్రం అవ్‌లియాలు అని, వీరే సర్వాధికారులని, వీరే ప్రజలకు సహాయం చేస్తారని, కోరికలను తీరుస్తారని భావిస్తారు.

**విశ్వసృష్టికర్త మాత్రమే సర్వజ్ఞాని :-**

అదేవిధంగా సృష్టించిన వాడే సర్వజ్ఞాని కూడా అయిఉండాలి. మీరు భావిస్తున్నట్లు భూమ్యాకాశాల సృష్టికర్త విశ్వజ్ఞానం కూడా కలిగి ఉండాలి. అంటే ఎవరికి ఏ అవసరం ఉంది? ఎవరికి ఏ కష్టం ఉంది అనే విషయం కూడా తెలిసి ఉండాలి. అల్లాహ్ (త) మానవుడ్ని సృష్టించి వదలి వేయలేదు. అతని అవసరం ఏమిటో తెలియక పోవడానికి, ఫలానా వ్యక్తికి అవసరం ఉందని, ఫలానా వ్యక్తికి నష్టంకలిగిందని, ఫలానావ్యక్తికి మందు అవసరం ఉందని ఫలానా వ్యక్తికి సంతానం అవసరం ఉందని అవ్‌లియాలతో చెప్పుకోవటానికి.

وَ اَسِرُّوْا قَوْلَكُمْ اَوِاجْهَرُوْا بِهٖ ۭ اِنَّهٗ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝

మీరు రహస్యంగా మాట్లాడినా లేక బిగ్గరగా మాట్లాడినా (అల్లాహ్‌కు సమానమే) ఆయనకు హృదయాలస్థితి సైతం తెలుసు పుట్టించిన వాడికే తెలియకుండా ఉంటుందా? వాస్తవం ఏమిటంటే ఆయన సూక్ష్మ గ్రాహి మరియు సర్వం తెలిసిన వాడూను. (అల్‌ముల్క్ - 13 )

అంటే హృదయాల్లో దాగి ఉన్న రహస్యాలు సైతం ఆయనకు తెలుసు. అటువంటప్పుడు మీ మాటలెలా తెలియకుండా ఉంటాయి. మెదడులో మెలిగే ఆలోచనలు, అభిప్రాయాలు మొదలైనవన్నీ ఆయనకు తెలుసు. అందరి సృష్టికర్త అల్లాహ్‌యే అయినప్పుడు తన సృష్టితాల గురించి తెలియకుండా ఉంటుందా? లతీఫ్ అంటే మెదడులో మెదిలే రహస్యాలు, అలోచనలు, అభిప్రాయాలు కూడా తెలుసుకునేవాడు.

**సృష్టికర్తనే ఆరాధించాలి :-** అల్లాహ్‌యే వారిని సృష్టించాడని అవిశ్వాసులు విశ్వసించేవారు. మానవున్ని అల్లాహ్‌యే సృష్టించినపుడు, అల్లాహ్‌నే ఆరాధించడం మానవుని ప్రధాన బాధ్యత. అల్లాహ్‌ను వదలి విగ్రహాలను, సమాధులను పూజించడం, ఆరాధించడం, షిర్క్ మహాపరాధం అవుతుంది.

يٰۤاَيُّهَا النَّاسُ اعْبُدُوْا رَبَّكُمُ الَّذِىْ خَلَقَكُمْ وَالَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ۝

**ఓ మానవులారా! మిమ్మల్నీ, మీ పూర్వీకులను సృష్టించిన మీ ప్రభువునే ఆరాధించండి. మీరు దైవ భీతి పరులు కావటానికి. (అల్‌బఖరహ్ - 21)**

మనం అల్లాహ్‌నే ఆరాధిస్తున్నాం అదేవిధంగా ఆయన ఆజ్ఞాపాలనే చేయాలి. ఆయినకే విధేయులై ఉండాలి.

هُوَ الْحَىُّ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ فَادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ؕ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۝

**ఆయినే సజీవుడు ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు ఎవ్వడూ లేడు, ఆయన్నే వేడుకోండి. ధర్మాన్ని కేవలం ఆయినకే అంకితం చేస్తూ, సకల గొప్పతనాలూ సర్వలోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కే చెందుతాయి. (అల్‌ముామిన్ - 65)**

**అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు పరిపూర్ణుడూను :-** విగ్రహారాధకులు అల్లాహ్‌ను సర్వశక్తి సంపన్నుడని భావిస్తున్నప్పుడు ఆయన అధికారంలో, ఆయన రాజరికంలో ఇతరులు భాగస్వాములు ఎలా కాగలరు? అంటే అల్లాహ్ ప్రభుత్వంలో వలీలను, మృతులను, భాగస్వాములుగా చేర్చటం మరోవిధంగా అల్లాహ్ సర్వశక్తి సంపన్నుడు కాడని, పరిపూర్ణుడు కాడని భావించడమన్నమాట అందువల్లే ఆయనకు ఇతరుల అవసరం ఏర్పడింది. అల్లాహ్ బలహీనుడు, అందువల్లే ఆయన తన ప్రభుత్వంలో ఇతరులను చేర్చుకున్నాడు. అల్లాహ్ ఒంటరిగా పరిపాలించలేడు, అందువల్లే ఇతరుల సహాయం కోరుతున్నాడు. ఇతరులను ఎవరినైనా అల్లాహ్ ప్రభుత్వంలో భాగస్వాములుగా చేర్చటం అల్లాహ్ పరిపూర్ణతకు, పౌరుషానికి విరుద్ధం, భూమ్యాకాశాల సంరక్షణ భారంగా భావించిన వాడే ఇతరుల భాగస్వామ్యాన్ని అంగీకరించగలడు. లేదా కొద్దిగైనా పౌరషం లేనివాడే ఇతరుల ప్రమేయాన్ని భరించగలడు. వాస్తవం ఏమిటంటే దైవత్వం సర్వలోపాలకు అతీతంగా ఉంది. అల్లాహ్ (త) అరబ్బులకు అనేక చోట్ల అల్లాహ్ (త) సర్వశక్తి సంపన్నుడని, పరిపూర్ణుడని ఆయనకు ఎవరూ భాగస్వాములు లేరని సూచించాడు.

**సంతానం దైవత్వానికి వ్యతిరేకం :-** ఎందుకంటే అల్లాహ్ (దైవం), అంటే ఆయనకు సరిసమానులు ఎవరూ లేరు, అతనితో తలపడ్డానికి ఎవరూ లేరు అని అర్ధం. ఒకవేళ మనం

ఈసా (అ) ను దైవకుమారుడుగా భావిస్తే ఈసా (అ) అల్లాహ్‌కు సమానులు అనే అర్థం వస్తుంది ఇది మహాపరాధం, ఎందుకంటే దైవానికి సమానులు ఎవరూ లేరు. ఒకవేళ మనం ఈసా (అ)ను దైవకుమారులుగా భావిస్తే, అల్లాహ్‌కు సంతానం అవసరం ఉందని అర్థం, ఇలా ఆలోచించడం కూడా మహాపరాధం ఎందుకంటే అల్లాహ్ (త) ఎటువంటి అక్కరలు లేనివాడు.

وَقَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ بَلْ لَّهٗ مَا فِي السَّمٰوٰتِ وَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ
قٰنِتُوْنَ ۝ بَدِيْعُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِذَا قَضٰٓى اَمْرًا فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ۝

అల్లాహ్ ఒకరిని తన కుమారునిగా చేసుకున్నాడు అని వారంటారు. అయితే ఆయన ఇటువంటి విషయాలకు అతీతుడు పవిత్రుడూను. వాస్తవం ఏమిటంటే భూమ్యాకాశాల్లో ఉన్నవన్నీ ఆయనవే. అవన్ని ఆయన పట్ల విధేయులై ఉన్నవే. ఆయన భూమ్యాకాశాలకూ సృష్టికర్త తాను ఒక నిర్ణయానికి వచ్చినపుడు, ఆయన దానిని కేవలం అయిపో అని అనగానే అది అయిపోతుంది. (అల్‌బఖరహ్ - 116, 117)

ఈ వాక్యంలో సుబ్‌హానహూ అనే పదం వచ్చింది. అంటే దైవానికి సంతాన వంతుడుగా భావించడం దైవత్వానికే వ్యతిరేకం. దైవం అంటే సంతానం అక్కరలేనివాడు. ఇతరులెవ్వరూ ఆయనకు సరిసమానులు కానివాడు.

అల్లాహ్‌యే విశ్వసృష్టికర్తపాలకూడూను లాభనష్టాలు కూడా ఆయన చేతుల్లోనే ఉన్నాయి :- అల్లాహ్‌యే ఈ విశ్వానికి సృష్టికర్త అని పాలకుడని, భావిస్తున్నపుడు లాభనష్టాలు కూడా ఆయన చేతుల్లోనే ఉన్నాయని, అవ్‌లియాల చేతుల్లో రవ్వంత అధికారం కూడా లేదని, వీరు ఎవరికీ ఎటువంటి లాభంగానీ నష్టంగనీ కలుగజేయ లేరని భావించాలి. అటువంటప్పుడు వారి సమాధుల వద్దకు వెళ్ళటం వల్ల, వారిని సహాయం చేయమని అర్థించటం వల్ల ఏంలాభం? ఎందుకంటే వారి చేతిలో ఏ మాత్రం అధికారము లేదు, సమాధులను సందర్శిస్తే చావును గుర్తుకు తెచ్చుకోండి.

قُلْ اَغَيْرَ اللّٰهِ اَتَّخِذُ وَلِيًّا فَاطِرِ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَهُوَ يُطْعِمُ وَلَا يُطْعَمُ قُلْ اِنِّيْٓ
اُمِرْتُ اَنْ اَكُوْنَ اَوَّلَ مَنْ اَسْلَمَ وَلَا تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ۝ قُلْ اِنِّيْٓ اَخَافُ
اِنْ عَصَيْتُ رَبِّيْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ۝ مَنْ يُّصْرَفْ عَنْهُ يَوْمَئِذٍ فَقَدْ رَحِمَهٗ وَذٰلِكَ
الْفَوْزُ الْمُبِيْنُ ۝ وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ وَاِنْ يَّمْسَسْكَ بِخَيْرٍ
فَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ وَهُوَ الْقَاهِرُ فَوْقَ عِبَادِهٖ وَهُوَ الْحَكِيْمُ الْخَبِيْرُ ۝



ఇలా పలుకు భూమ్యాకాశాల సృష్టికర్త, ఉపాధి ప్రదాత, ఉపాధిగ్రహీతకాని అల్లాహ్‌ను కాదని, నేను మరొకర్ని నా సంరక్షకులుగా చేసుకోవాలా? ఇలా పలుకు "అందరికంటే ముందు నేను ఆయనకు విధేయున్ని కావాలని నన్ను ఆదేశించటం జరిగింది. అదే విధంగా నీవు మాత్రం విగ్రహారాధకుల్లో కలిసి పోవద్దు. ఇంకా ఇలా పలుకు నేను ఒక వేళ నా ప్రభువు ఆజ్ఞలను ఉల్లంఘిస్తే, ఒక మహాదీనపు శిక్షను అనుభవించవలసి వస్తుందని నేను భయపడుతున్నాను. ఆరోజున శిక్ష నుండి తప్పించుకున్న వాడిని అల్లాహ్ నిజంగా కరుణించినట్లే అదే స్పష్టమైన సాఫల్యం, అల్లాహ్ గనుక మీకు ఏదైనా నష్టం కలిగిస్తే, ఆయన తప్ప ఆనష్టాన్నుండి మిమ్మల్ని రక్షించగలిగే వారెవరూ లేరు, ఆయన మీకు ఏదైనా మేలు చేకూర్చదలిస్తే ఆయనకు అన్నింటి పైనా అధికారం ఉంది. ఆయన తన దాసులపై పరిపూర్ణ అధికారాలు కలిగి ఉన్నాడు. ఇంకా అత్యంత వివేకవంతుడు అన్ని తెలిసిన వాడును. (అల్‌అన్‌ఆమ్ - 14 - 18)

అల్లాహ్ పరిపూర్ణ శక్తి యుక్తులు గలవాడు :- అవిశ్వాసులందరూ అల్లాహ్ సర్వశక్తివంతుడుగా, పరిపూర్ణ శక్తి యుక్తులు గలవాడుగా భావిస్తారు. అటువంటప్పుడు ఆయనకు సాటికల్పించడం, ఆయనకు సహాయకులను కల్పించడం, మహాపరాధం అల్లాహ్ గురించి ఆయనకు భాగస్వాములు ఉన్నారని భావిస్తే అల్లాహ్ సర్వశక్తి వంతుడు కాదని, బలహీనుడని అర్థం. ఒకవేళ అల్లాహ్ బలహీనుడే అయితే, ఆయనకు భాగస్వాములను కల్పించడం సమంజసమైనదే అయితే మరణించినవారు, మృతులు భాగస్వాములు ఎలాకాగలరు? ఎందుకంటే అల్లాహ్ నిత్యసజీవుడు. ఆయన భాగస్వాములు మృతులు, బలహీనులు.

يٰٓاَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ فَاسْتَمِعُوْا لَهٗ اِنَّ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَنْ
يَّخْلُقُوْا ذُبَابًا وَّلَوِ اجْتَمَعُوْا لَهٗ وَاِنْ يَّسْلُبْهُمُ الذُّبَابُ شَيْـًٔا لَّا
يَسْتَنْقِذُوْهُ مِنْهُ ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوْبُ ۝
مَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖ اِنَّ اللّٰهَ لَقَوِيٌّ عَزِيْزٌ ۝

ఓ మానవులారా! ఒక ఉపమానం ఇవ్వబడింది. దాన్ని శ్రద్ధగా వినండి. అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న దేవుళ్ళు అందరూ కలిసి కూడా ఒక్క ఈగను సృష్టించదలచినా. సృష్టించలేరు. అంతేకాదు ఒకవేళ ఈగ వారి నుండి ఏదైనా వస్తువును లాక్కు పోయినా దాన్ని వారు విడిపించుకురానూలేరు. సహాయాన్ని అర్థించే వారూ, అర్థించబడే వారూ ఇద్దరూ బలహీనులే, అల్లాహ్‌ను గుర్తించవలసిందిగా గుర్తించలేదు. వాస్తవం ఏమిటంటే అల్లాహ్ సర్వశక్తివంతుడు, గౌరవనీయుడూను. (హజ్ - 73, 74)

విగ్రహాలు అల్లాహ్ వద్ద సిఫారసు చేస్తే అల్లాహ్ వారి సిఫారసు స్వీకరిస్తాడని, వారు శిక్ష నుండి రక్షించబడతారని, విగ్రహారాధకులు భావించేవారు. ఇటువంటి సిఫారసు భావం మహాపరాధం అల్లాహ్ గొప్ప ఔన్నత్యం గలవాడు. సర్వశక్తిమంతుడు. ఆయన ఎవరికీ భయపడడు. అవ్లియాలు, వలీలు అందరూ ఆయన దాసులు, బలహీనులు, అల్లాహ్ ఈ విశ్వాన్ని ఎటువంటి ఉద్దేశ్యం లేకుండా సృష్టించలేదు. ఈలోకంలో మానవుడు తాను కోరింది చేయగలడని, అడిగేవాడు ఎవడూ లేడని, కర్మలను విచారించటం జరగదని భావించరాదు. ఈ విశ్వాన్ని అల్లాహ్ (త) సత్యంగా ఒక ముఖ్య ఉద్దేశంతో సృష్టించాడు. అంటే ఈ ప్రపంచంలో మానవుడు కర్మలు చేస్తాడు. పరలోకంలో దాని ప్రతి ఫలాన్ని పొందుతాడు. పాపకర్యాలు చేస్తే నరకానికి పోతాడు. సత్కార్యాలు చేస్తే స్వర్గం లోనికి ప్రవేశిస్తాడు. ఈ భావంతో సిఫారసు అర్థరహిత భావనకు జతకుదరదు. అంటే మీరు పాపాలు ఎన్నెయినా చేయండి ఎవరో ఒకరి సిఫారసు ద్వారా సాఫల్యం సిద్ధిస్తుందని సత్కార్యాలు లేకుండానే స్వర్గప్రవేశం లభిస్తుందని భావించడం శుద్ధతప్పు. ఒకవేళ సిఫారసువల్ల నేరస్తులు తప్పించుకుంటే అల్లాహ్ పాలనలో న్యాయం, ధర్మం లేదనే అనుమానం వస్తుంది.

అల్లాహ్ ఆదేశం :-

اَفَنَجْعَلُ الْمُسْلِمِيْنَ كَالْمُجْرِمِيْنَ ۞ مَا لَكُمْ كَيْفَ تَحْكُمُوْنَ ۞ اَمْ لَكُمْ كِتٰبٌ فِيْهِ
تَدْرُسُوْنَ ۞ اِنَّ لَكُمْ فِيْهِ لَمَا تَخَيَّرُوْنَ ۞ اَمْ لَكُمْ اَيْمَانٌ عَلَيْنَا بَالِغَةٌ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ
اِنَّ لَكُمْ لَمَا تَحْكُمُوْنَ ۞ سَلْهُمْ اَيُّهُمْ بِذٰلِكَ زَعِيْمٌ ۞ اَمْ لَهُمْ شُرَكَآءُ
فَلْيَاْتُوْا بِشُرَكَآئِهِمْ اِنْ كَانُوْا صٰدِقِيْنَ ۞

మేము ముస్లిములను నేరస్తుల్లా చేస్తామా! మీకు ఏమయింది, ఎలాంటి నిర్ణయాలు చేస్తున్నారు. అక్కడ మీకు మీరు మీకోసం కోరుకునేది తప్పకుండా లభిస్తుందని వ్రాసిపెట్టి ఉన్న గ్రంథం ఏదైనా ఉందా మీరు చదవటానికి! మీరు నిర్ణయించుకున్నదే మీకు లభిస్తుందనటానికి ఆధారంగా ప్రళయదినం వరకూ మీరు మాతో చేసుకున్న ఒప్పందం ఏదైనా ఉందా? మీలో ఎవరు దీనికి బాధ్యులుగా ఉంటారు? అని వారిని అడగండి లేక వారు నిలబెట్టిన భాగస్వాములెవరైనా ఉన్నారా? అటువంటప్పుడు తాము నిలబెట్టిన భాగస్వాములను తీసుకురావాలి వారే గనక సత్యవంతులే అయితే. (అల్‌ఖలమ్ - 35 - 41)

అవిశ్వాస సిఫారసు భావం అల్లాహ్ న్యాయానికి ధర్మానికి విరుద్ధంగా ఉంది. ఎందుకంటే ఒక దుర్మార్గుడు లేదా ఒక హంతకుడు ఒక విగ్రహం లేదా ఒక వలీ యొక్క



సిఫారసు ద్వారా నరకశిక్ష నుండి తప్పించు కుంటే మరి అల్లాహ్ న్యాయం ధర్మం ఎక్కడున్నట్లు? ఎందుకంటే అవిశ్వాస సిఫారసు విశ్వాసం అల్లాహ్ (త) సర్వ జ్ఞాని, సూక్ష్మజ్ఞాని కాదని నిరూపిస్తుంది. అంటే అల్లాహ్‌కు దాసునిగురించి ఏమీ తెలియదు. ఒకవేళ ఎవరైనా ఫలానావ్యక్తి మంచి వాడు అతన్ని క్షమించు అని సిఫారసు చేస్తే అల్లాహ్ (త) అతన్ని క్షమిస్తాడు అతడు ఎంత పాపాత్ముడైనాసరే వారి సిఫారసును ఎంత మాత్రం తిరస్కరించలేడు. ఎందుకంటే వాళ్ళు అసంతృప్తి చెందితే నాఅధికారం ఎలా చెల్లుతుందని భయపడతాడు. ఇవన్నీ మూఢ విశ్వాసాలే.

وَلَهٗ مَا فِي السَّمٰوٰتِ وَ الْاَرْضِ وَلَهُ الدِّيْنُ وَاصِبًا ۚ اَفَغَيْرَ اللّٰهِ تَتَّقُوْنَ ۞ وَمَا بِكُمْ مِّنْ نِّعْمَةٍ
فَمِنَ اللّٰهِ ثُمَّ اِذَا مَسَّكُمُ الضُّرُّ فَاِلَيْهِ تَجْـَٔرُوْنَ ۞

భూమ్యాకాశాలలో ఉన్నదంతా ఆయనదే. కేవలం ఆయన ధర్మం మాత్రమే అనుసరించబడుతుంది. అటువంటప్పుడు మీరు అల్లాహ్‌ను కాదని ఇతరులకు భయపడతారా? మీకు లభించిన అనుగ్రహం ఏదైనా అది అల్లాహ్ తరపు నుండే లభించింది. మీకేదైనా కష్టకాలం దాపురించినపుడు మీరు మీ మొరలతో ఆయన వైపునకే పరిగెడతారు. (అన్నహ్ల్ - 52,53)

అల్లాహ్ (త) మనల్ని సృష్టించాడు మన అవసరాలకు తగిన సౌకర్యాలన్నీ కల్పించాడు. అందువల్ల అందరికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమించాలి. అల్లాహ్‌ను వదలి ఇతరులను ప్రేమించడం మహాపరాధం, మహాపాపం.

وَمِنَ النَّاسِ مَنْ يَّتَّخِذُ مِنْ
دُوْنِ اللّٰهِ اَنْدَادًا يُّحِبُّوْنَهُمْ كَحُبِّ اللّٰهِ ۗ وَالَّذِيْنَ
اٰمَنُوْٓا اَشَدُّ حُبًّا لِّلّٰهِ ۗ وَلَوْ يَرَى الَّذِيْنَ ظَلَمُوْٓا اِذْ يَرَوْنَ
الْعَذَابَ ۙ اَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا ۙ وَّاَنَّ اللّٰهَ شَدِيْدُ الْعَذَابِ ۞

కొందరు అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా భావిస్తారు. వారు అల్లాహ్ పట్ల కలిగి ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమిస్తారు. అయితే విశ్వాసులు మాత్రం అందరికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు. సర్వశక్తులు, సర్వాధికారాలూ అల్లాహ్ గుప్పెట్లోనే ఉన్నాయని, శిక్షించటంలో కూడా ఆయన చాలా కఠినుడని ఈ దుర్మార్గులకు ఘోరశిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు ఇప్పుడే బోధపడితే ఎంతబాగుండు? (అల్‌బఖరహ్ - 165)

విశ్వయజమాని, లాభనష్టాలు చేకూర్చేవాడు అల్లాహ్ అయినపుడు కేవలం అల్లాహ్‌కే భయపడాలి. ఇతరులకు కాదు :- اَفَاَمِنَ الَّذِيْنَ مَكَرُوا السَّيِّاٰتِ اَنْ يَّخْسِفَ اللّٰهُ

بِهِمُ الْاَرْضَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا

يَشْعُرُوْنَ ۝ اَوْ يَاْخُذَهُمْ فِىْ تَقَلُّبِهِمْ فَمَا هُمْ

بِمُعْجِزِيْنَ ۝ اَوْ يَاْخُذَهُمْ عَلٰى تَخَوُّفٍ ؕ فَاِنَّ رَبَّكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ۝

అత్యంత దుష్ట పన్నాగాలను పన్నుతున్న వారిని అల్లాహ్ భూమిలో దిగ బడిపోయేలా చేస్తాడనీ, లేదా వారికి అనుమానం కూడా కలుగని దిక్కు నుండి వారిపైకి శిక్షను తీసుకువస్తాడనీ, లేదా వారు తిరుగాడుతూ ఉన్నప్పుడు అకస్మాత్తుగా పట్టుకుంటాడనీ, లేదా రాబోయే ఆపదను గురించి భయపడి దాని నుండి తప్పించుకోవటానికి వారు జాగ్రత పడుతున్న స్థితిలో వారిని పట్టుకుంటాడనీ, వారికి ఏమాత్రం భయం లేకుండా పోయిందా? ఆయన ఏమి చేయదలచుకున్నా, వారు మాత్రం ఆయనను అశక్తుడుగా చేయలేరు. వాస్తవం ఏమిటంటే, నీ ప్రభువు సున్నిత స్వభావుడు, కరుణామయుడూను. (అన్నహ్ల్ - 45 -47)

అంటే అల్లాహ్‌ను వదలి ఇతరులకు భయపడేవారిపై ఆశ్చర్యాన్ని వ్యక్తంచేసాడు. అవ్‌లియాలు లాభం గానీ నష్టంగానీ ఎంత మాత్రం కలిగించలేరు. అవ్‌లియాలు సహాయం చేస్తారని నమ్మటం వట్టి ...టే అదే విధంగా వారుహాని చేకూరుస్తారని నమ్మటం కూడా వ్యర్థమే, కొందరు మూర్ఖులు ఒకవేళ మనం గ్యారవీ చేయక పోతే వారు ఆగ్రహించి మనకు నాశనం చేస్తారని, ఇమామ్ జుఫర్ సాదిఖ్ పేర కుండలు నిర్వహించక పోతే అతను మనకు నష్టాన్ని కలుగజేస్తారని భావించడం కూడా మహాపాపం, మహానేరం, మహాపరాధం.

**అల్లాహ్ గోచర అగోచర జ్ఞాని :-** అల్లాహ్‌ను గోచర అగోచర జ్ఞానిగా, అంతర్ బాహ్యాల జ్ఞానిగా భావించిన తర్వాత సమస్యలన్ని తొలగిపోతాయి. ఎందుకంటే ఒక దుర్మార్గున్ని గురించి సిఫారసు చేయబడినా ఆవ్యక్తి పుణ్యాత్ముడో, పాపాత్ముడో అల్లాహ్‌కు తెలును గనుక ఎవరూ ఏమీ చేయలేరు. తీర్పు అల్లాహ్ నిర్ణయం ప్రకారం జరుగుతుంది. ఒకవేళ ఫలానావ్యక్తి పాపాత్ముడని తెలిసినా అవ్‌లియాల సిఫారసును స్వీకరిస్తే అల్లాహ్ బలహీనుడే, బలహీనుడు ఆరాధ్యుడు కాలేడు. అంటే తీర్పు అల్లాహ్ చేతుల్లోనే ఉంది. ఎవరూ ఏమీ చేయలేరు ఇదేవాస్తవం.

**మార్గదర్శకున్నే అనుసరించాలి :-** అల్లాహ్ (త) సృష్టికర్త, ఆహార ప్రదాత, అదే విధంగా మార్గ దర్శకుడూను అంటే రుజుమార్గం చేపేవాడు. రుజుమార్గం అల్లాహ్‌యే



ప్రసాదించగలడు. రుజుమార్గం అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ ప్రసాదించలేరు. రుజుమార్గ భాగ్యం ప్రసాదించేవాడు కేవలం అల్లాహ్‌యే అయినపుడు అవిశ్వాసులు ఆయన ఆదేశించిన దాన్నే అనుసరించాలి. కాని అవిశ్వాసులు అల్లాహ్ అవతరింపజేసిన ఖుర్‌ఆన్‌ను తిరస్కరించారు. సన్మార్గానికి దూరమయ్యారు.

قُلْ هَلْ مِنْ شُرَكَآئِكُمْ مَّنْ يَّهْدِىْٓ اِلَى الْحَقِّ ؕ قُلِ اللّٰهُ يَهْدِىْ لِلْحَقِّ ؕ اَفَمَنْ يَّهْدِىْٓ اِلَى

الْحَقِّ اَحَقُّ اَنْ يُّتَّبَعَ اَمَّنْ لَّا يَهِدِّىْٓ اِلَّآ اَنْ يُّهْدٰى ۚ

فَمَا لَكُمْ ۟ كَيْفَ تَحْكُمُوْنَ ۝ وَمَا يَتَّبِعُ اَكْثَرُهُمْ اِلَّا

ظَنًّا ؕ اِنَّ الظَّنَّ لَا يُغْنِىْ مِنَ الْحَقِّ شَيْـًٔا ؕ اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا يَفْعَلُوْنَ ۝

మీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెట్టిన వారిలో సత్యం వైపునకు మార్గం చూపేవాడు కూడా ఎవడైనా ఉన్నాడా? అని వారిని ప్రశ్నించు. ఇలా సమాధానం ఇవ్వు "కేవలం అల్లాహ్‌యే సత్యం వైపునకు మార్గం చూపుతాడు. అటువంటప్పుడు మీరే చెప్పండి, సత్యం వైపువకు మార్గం చూపేవాడు విధేయతకు అర్హుడా? లేక తనకు ఎవడైనా మార్గం చూపితే తప్ప స్వయంగా మార్గాన్ని పొందలేని వాడా? అసలు మీకేమయింది? ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారు? వాస్తవంగా వారిలో చాలా మంది కేవలం ఊహల, అనుమానాల వెనుక నడుస్తూ పోతున్నారు. వాస్తవంగా అనుమానం సత్యం విషయంలో ఏ మాత్రం లాభం చేకూర్చదు. వారు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్‌కు బాగాతెలుసు. (యూనుస్ - 35,36)

మానవునికి అనేక అవసరాలు ఉన్నాయి అయితే మానవుని అవసరాలుతీర్చేవారెవరు? అనే ప్రశ్న తలెత్తుతుంది. దీనికిసమాధానంగా ఖుర్‌ఆన్ మానవులారా! మీ అవసరాలను, మొరలను అల్లాహ్ ముందు పెట్టండి. ఆయనే మీ అవసరాలను తీర్చగలడు అని అదేశిస్తుంది. కాని దురదృష్టవశాత్తు చాలా మంది అల్లాహ్‌ను వదలి ఇతరులను, వారి సమాధులను, విగ్రహాలను దర్శించి వారి ముందు తమ అవసరాలను తీర్చమని విలపిస్తున్నారు. సహాయం చేయమని అర్థిస్తున్నారు. అవ్‌లియాలు మరణించారు, మరణించిన వారు మన మాటలను వినలేరు మన పరిస్థితిని తెలుసుకోలేరు, మరి సహాయం ఏలా చేయగలరు? ఖుర్‌ఆన్‌లో గుహవారి సంఘటనను గురించి సూరహ్ కహఫ్‌లో పేర్కొనడం జరిగింది. దైవభీతిపరులైన ఏడుగురు యువకులు ప్రజలను దైవసందేశాన్ని అందజేస్తూ ఉండేవారు. తమ ప్రాణానికి ముప్పు ఉందని భావించగానే ఒక గుహలో 309 సంవత్సరాల వరకు నిద్రపోయారు. 309 సంవత్సరాల తర్వాత నిద్రలేచి పరస్పరం మనం ఎంతకాలం నిద్రపోయామని ప్రశ్నించుకున్నారు.

పరస్పరం కొన్ని గంటలు లేదా ఒక రోజు అని సమాధానం ఇచ్చుకున్నారు. కాని వారు వస్తువంగా నిద్రపోయింది 309 సంవత్సరాలు అని అల్లాహ్ తెలిపాడు. వీరే నిజమైన అవ్‌లియాలు వీరిని గురించి ఖుర్‌ఆన్‌లో ఉంది. అల్లాహ్ (త) వీరిని అవ్‌లియాలు అని అన్నాడు అంటే అల్లాహ్ ప్రియ భక్తులు అన్నమాట. అయితే వీరికే తెలియదు వీరు ఎంత కాలం నిద్రపోయింది. తమలో నుండే ఒకరిని ఆహారం కొరకు పంపించారు. జాగ్రత్తగా ప్రవర్తించాలని, పరిశుభ్రమైన ఆహారం తెమ్మని, మంచిగా మాట్లాడాలని, మన గురించి ఎవరికీ తెలియజేయరాదని, ఎందుకంటే అవిశ్వాసులు మనల్ని బలవంతంగా విశ్వాసానికి దూరం చేస్తారని, సలహా ఇచ్చారు. ఈ అవ్‌లియాలకు తమ ఊరు, తమదేశం గురించి ఏమీ తెలియదు. 309 సంవత్సరాల్లో ఇక్కడి ప్రజలు ముస్లిములయ్యారు. ఇప్పుడు ఇక్కడ అవిశ్వాసులుగానీ, విగ్రహారాధకులు గానీ ఎవరూ లేరు. కాని ఈ అవ్‌లియా అల్లాహ్‌కు ఏమీ తెలియదు. మీరే ఆలోచించండి, అల్‌లియాలు పడుకుంటే తమగురించి, ఇతరుల గురించి ఏమి తెలియదు, అటువంటప్పుడు ఇతరుల గురించి ఎలా తెలుసుకోగలరు! అంతే కాక వీరు మరణించిన తరువాత ఈ ప్రపంచం గురించి ఎలా తెలుసుకోగలరు? కనుక అవ్‌లియాల సమాధులవద్దకు వెళ్ళటం, సహాయం కోరటం వ్యర్థమే, వారు మరణించి ఉన్నారు. వారు మన మాటలు వినలేరు అల్లాహ్ (త) తన ప్రవక్తనుద్దేశించి

وَمَا يَسْتَوِى الْاَحْيَآءُ وَلَا الْاَمْوَاتُ ۚ اِنَّ اللّٰهَ يُسْمِعُ مَنْ يَّشَآءُ ۚ وَمَآ اَنْتَ بِمُسْمِعٍ مَّنْ فِى الْقُبُوْرِ ۝

నువ్వు మృతులకు సమాధుల్లో ఉన్నవారిని వినిపించ లేవని
ఖుర్‌ఆన్ లో పేర్కొన్నాడు. 1. (ఫాతిర్ - 22) (నమ్లా - 80)

وَلَبِثُوْا فِىْ كَهْفِهِمْ ثَلٰثَ مِائَةٍ سِنِيْنَ وَازْدَادُوْا تِسْعًا ۝

వారు గుహలో 309 సంవత్సరాలు పడివున్నారు. (అల్‌కహఫ్ - -25)

وَكَذٰلِكَ بَعَثْنٰهُمْ لِيَتَسَآءَلُوْا بَيْنَهُمْ ۚ قَالَ قَآئِلٌ
مِّنْهُمْ كَمْ لَبِثْتُمْ ۚ قَالُوْا لَبِثْنَا يَوْمًا اَوْ بَعْضَ يَوْمٍ ۚ
قَالُوْا رَبُّكُمْ اَعْلَمُ بِمَا لَبِثْتُمْ ۚ فَابْعَثُوْآ اَحَدَكُمْ
بِوَرِقِكُمْ هٰذِهٖۤ اِلَى الْمَدِيْنَةِ فَلْيَنْظُرْ اَيُّهَآ اَزْكٰى
طَعَامًا فَلْيَاْتِكُمْ بِرِزْقٍ مِّنْهُ وَلْيَتَلَطَّفْ وَلَا
يُشْعِرَنَّ بِكُمْ اَحَدًا ۝ اِنَّهُمْ اِنْ يَّظْهَرُوْا عَلَيْكُمْ
يَرْجُمُوْكُمْ اَوْ يُعِيْدُوْكُمْ فِىْ مِلَّتِهِمْ وَلَنْ تُفْلِحُوْآ اِذًا اَبَدًا ۝



మేము ఈ విధంగా వారిని మేల్కొలిపి కూర్చో బెట్టాము వారు పరస్పరం
ప్రశ్నించుకోవాలని, వారిలో ఒకరు మనం ఈ స్థితిలో ఎంతకాలం ఉన్నాం?
అని అడిగాడు. మిగినవారు బహుసా ఒక రోజంతానోలేక దాని
కంటే కొంచెం తక్కువగానో ఉండి ఉంటాము అని అన్నారు.
మళ్ళీ ఇలా అన్నారు వారంతా అల్లాహ్‌యే బాగా ఎరుగును. మనం ఈ స్థితిలో
ఎంతకాలం గడిపామో సరే, ఇక ఈ వెండి నాణాన్ని ఇచ్చిమనలో ఒకరిని
నగరానికి పంపుదాము, అతడు మంచి భోజనం ఎక్కడ దొరుకుతుందో
కనుక్కొని తినటానికి తీసుకువస్తాడు. అతడు కాస్త తెలివిగా వ్యవహరించాలి
మనం ఇక్కడ ఉన్నామని ఎవరికైనా తెలిసే విధంగా అతడు ప్రవర్తించకుడదు,
ఒక వేళ వారు మనల్ని పట్టుకుంటే, రాళ్ళతో కొట్టి చంపేస్తారు. లేదా
బలవంతంగా మనల్ని తమ సంఘంలో మళ్ళీ కలుపుకుంటారు. అలా జరిగితే
మనం ఎన్నటికీ సాఫల్యం పొందలేము. (అల్‌కహఫ్ - 19,20)

ఆలోచించండి! 309 సంవత్సరాల కంటే అధిక సమయం నిద్రలో ఉన్నారు, భూమిపై ఊపిరి పీల్చుతూ ఉన్నారు. అటు ఇటుకదులుతూ ఉన్నారు. కాని ప్రపంచంలో ఎంజరిగింది అనేదే తెలియకుండా ఉండేది. వారు మనకు ప్రమాదం ఉందని భావిస్తున్నవారు వారికంటే ముందే మరణించారు. ఇదే పరిస్థతి అవ్‌లియాలది కూడా అటువంటప్పుడు సమాధుల్లో పాతబడి ఉన్న అవ్‌లియాలకు ఇతరుల ఏడుపులు, విన్నపాలు ఎలా వినబడతాయి.

ఉజైర్ (అ) ఒక ప్రవక్త మాత్రమే ఆయన ఎప్పుడు మరణించింది అతనికే తెలియదు. తన గురించే తెలియనప్పుడు ఇతరులగురించి ఎలా తెలుస్తుంది. ఎలా సహాయం చేయగలరు, అవ్‌లియాలు కూడా మరణించి ఉన్నారు. ఎవరు వారి సమాధివద్దకు వచ్చారు ఏమని విన్నవించుకుంటున్నారు అనేది వారికెలా తెలుస్తుంది. వారు మన విన్నపాలను వినలేనప్పుడు, మన పరిస్థితి తెలుసుకోలేనప్పుడు మనకు సహాయం ఎలా చేయగలరు? అందువల్ల అవ్‌లియాల సమాధుల వద్దకు వెళ్ళటం, సహాయం కోరటం, ఘోరమైన అపరాధం. మస్జిద్‌కు రండి. నమాజ్ చదవండి, అల్లాహ్‌ను విన్నవించుకోండి. సహాయం కోరండి ఎందుకంటే అల్లాహ్ నిత్య సజీవుడు, ఆయన మన మాటలు వింటాడు ఆయనకు మన బలహీనతలన్నీ తెలుసు, ఆయన మనకు అన్ని విధాలా సహాయం చేయగలడు, చేస్తున్నాడు. చేస్తాడు.

ఉజైర్ గాథ:- చావు అవ్‌లియాల నిద్ర అని, చావుతర్వాత వారు అల్లాహ్ వద్దకు వెళ్ళి పోతారని, వారికి మాపరిస్థితులు తెలుస్తాయని మాగురించి అల్లాహ్ వద్ద సిఫారసు చేస్తారని మొదలైన వాటి నుండి మోసగాళ్ళ నుండి మీరు అప్రమత్తంగా ఉండండి.

ఇదుగో ఒక దైవ ప్రవక్త గాథను వినండి ఒకగాడిదపై.స్వారీచేస్తూ ప్రయాణం చేస్తున్నారు. అంతలోనే మరణం సంభవించింది. వంద సంవత్సరాల వరకు మరణావస్థలోనే పడి ఉన్నారు. ఆతరువాత మళ్ళీ బ్రతికించబడ్డారు. అప్పటికి ప్రపంచమంతా మారిపోయింది. కాని అతనికి ఏ మాత్రం తెలియదు.

أَوْ كَالَّذِي مَرَّ عَلَىٰ قَرْيَةٍ وَهِيَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا قَالَ أَنَّىٰ يُحْيِي هَٰذِهِ اللَّهُ بَعْدَ مَوْتِهَا

فَأَمَاتَهُ اللَّهُ مِائَةَ عَامٍ ثُمَّ بَعَثَهُ قَالَ كَمْ لَبِثْتَ قَالَ لَبِثْتُ يَوْمًا

أَوْ بَعْضَ يَوْمٍ قَالَ بَلْ لَبِثْتَ مِائَةَ عَامٍ

فَانْظُرْ إِلَىٰ طَعَامِكَ وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ وَانْظُرْ

إِلَىٰ حِمَارِكَ وَلِنَجْعَلَكَ آيَةً لِلنَّاسِ وَانْظُرْ إِلَى

الْعِظَامِ كَيْفَ نُنْشِزُهَا ثُمَّ نَكْسُوهَا لَحْمًا

فَلَمَّا تَبَيَّنَ لَهُ قَالَ أَعْلَمُ أَنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ۝

లేక ఉదాహరణకు ఇళ్ళు కప్పులపై తల క్రిందులుగా పడి ఉన్న పట్టణం మీదుగా ప్రయాణం చేసిన ఆవ్యక్తిని చూడు అతడు ఆశ్చర్యంతో ఇలా అన్నాడు. శిథిలా వస్థలో ఉన్న ఈ పట్టణానికి అల్లాహ్ ఏవిధంగా సజీవం చేస్తాడు. అప్పుడు అల్లాహ్ అతని ప్రాణాన్ని తీసేశాడు. ఆస్థితిలో అతడు నూరేళ్ళవరకు ఉన్నాడు. తరువాత అల్లాహ్ అతనిని మళ్ళీ బ్రతికించి ఇలా అడిగాడు. నీవు ఇక్కడ ఎంతకాలం ఉన్నావు దానికి అతడు ఒకరోజో లేక కొన్ని గంటలో అని చెప్పాడు. అల్లాహ్ ఇలా తెలిపాడు. ఇక్కడ ఈ స్థితిలో నీవు నూరు సంవత్సరాలు పడి ఉన్నావు. నీవు కొంచెం నీ అన్నపానీయాలవైపు చూడు. వాటిలో ఏమాత్రం మార్పులేదు. ఇంకా నీవు నీ గాడిదను కూడా చూడు. ప్రజలకు నిన్ను ఒక దృష్టాంతంగా చూపే ఉద్దేశ్యంతో మేము ఈవిధంగా చేసాము. ఇంకా చూడు! ఆ అస్థిపంజరాన్ని మేము ఏ విధంగా లేపి, దానిని మాంసంతో నింపుతామో ఈ విధంగా సత్యం అతనికి తేట తెల్లం కాగానే, అతడు ఇలా అన్నాడు. అల్లాహ్ సర్వశక్తివంతుడని నాకు తెలుసు. (అల్‌బఖరహ్ - 259)

ఈ సంఘటనలను గురించి మీరు దీర్ఘంగా ఆలోచిస్తే, చావువచ్చిన తర్వాత సామాన్యవక్తి, కైనాలేదా వలీకి, లేదా ప్రవక్తకైనా ఈలోకంతో ఎటువంటి సంబంధము ఉండదని అర్థమవుతుంది. మన మాటలే వారు వినలేనప్పుడు మనకు సహాయము ఎలా చేయగలరు. అపార్థం చేసుకోకండి. ఆలోచించండి, ఖుర్‌ఆన్ పఠించండి, పరికించండి ఇందులోనే మీకు లాభం ఉంది. కోపగించుకోకండి ఇదిగో చదవండి.



وَمَنْ أَضَلُّ مِمَّنْ يَدْعُو مِنْ دُونِ اللَّهِ مَنْ

لَا يَسْتَجِيبُ لَهُ إِلَىٰ يَوْمِ الْقِيَامَةِ وَهُمْ عَنْ

دُعَائِهِمْ غَافِلُونَ ۝ وَإِذَا حُشِرَ النَّاسُ كَانُوا لَهُمْ أَعْدَاءً وَكَانُوا بِعِبَادَتِهِمْ كَافِرِينَ ۝

అల్లాహ్‌ను కాదని ప్రళయం వచ్చేవరకు అతనికి సమాధానం ఇవ్వలేని వారిని మొరపెట్టుకునే వారు తమకు మొరపెట్టుకుంటున్నారనే విషయం కూడా తెలియని వారిని వేడుకునే వాడి కంటే పరమ భ్రష్టుడు ఎవడుంటాడు? మానవులందరినీ సమావేశ పరచినప్పుడు, వారు తమను వేడుకున్న వారికి వ్యతిరేకులై పోతారు. వారి ఆరాధనను తిరస్కరిస్తారు. (అల్‌అహ్‌ఖాఫ్ - 5,6)

దీర్ఘంగా ఆలోచిస్తే దీని అర్థం కేవలం విగ్రహాలే అని కాదు. అల్లాహ్‌ను వదలి. ఆరాధించబడుతున్న, మొరపెట్టుకుంటున్న విగ్రహాలు, సమాధులు, వృక్షాలు, జంతువులు మొదలైనవన్ని ఈ పరిధిలోనికే వస్తాయి. నమ్మకం కోసం ఖుర్‌ఆన్ పఠించండి, అల్లాహ్ ఆదేశం.

أَيُشْرِكُونَ مَا لَا يَخْلُقُ

شَيْئًا وَهُمْ يُخْلَقُونَ ۝ وَلَا يَسْتَطِيعُونَ لَهُمْ نَصْرًا وَلَا أَنْفُسَهُمْ يَنْصُرُونَ ۝

ఎంత మూఢులువీళ్ళు! ఏవస్తువునూ సృష్టించలేని వారిని, స్వయంగా తామే సృష్టించబడిన వారిని, ఎవరికీ సహాయం చెయ్యలేని వారిని, స్వయంగా తమకు తామే సహాయం చేసుకోలేని వారిని వీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా నిలబెడుతున్నారు. (అల్‌ఆరాఫ్ - 191-192)

إِنَّ الَّذِينَ تَدْعُونَ مِنْ دُونِ اللَّهِ عِبَادٌ أَمْثَالُكُمْ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا

لَكُمْ إِنْ كُنْتُمْ صَادِقِينَ ۝ أَلَهُمْ أَرْجُلٌ يَمْشُونَ

بِهَا أَمْ لَهُمْ أَيْدٍ يَبْطِشُونَ بِهَا أَمْ لَهُمْ أَعْيُنٌ يُبْصِرُونَ بِهَا أَمْ لَهُمْ آذَانٌ يَسْمَعُونَ بِهَا

అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్న వారు మీలాంటి కేవలం దాసులే, మీరు వారిని ప్రార్థించి చూడండి. మీకు వారి పట్ల ఉన్న భావాలు నిజమే అయితే మీ ప్రార్థనలకు వారు సమాధానం ఇవ్వాలి, వారికి కాళ్ళు ఉన్నాయా వాటితో నడవటానికి? వారికి చేతులు ఉన్నాయా వాటి తో పట్టుకోవటానికి, వారికి కళ్ళు ఉన్నాయా వాటితో చూడటానికి? వారికి చెవులు ఉన్నాయా వాటితో వినటానికి. (అల్‌ఆరాఫ్ - 194-195)

ఆలోచించండి! విశ్వవాస్తవయజమానిని వదలి ఇతరులకు మొరపెట్టుకుంటున్న వాడి కంటే నీచుడు ఎవడుంటాడు. వీళ్ళు మనలాంటి దాసులే. కాని వారి అవయవాలు పని చేయవు.

وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَا يَخْلُقُوْنَ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۝ اَمْوَاتٌ غَيْرُ اَحْيَآءٍ ۚ وَمَا يَشْعُرُوْنَ ۙ اَيَّانَ يُبْعَثُوْنَ ۝

అల్లాహ్‌ను వదిలి ప్రజలు వేడుకుంటున్న ఇతరులు ఏవస్తువుకూ సృష్టికర్తలు కారు. వారు స్వయంగా సృష్టించబడిన వారు, నిర్జీవులేకాని సజీవులు కారు, వారు మళ్ళీ ఎప్పుడు లేపబడనున్నారో వారికే తెలియదు. (అన్నహ్ల - **20-21**)

విగ్రహాలను సజీవపరిచే ప్రశక్తే లేదు. వీరు పుణ్యాత్ములే వీరిని మొరపెట్టుకుంటున్నట్లు, పిలుస్తున్నట్లు వారికే తెలియదు. తీర్పు దినం నాడు వారు స్వయంగా తిరస్కరిస్తారు అంతే కాక వివాదానికి తలపడతారు.

وَيَوْمَ نَحْشُرُهُمْ جَمِيْعًا ثُمَّ نَقُوْلُ لِلَّذِيْنَ اَشْرَكُوْا مَكَانَكُمْ اَنْتُمْ وَشُرَكَآؤُكُمْ ۚ فَزَيَّلْنَا بَيْنَهُمْ وَقَالَ شُرَكَآؤُهُمْ مَّا كُنْتُمْ اِيَّانَا تَعْبُدُوْنَ ۝ فَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ۢ بَيْنَنَا وَبَيْنَكُمْ اِنْ كُنَّا عَنْ عِبَادَتِكُمْ لَغٰفِلِيْنَ ۝

మేము వారందరినీ సమావేశపరిచే రోజున సాటికల్పించిన వారితో ఇలా అంటాము. మీరూ, మీరు మాకు భాగస్వాములుగా కల్పించిన వారూ! ఆతరువాత మేము వారి మధ్య ఉన్నటువంటి అపరిచయపు తెరను తొలగిస్తాము వారు కల్పించిన భాగస్వాములు ఇలా అంటారు. మీరు మమ్మల్ని ఆరాధించలేదు మీకూ, మాకూ మధ్య అల్లాహ్ సాక్ష్యం చాలు. మీరు చేసిన ఆ ఆరాధనను గురించి మాకు ఏమాత్రము తెలియదు. (యూనుస్ - **28,29**)

సోదరులారా! ఇప్పుడు మీకు అర్థం అయిపోయినట్టుంది. వివాదానికి తలపడేవారు విగ్రహాలు కాదు. తాతముత్తాతలు, ఎందుకంటే అల్లాహ్ వారిని కూడా సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతాడు వారు తమను తప్పించుకోవటానికి వాదులాడుతున్నారు.

وَيَوْمَ يَحْشُرُهُمْ وَمَا يَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ فَيَقُوْلُ ءَاَنْتُمْ اَضْلَلْتُمْ عِبَادِيْ هٰٓؤُلَآءِ اَمْ هُمْ ضَلُّوا السَّبِيْلَ ۝ قَالُوْا سُبْحٰنَكَ مَا كَانَ يَنْۢبَغِيْ لَنَآ اَنْ نَّتَّخِذَ مِنْ دُوْنِكَ مِنْ اَوْلِيَآءَ وَلٰكِنْ مَّتَّعْتَهُمْ وَاٰبَآءَهُمْ حَتّٰى نَسُوا الذِّكْرَ ۚ وَكَانُوْا قَوْمًا ۢ بُوْرًا ۝ فَقَدْ كَذَّبُوْكُمْ بِمَا تَقُوْلُوْنَ ۙ فَمَا تَسْتَطِيْعُوْنَ صَرْفًا وَّلَا نَصْرًا ۚ وَمَنْ يَّظْلِمْ مِّنْكُمْ نُذِقْهُ عَذَابًا كَبِيْرًا ۝



వారందరినీ ఒక చోట చేర్చేనాడు, వారు అల్లాహ్‌ను కాదని పూజిస్తున్న దేవుళ్ళను కూడా పిలుస్తాడు. తరువాత ఆయన ఆ దేవుళ్ళను, "నా ఈ దాసులను మీరే మార్గం తప్పించారా లేక స్వయంగా వారే రుజుమార్గం తప్పి పోయారా! అని అడుగుతాడు. అప్పుడువారు ఇలా విన్నవించుకుంటారు, నీవు అత్యంత పరిశుద్ధుడవు. నిన్ను తప్ప మరొకరిని మారక్షకుడుగా చేసుకునే ధైర్యం కూడా మాకు లేదు. కాని, నీవు వారికి వారి పూర్వీకులకు జీవితావసరవస్తువులను పుష్కలంగా ఇచ్చావు చివరకు వారు బోధనను మరచిపోయి దౌర్భాగ్య స్థితికి గురి అయ్యారు. మీరు ఈనాడు అంటున్న మాటలను ఈవిధంగా వారు తిరస్కరిస్తారు. ఇక మీరు మీదౌర్భాగ్యాన్ని ఆపలేరు, ఎక్కడ నుండీ సహాయాన్ని పొందలేరు. మీలో ఎవడు దుర్మార్గం చేసినా, అతనికి మేము కఠిన శిక్షను రుచిచూపిస్తాము. (అల్‌ఫుర్ఖాన్ - **17-19**)

**వసీలహ్ :-** వసీలహ్ అంటే లక్ష్యాన్ని చేర్చే సాధనం లేదా సాన్నిహిత్యాన్ని చేకూర్చే సాధనం ఇమామ్ షౌకానీ ఇలా అంటున్నారు. :-

اِنَّ الْوَسِيْلَةَ الَّتِيْ هِيَ الْقُرْبَةُ تَصْدُقُ عَلَى التَّقْوٰى وَعَلٰى غَيْرِ مِنْ
خِصَالِ الْخَيْرِ الَّتِيْ يَتَقَرَّبُ الْعِبَادُ بِهَا اِلٰى رَبِّهِمْ

వసీలహ్ అంటే సాన్నిహిత్యం దీనికి దైవభీతి ఇంకా ఇతర సద్గుణాలు తప్పని సరి వీటి ద్వారా దాసులు తమ ప్రభువు సాన్నిహిత్యాన్ని పొందుతారు.

అదేవిధంగా పాపకార్యాలకు, నిషిద్ధాలకు దూరంగా ఉండటం వల్ల కూడా అల్లాహ్ సాన్ని హిత్యం లభిస్తుంది. కాని అజ్ఞానులు ఈవాస్తవ వసీలహ్‌ను వదిలి సమాధుల్లో ఉన్న మృతులను తమ వసీలహ్ (సాధనాలుగా మధ్యవర్తులు)గా భావిస్తున్నారు. దీన్ని గురించి షరీఅత్తులో ఎటువంటి అనుమతీ లేదు. అయితే ఒక హదీసులో మఖామె మహ్మూద్‌ను కూడా వసీలహ్‌గా పేర్కొనడం జరిగింది. దీన్ని ప్రవక్త (స) కు స్వర్గంలో ప్రసాదించబడును. కనుకనే ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు. అజాన్ తర్వాత నాకొరకు దుఆయె వసీలహ్ చేసిన వారు నా సిఫారసుకు అర్హులౌతారు. (బుఖారీ)

అజాన్ తర్వాత పఠించే సాంప్రదాయ బద్దమైన దుఆయె వసీలహ్ :-

اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلٰوةِ الْقَائِمَةِ اٰتِ مُحَمَّدَ ۨالْوَسِيْلَةَ وَالْفَضِيْلَةَ
وَابْعَثْهُ مَقَامًا مَّحْمُوْدَا ۨالَّذِيْ وَعَدْتَّهٗ

**ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ ఆహ్వానానికి, స్థిరమైన నమాజ్‌కు ప్రభువా! ముహమ్మద్ (స)కు నీ సాన్నిహిత్యాన్ని, విశిష్టతను ప్రసాదించు. నీవు వాగ్దానం చేసిన మఖామెమహ్‌మూద్‌కు ఆయన్ను చేర్చు.**

రాగిబ్ అస్ఫహానీ తన పుస్తకం ముఫ్రదాత్‌లో ఇలా పేర్కొన్నారు ఒక వస్తువు వైపు హృదయపుర్వకమైన కోరికతో చేరటం అయితే హాఫిజ్ ఇబ్నె కసీర్ (ర) వసీలహ్ అంటే సాన్నిహిత్యంగా పేర్కొన్నారు. ఇబ్నెఅబ్బాస్ (ర) కూడా దీన్నే సమర్థిస్తున్నారు. అయితే ఖతాద దైవవిధేయత, అల్లాహ్‌కు ఇష్టమైన సత్కార్యాల ద్వారా సాన్నిహిత్యం పొందటం, అని అభిప్రాయపడ్డారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

అల్లాహ్ ఆదేశం :-

يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَابْتَغُوْٓا اِلَيْهِ الْوَسِيْلَةَ

وَجَاهِدُوْا فِيْ سَبِيْلِهٖ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝

ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. ఆయన సాన్నిధ్యానికి చేరే మార్గాన్ని అన్వేషించండి. ఆయన మార్గంలో నిరంతరకృషి చెయ్యండి. దీని వల్ల మీకు సాఫల్య భాగ్యం కలుగవచ్చు. (అల్‌మాయిదహ్ - 35)

వసీలహ్ రెండు రకాలు : -

1. దర్మసమ్మతమైన వసీలహ్, 2. నిషిద్ధమైన వసీలహ్.

ధర్మ సమ్మతమైన వసీలహ్ మూడు రకాలు:-

1. ఒక విశ్వాసి అల్లాహ్‌ను ఆయన సాన్ని ధ్యానికి చేరే మార్గాన్ని కోరటం, అల్లాహ్ ద్వారా, ఆయన శుభనామముల ద్వారా, 2. సత్కార్యాల ద్వారా అల్లాహ్ సాన్నిధ్యాన్ని, ప్రేమను కోరటం, 3. పుణ్యాత్ముల ప్రార్థనల ద్వారా అల్లాహ్ సాన్నిధ్యాన్ని కోరటం.

وَلِلّٰهِ الْاَسْمَآءُ الْحُسْنٰى فَادْعُوْهُ بِهَا

అల్లాహ్‌కు చాలా మంచి పేర్లు ఉన్నాయి. ఆయనను వాటితోనే పిలవండి. (అల్‌ఆరాఫ్ - 180).

అంటే ఉదాహరణకు యారహ్మాన్, యారహీమ్, యాకరీమ్. నాకు సహాయం చేయి. ప్రవక్త (స) తరచూ ఈదుఆను పఠించేవారు.

يا حَيُّ يَا قَيُّوْمُ بِرَحْمَتِكَ اَسْتَغِيْثُ

యాహయ్యు యాఖయ్యూము బిరహ్మతిక అస్తగీస్

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) పడుకునే ముందు ఈదుఆను పఠించమని ఉపదేశించారు.!



اَللّٰهُمَّ رَبَّ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيْمِ رَبَّنَا وَرَبَّ كُلِّ شَيْءٍ مُنْزِلَ التَّوْرَاةِ وَالْاِنْجِيْلِ وَالْفُرْقَانِ فَالِقَ الْحَبِّ وَالنَّوٰى اَعُوْذُبِكَ مِنْ شَرِّ كُلِّ شَيْءٍ اَنْتَ اٰخِذٌ بِنَاصِيَتِهٖ اَللّٰهُمَّ اَنْتَ الْاَوَّلُ فَلَيْسَ قَبْلَكَ شَيْءٌ وَاَنْتَ الْاٰخِرُ فَلَيْسَ بَعْدَكَ شَيْءٌ وَاَنْتَ الظَّاهِرُ فَلَيْسَ فَوْقَكَ شَيْءٌ وَاَنْتَ الْبَاطِنُ فَلَيْسَ دُوْنَكَ شَيْءٌ اِقْضِ عَنَّا الدَّيْنَ وَاَغْنِنَا مِنَ الْفَقْرِ (مسلم احمد ترمذی)

ఓ భూమ్యాకాశాల, మహాసింహాసనానికి ప్రభువా! నీవు మాకూ ప్రభువువే ప్రతివస్తువుకూ ప్రభువువే. తౌరాతును, ఇంజీలును, ఖుర్‌ఆన్‌ను అవతరింపజేసినవాడా, బీజాన్ని, టెంకను చీల్చేవాడా, ప్రతివస్తువు యొక్క చెడు నుండి నేను నీ శరణు కోరుతున్నాను. దాని నుదురు నీచేతుల్లోనే ఉంది. ఓ మాప్రభూ! నీవే ఆదివి నీకంటే ముందు ఎవరూ లేరు, నీవే అంతానివి నీతరువాత కూడా ఎవరూ లేరు, నీవే బహిర్గతుడవు నీపై ఎవరూ లేరు. నీవే అంతర్గతుడవు. నిన్ను వదలి ఏదీలేదు. మాతరపునుండి రుణం తీర్చివెయ్యి ఇంకా మమ్మల్ని పేదరికం నుండి విముక్తి ప్రసాదించు. (ముస్లిమ్)

ఈ హదీసులో రుణం, పేదరికాల నుండి విముక్తి పొందటానికి, అల్లాహ్ శక్తి, ఆయన ఉతమమైన పేర్ల ద్వారా ప్రార్థించేవారు. పరిశుద్ధవచనాల ద్వారా సహాయంతో పేదరికాన్నుండి విముక్తి పొందటానికి దుఆ చేస్తున్నారు.

వసీలహ్ రెండవరకం :- సత్కార్యాలు ఉదా:- మస్జిదులను నిర్మించటం సత్కార్యం. ఇబ్రాహీమ్ (అ) ఇలా దుఆ చేస్తున్నారు. :-

وَاِذْ يَرْفَعُ اِبْرٰهٖمُ الْقَوَاعِدَ

مِنَ الْبَيْتِ وَاِسْمٰعِيْلُ رَبَّنَا تَقَبَّلْ مِنَّا اِنَّكَ اَنْتَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝

ఇబ్రాహీము, ఇస్మాయీలు దైవ గృహం గోడలను ఎత్తినప్పుడు, ఈ విధంగా ప్రార్థించే వారు. ఓ మాప్రభూ! మా ఈ సేవను నీవు దయతో స్వీకరించు. నీవు అందరి మొరలను ఆలకించేవాడవు, అన్నీ తెలిసిన వాడవు. (అల్‌బఖరహ్ - 127)

అసలు విశ్వాసం వసీలయే స్థిరంగా, నిలకడగా ఉండటం కూడా వసీలయే అల్లాహ్‌పై నమ్మకం కూడా వసీలయే. క్షమాపణ కోరటం కూడా వసీలయే, దుఆ చేయటం కూడా వసీలయే సక్షిప్తంగా ప్రతి సత్కార్యం వసీలయే, సత్కార్యం అంటే షరీఅత్ ఆదేశించింది, నిర్దేశించింది. ప్రవక్త (స) సాంప్రదాయానికి అనుగుణంగా ఉన్నది.

సయ్యిదుల్ ఇస్తిగ్ ఫార్ కూడా వసీలయే ఇందులో దుఆ స్వీకరించబడే కారణాలు ఉన్నాయి. అవి తౌహీదె రుబూబియత్, ఇబాదత్ అస్మావసిఫాత్ ప్రస్తావన, అల్లాహ్ వాగ్దానాల

కట్టుబాట్లు అల్లాహ్ అనుగ్రహాల పట్ల కృతజ్ఞత, ప్రభువును క్షమించమని కోరటం మొదలైనవి. ప్రతి ముస్లిమ్ ఉత్తమ రీతిలో ప్రార్థించాలి. తన అవసరాలను, కోరికలను కోరే ముందు అల్లాహ్ కీర్తనం చేయాలి.

షద్దాద్ బిన్ ఔస్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) సయ్యిదుల్ ఇస్తిగ్ ఫార్‌ను ఇలా బోధించారు. :-

اَللّٰهُمَّ اَنْتَ رَبِّیْ لَا اِلٰهَ اِلَّا اَنْتَ خَلَقْتَنِیْ وَاَنَا عَبْدُکَ وَاَنَا عَلٰی عَهْدِکَ وَوَعْدِکَ

مَا اسْتَطَعْتُ اَعُوْذُبِکَ مِنْ شَرِّمَا صَنَعْتُ اَبُوْءُ لَکَ بِنِعْمَتِکَ عَلَیَّ وَاَبُوْءُ بِذَنْبِیْ وفَاغْفِرْلِیْ

فَاِنَّهٗ لَا یَغْفِرُالذُّنُوْبَ اِلَّا اَنْتَ (بخاری)

ఓ అల్లాహ్! నీవే నా పోషకుడవు. నీతప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. నీవే నన్ను సృష్టించావు, నేను నీ దాసుడను, సాధ్యమైనంత వరకు నేను నీ వాగ్దానానికి, ప్రమాణానికి కట్టుబడి ఉన్నాను. నేను చేసిన నాకర్మల దోషం నుండి నీశరణు కోరుతున్నాను. ఇంకా నేను నీ అనుగ్రహాలను అంగీకరిస్తున్నాను. అదేవిధంగా నాపాపాలనూ అంగీకరిస్తున్నాను. కనుక నువ్వు నన్ను మన్నించు. నిశ్చయంగా పాపాలను మన్నించే వాడవు నీవే.

నమ్మకంతో ఎవ్వరైనా ఈ దుఆను ఉదయం పఠించి సాయంత్రం అవక ముందే మరణించినా, సాయంత్రం పఠించి తెల్లవారక ముందే మరణించినా స్వర్గంలోనికి ప్రవేశిస్తాడు. (బుఖారీ)

మూడవరకం ముస్లిమ్ సోదరుని దుఆ (ప్రార్థన) కూడా వసీలయే, పశ్చాత్తాపం క్షమాపణ కూడా మానవుని సత్కార్యమే. అల్లాహ్ ఆదేశం.

وَلَوْ اَنَّهُمْ اِذْ ظَّلَمُوْٓا اَنْفُسَهُمْ جَآءُوْكَ فَاسْتَغْفَرُوا اللّٰهَ وَاسْتَغْفَرَ لَهُمُ الرَّسُوْلُ لَوَجَدُوا

اللّٰهَ تَوَّابًا رَّحِيْمًا ۝

క్షమించు అని అల్లాహ్‌ను అర్థించి ఉండవలసింది. ఇంకా ప్రవక్త కూడా వారి కొరకు మన్నింపుకై విజ్ఞాపన చేసి ఉండేవాడు. అప్పుడు వారు నిశ్చయంగా అల్లాహ్‌ను క్షమించే వాడుగా, కరుణించేవాడుగా కనుగొని ఉండేవారు. (అన్నిసా - 64)

అంటే ఈ వాక్యంలో అల్లాహ్‌ను క్షమాపణ కోరటం, ప్రవక్త క్షమాపణ కోరటం దైవకారుణ్యానికి కారణం అంటే ప్రవక్తను మా గురించి దుఆ చేయండని విన్నవించుకోవడం అని అర్థం.

సూరె యూసుఫ్‌లో యూసుఫ్ సోదరులు తమ తండ్రి దుఆను వసీలహ్‌గా ప్రవేశపెట్టారు. యూసుఫ్ సోదరులు తమ తండ్రి తో ఇలా అన్నారు ఓ తండ్రిగారూ మాతప్పులకు క్షమాపణ కోరండి. మేము నిజంగా పాపాత్ములమే.



قَالُوْا یٰٓاَبَانَا اسْتَغْفِرْلَنَا ذُنُوْبَنَآ اِنَّا كُنَّا خٰطِـِٕيْنَ ۝

వారు ఇలా అన్నారు. నాన్న గారూ! మా పాపాలను క్షమించవలసిందిగా మీరు అల్లాహ్‌ను ప్రార్థించండి మేము నిజంగానే అపరాధులము. (యూసుఫ్ - 98)

సూరతుల్ మూమిన్‌లో దైవదూతల దుఆ విశ్వాసుల కొరకు వసీలహ్‌గా పేర్కొనడం జరిగింది.

رَبَّنَا وَاَدْخِلْهُمْ جَنّٰتِ عَدْنِ ِالَّتِيْ وَعَدْتَّهُمْ وَمَنْ صَلَحَ مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَ

ذُرِّيّٰتِهِمْ ۭ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝

మా ప్రభూ! వారిని నీవు వారితో వాగ్దానం చేసిన శాశ్వతంగా ఉండే స్వర్గవనాలలో ప్రవేశింపజేయ్యి వారి తల్లి దండ్రులలో, వారి భార్యలలో, వారి సంతానంలో సజ్జనులైన వారిని కూడా, నిస్సందేహంగా నీవు మహాశక్తి సంపన్నుడవు, మహా వివేకవంతుడవూను. (అల్‌మూమిన్ - 8)

ఈ వాక్యం ద్వారా దైవదూతలు విశ్వాసుల కొరకు దుఆ చేస్తారని తెలిసింది. అయితే దైవదూతలు కూడా అల్లాహ్ ఆజ్ఞలేనిదే ఏమీ చేయరు. దైవాదేశానుసారం దైవదూతలు దుఆ చేస్తారు. వారి దుఆ స్వీకరించబడుతుంది. ఎంత సంతోషించవలసిన విషయం. ఒక విశ్వాసి మరో విశ్వాసి కొరకు దుఆ చేయడం వసీలహ్ అవుతుంది. దైవ దూతలు ఆమీన్ అంటారు.

ప్రవక్త (స) అనుచరులు ప్రవక్త కాలంలో ఆయన దుఆను వర్షం కురిసేందుకు వసీలహ్‌గా ఉపయోగించారు. అనస్ (ర) ఉల్లేఖన :- శుక్రవారం నాడు ఒక వ్యక్తి మస్జిదె నబవీలోనికి వచ్చాడు. అప్పుడు ప్రవక్త (స) ఖుత్బా (ప్రసంగం) ఇస్తున్నారు. ప్రసంగం మధ్యలోనే ఆవ్యక్తి ఓ ప్రవక్తా సంపదంతా నాశనం అయిపోయింది. మార్గాలన్ని మూత బడ్డాయి. మా పై వర్షం కురిపించమని అల్లాహ్‌ను ప్రార్థించండి అని విన్నవించుకున్నాడు. అప్పుడు ప్రవక్త (స) తన రెండు చేతులను దుఆ కోసం ఎత్తి ఇలా ప్రార్థించారు.

یا اَللّٰهُمَّ اَغِثْنَا ،اَللّٰهُمَّ اَغِثْنَا، اَللّٰهُمَّ اَغِثْنَا

ఓ అల్లాహ్! మా మొరను ఆలకించు, ఓ అల్లాహ్! మా మొరను ఆలకించు, ఓ అల్లాహ్ మా మొరను ఆలకించు.

అనస్ (ర) కథనం :- ఆసమయం వరకు ఆకాశం అంతా నిర్మలంగా ఎక్కడా ఎటువంటి మబ్బు ఉండేది కాదు. అకస్మాత్తుగా సలకొండ వెనుక నుండి ఢాలువంటి మేఘం ప్రత్యక్షమైంది. చూస్తూఉండగానే అది ఆకాశం మధ్యకు వచ్చింది. అన్నీ వైపులవ్యాపించికురవ

సాగింది. అల్లాహ్ సాక్షి వారం రోజుల వరకు మేము సూర్యున్ని చూడలేదు ఆ తరువాత శుక్రవారం కూడా ఆవ్యక్తి వచ్చాడు. అప్పుడు కూడా ప్రవక్త (స) ప్రసంగం (ఖుత్బా) ఇస్తున్నారు. ఆవ్యక్తి ముందుకు వచ్చి ఇలా అన్నాడు ఓ "ప్రవక్తా! సంపదలు నశించాయి. మార్గాలన్ని మూసుకున్నాయి. వర్షం ఆపమని అల్లాహ్‌ను ప్రార్థించండి ప్రవక్త (స) రెండు చేతులను ఎత్తి

اَللّٰهُمَّ حَوَالَيْنَا وَلَاعَلَيْنَا اَللّٰهُمَّ عَلَى الْاٰكَامِ وَالظِّرَابِ
وَبُطُوْنِ الْاَدْوِيَةِ وَمَنَابِتِ الشَّجَرِ

ఓ అల్లాహ్ మాచుట్టు ప్రక్కల వర్షం కురిపించు, మాపై కురిపించకు.
ఓఅల్లాహ్ కొండలపై, కాలువలపై, దిబ్బలపై, అడవులపై వర్షం కురిపించు.
అని ప్రార్థించారు వర్షం ఆగిపోయింది. మేము ఎండలో నడుస్తూ
బయలు దేరాము. (బుఖారీ ముస్లిమ్)

అనుచరులు ప్రవక్త (స) దుఆను వసీలహ్‌గా ఉపయోగించేవారు అయితే ప్రవక్త (స) మరణానంతరం అనుచరులు ఆయన దుఆను వసీలహ్‌గా ఉపయొగించడం మానివేసారు.

అనస్ (ర) ఉల్లేఖన :- కరవుకాటకాలు సంభవించినపుడు ఉమర్ (ర) అబ్బాస్ (ర) ను దుఆ చేయమని విన్నవించుకునేవారు.

اَللّٰهُمَّ كُنَّا نَتَوَسَّلُ اِلَيْکَ نَبِيِّنَا صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ فَتَسْقِيْنَا
وَاِنَّا نَتَوَسَّلُ اِلَيْکَ بِعَمِّ نَبِيِّنَا فَاسْقِنَا . قَالَ فَيُسْقَوْنَ (بخاری)

ఓ అల్లాహ్ మేము మాప్రవక్త (స) ను వసీలహ్‌గా చేసి దుఆ చేసేవారము నీవు
వర్షం కురిపించే వాడవు ఇప్పుడు మేము ప్రవక్త (స) పిన తండ్రిని వసీలహ్ గా
చేసి వర్షం కొరకు నిన్ను అర్థిస్తున్నాము. కనుక మా దాహం తీర్చు, అనస్ (ర)
అప్పుడు కూడా వర్షం కురవసాగింది అని అన్నారు.

అనుచరులు ప్రవక్త (స) మరణానంతరం ఆయన పినతండ్రి అబ్బాస్ (ర) ను దుఆ చేయమని విన్నవించుకునేవారు ఇంకా అల్లాహ్‌ను ప్రార్థించేవారు అని ఈ హదీసు ద్వారా తెలిసింది.

సజీవంగా ఉన్న విశ్వాసిని తమ గురించి దుఆ చేయమని విన్నవించుకోవటం ధర్మ సమ్మతం అని, మృతులను, సమాధుల్లో ఉన్న వారిని వసీలహ్‌గా ఉపయోగించటం అధర్మం అని నిరూపించబడింది.



షరీఅత్తులో షిఫాఅత్ (సిఫారసు) స్థానం :- షిఫాఅత్ అంటే ఒక వస్తువును మరోవస్తువుతో కలపటం, అతకడం, అంటే బలహీనుడి సహాయం కోసం బలవంతుడ్ని కలవడం, సిఫారసు చేయటం, సిఫారసు చేసేవాడు బలహీనుడి జతగాడు గా మారిపోతాడు. అందువల్లే సిఫారసు చేసేవాడ్ని "షఫీ" సిఫారసు చేయబడేవాడ్ని "మష్ఫూ" అంటారు. తీర్పుదినం నాడు పాపాత్ముని క్షమాపణ గురించి దైవదూత ప్రవక్త లేదా వలీ అల్లాహ్ సన్నిధిలో సిఫారసు చేయటాన్ని షరీఅత్తులో షిఫాఅత్ అంటారు. ఇది ప్రవక్త (స) తో ప్రారంభమగును. ఆయన తర్వాత ప్రవక్తలు పుణ్యాత్ములు అవ్‌లియాలు సిఫారసు చేస్తారు.

قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا

ఓ ప్రవక్తా! ఇలా పలుకు సిఫారసులన్ని అల్లాహ్ చేతుల్లోనే ఉన్నాయి.

అంటే సిఫారసులన్ని అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. అయన అనుమతి లేనిదే ఎవరూ ఎవరి గురించీ సిఫారసు చేయలేరు. మరి వారు ఒక్కదైవాన్నే ఎందుకు ఆరాధించకూడదు? ఆయన సంతోషిస్తే ఎవరి సిఫారసు, ఎవరి ఆధారమూ అక్కర లేదు. కాని అవిశ్వాసులు మాత్రం అవిశ్వాసానికి, అహంకారానికి గురయ్యారు. అంటే విగ్రహారాధకులు ఒక్కదైవాన్ని ఆరాధించటానికి సిద్దంగా లేరు.

وَكَمْ مِّنْ مَّلَكٍ فِي السَّمٰوٰتِ لَا تُغْنِيْ شَفَاعَتُهُمْ شَيْـًٔا اِلَّا مِنْۢ بَعْدِ اَنْ يَّاْذَنَ اللّٰهُ
لِمَنْ يَّشَآءُ وَيَرْضٰى ۝

ఆకాశంలో ఎంతో మంది దైవదూతలు ఉన్నారు. వారి సిఫారసు ఏమీ
లాభం చేకూర్చదు. అల్లాహ్ తాను ఎవరిని గురించైతే ఏదైనా విన్నపం
వినదలిస్తే, ఇష్టపడితే తప్ప. (అన్నజ్మ్ - 26)

అంటే దైవుని ప్రియదాసులైన దైవదూతలు వారికి కూడా అల్లాహ్ కోరిన వారికే సిఫారసు చేసే అనుమతి లభిస్తుంది. మరి రాతి విగ్రహాలు, నిర్జీవులు ఎలా సిఫారసు చేయగలవు? వాటి పట్ల మీరెలా ఆశ కలిగి ఉన్నారు? అంతే కాక ఎవరికైనా అవిశ్వాసుల కొరకు సిఫారసు చేసే అనుమతి కూడా ఎలా లభిస్తుంది? ఎందుకంటే షిర్క్ అల్లాహ్ వద్ద క్షమించరాని నేరం, అపరాధం అల్లాహ్ ఆదేశం :-

مَنْ ذَا الَّذِيْ يَشْفَعُ عِنْدَهٗٓ اِلَّا بِاِذْنِهٖ ۭ يَعْلَمُ مَا بَيْنَ

ఆయన అనుమతి లేనిదే, ఆయన వద్ద సిఫారసు చేయగలవాడెవ్వడు? (అల్‌బఖరహ్ - 255)

యూదులు, క్రైస్తవులు, అవిశ్వాసులు, విగ్రహారాధకులు తమ పండితులపట్ల, ప్రవక్తలపట్ల, వలీలపట్ల, పుణ్యాత్ముల పట్ల, పీర్లపట్ల గురువుల పట్ల, వాళ్ళు చాలా ప్రభావ

పూరితులని, తమ వ్యక్తిత్వం వత్తిడి వల్ల తమ అభిమానుల విషయంలో ఏమి కోరితే అది అల్లాహ్ ద్వారా చేయించగలరని ధృఢ విశ్వాసంకలిగి ఉండేవారు. దీన్నే షిఫాఅత్ అని అనేవారు. వారివి కూడా ఈ నాటి అజ్ఞానుల్లా మాపూజ్యులు అల్లాహ్ వద్ద పట్టుపట్టి కూర్చుండి పోతారు, తమ భక్తులకు క్షమాపణ లభించిన తర్వాతనే లేస్తారు అని విశ్వసించేవారు. ఇటువంటి షిఫాఅత్‌కు ఏమాత్రం స్థానం లేదని ఈ వాక్యంలో పేర్కొనడం జరిగింది. అయితే అల్లాహ్ వద్ద మరోరకం షిఫాఅత్ ఉంది. ఇది ఖుర్‌ఆన్ హదీసుల ద్వారా నిరూపించబడింది. అయితే సిఫారసు కేవలం అల్లాహ్ అనుమతించిన వారే చేయగలరు అనుమతి ఇవ్వబడిన వారి కొరకే సిఫారసు చేయడం జరుగుతుంది. అంతే కాక అల్లాహ్ (త) కేవలం ఏకదైవారాధకుల కొరకే సిఫారసు చేసే అనుమతి ఇస్తాడు. ఈ సిఫారసు దైవ దూతలు కూడా చేయగలరు, దైవ ప్రవక్తలు కూడా చేయగలరు, పుణ్యాత్ములు, అమర వీరులు కూడా చేయగలరు. అయితే అల్లాహ్ పై వీరిలో ఎవరి వత్తిడీ ఉండదు. పైగా వీరిపై అల్లాహ్ భయం ఆవరించి ఉంటుంది. అల్లాహ్ పట్ల భయకంపితులై ఉంటారు.

(అహ్‌సనుల్ బయాన్)

**షఫాఅత్ వాస్తవికత :–** తీర్పుమైదానంలో ప్రతి ఒక్కరూ ఆందోళన కరణంగా ఉంటారు. ప్రతి ఒక్కరూ తమ గురించే ఆలోచిస్తూ ఉంటారు. ప్రజలు ఇది ఎంత కష్టమైనదినం అని, అల్లాహ్ ముందు మనగురించి సిఫారసు చేసే వారినెవరినైనా వెదకండి అని పరస్పరం చెప్పుకుంటారు. ఒక సుదీర్ఘ హదీసులో షఫాఅత్ వాస్తవాన్ని వివరంగా స్పష్టపరచబడింది.

అబూహురైరహ్ (ర) కథనం :– ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. తీర్పుదినం నాడు అల్లాహ్ (త) మానవులందర్నీ ఒక చోట చేర్చుతాడు. అక్కడ ఎలుగెత్తి పిలిచేవాడు సులువుగా పిలవగలడు, చూచే వాడు సులువుగా చూడగలడు. సూర్యుడు దగ్గరవుతాడు. ఇది ఎంత కఠిన సమయం, ప్రజలు అల్లాహ్ వద్ద మన గురించి సిఫారసు చేసే వారి నైవరినైనా వెదకండి. అని పరస్పరం తెలుపుకుంటారు. సంప్రదించిన తరువాత మనం ఆదమ్ (అ) వద్దకు వెళదాం అని ప్రజలంటారు. అందరూ కలసి ఆదమ్ (అ) వద్దకు వెళ్ళి తమరు మూల పురుషులు అల్లాహ్ (త) స్వయంగా తన చేతులతో మిమ్మల్ని సృష్టించాడు, మీలో తన ఆత్మను ఊదాడు. దైవదూతలను ఆదేశించాడు వారు మీకు సజ్దాచేసారు. కనుక తమరు మాగురించి సిఫారసు చేయండని విన్నవించుకుంటారు. దానికి ఆదమ్ (అ) ఇంతకు ముందు ఎన్నడు లెనట్లుగా ఈనాడు నాప్రభువు ఆగ్రహంలో ఉన్నాడు. ఇక ముందూ ఇలా ఉండడు నన్ను అల్లాహ్ (త) స్వర్గంలో ఆప్రత్యేక వృక్షం వద్దకు పోరాదని వారించాడు. కాని నేను అవిధేయతకు పాల్పడ్డాను ఈ కారణంగా నాకు నా ప్రాణం గురించి పట్టింది. నన్ను క్షమించి మీరందరూ కలసి నూహ్ (అ) వద్దకు వెళ్ళండి. అని సలహా ఇచ్చారు. ప్రజలందరూ కలసి నూహ్ (అ) వద్దకు వెళ్ళి తమరు భూమిపై పంపబడిన అందరికంటే మొదటి ప్రవక్త అల్లాహ్ మిమ్మల్ని కృతజ్ఞుడైన దాసుడు అని పేర్కొన్నాడు.



కనుక తమరు మాగురించి అల్లాహ్ వద్ద సిఫారసు చేయండి అని విన్నవించుకుంటారు. దానికి నూహ్ (అ) నేను నాజాతిని శపించాను. అది నాశనమైపోయింది. ఈకారణంగా నాకు నాప్రాణంం గురించి పట్టింది. కనుక మీరందరూ ఇబ్రాహీమ్ (అ) వద్దకు వెళ్ళండి అని సలహా ఇస్తారు. ప్రజలందరూ కలసి ఇబ్రాహీమ్ (అ) వద్దకు వెళతారు. సిఫారసు చేయమని విన్నవించుకుంటారు. దానికి ఇబ్రాహీమ్ (అ) నేను భూలోకంలో మూడు సార్లు అబద్ధం పలికాను, వాటి కారణంగా ఈ నాడు నాకు నాప్రాణం గురించి పట్టింది అని నన్ను క్షమించండి మూసా (అ) వద్దకు వెళ్ళండి అని సలహా ఇస్తారు. ప్రజలందరూ కలసి మూసా (అ) వద్దకు వస్తారు, సిఫారసు చేయమని విన్నవించుకుంటారు. దానికి మూసా (అ) నేను ఒక వ్యక్తిని హతమార్చాను. నాకు నాప్రాణం గురించి పట్టింది కనుక మీరు ఈసా (అ) వద్దకు వెళ్ళండి అని సలహా ఇస్తారు. ప్రజలు ఈసా (అ) వద్దకు వచ్చి సిఫారసు చేయమని విన్నవించుకుంటారు. దానికి ఈసా (అ) నాప్రభువు చాలా కోపంగా ఉన్నాడు. ఈసా (అ) నాప్రాణం నాప్రాణం నాప్రాణం అని అంటారు. అంటే నాకు నాప్రాణం గురించి పట్టింది అని అంటారు. ముహమ్మద్ (స) వద్దకు వెళ్ళండి అని సలహా ఇస్తారు. ప్రజలు ముహమ్మద్ (స) వద్దకు వస్తారు. తమరు చివరి ప్రవక్త అని, అల్లాహ్ (త) తమరి వెనుక ముందు పాపాలన్ని మన్నించాడనీ, తమరు మాగురించి సిఫారసు చేయండని విన్నవించుకుంటారు. అప్పుడు నేను తీర్పుమైదానం వెళతాను, దైవసింహాసనం క్రిందికి వెళ్ళి నాప్రభువు ముందు సజ్దాలోనికి వెళ్ళిపోతాను. ఆసమయంలో అల్లాహ్ (త) తనను స్మరించడానికి పనికి వచ్చే, అంతకుముందు ఎవ్వరికీ ఇవ్వబడని అద్భుత వచనాలను నా హృదయంలో నింపివేస్తాడు. అప్పుడు అల్లాహ్ (త) ఇలా అంటాడు.

(اِرْفَعْ رَاسَکَ سَلْ تُعْطَهْ وَاشْفَعْ تُشَفَّعْ)

**ఓముహమ్మద్! తల ఎత్తు, కోరుకో ఏమి కోరుకుంటావో,**

**సిఫారసు చెయ్యి నీ సిఫారసు స్వీకరించబడును.**

నేను అల్లాహ్‌ను సిఫారసు చేస్తాను, ఒక హద్దు నిర్ణయించబడును. నేను చాలా మందిని నరకం నుండి తీసి స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాను. రెండవసారి అల్లాహ్ ముందు హాజరై సజ్దాలో పడిపోతాను. మళ్ళీ ఇలా అనబడుతుంది. ఓ ముహమ్మద్ ! తల ఎత్తు ఏమైనా అడుగు తప్పకుండా ఇవ్వటం జరుగుతుంది. సిఫారసు చేయి, స్వీకరించబడుతుంది. అప్పుడు కూడా నాగురించి ఒక హద్దునిర్ణయించడం జరుగుతుంది. నేను చాలా మందిని నరకం నుండి తీసి స్వర్గంలో ప్రవేశింపజేస్తాను. ఈ విధంగా మూడు నాలుగు సార్లు జరుగుతుంది.

ఉల్లేఖన కర్త ఇలా అంటున్నారు. నాకు సరిగా గుర్తులేదు మూడవసారి లేదా నాల్గవసారి సిఫారసు చేసిన తర్వాత ప్రవక్త (స) ఇలా అంటారు. ఇప్పుడు నరకంలో ఏకదైవారాధకులెవరూ లేరు. అయితే, ఖుర్ఆన్ ఆపి ఉంచినవారు తప్ప. అంటే ఖుర్ఆన్ ప్రకారం వాళ్ళు శాశ్వతంగా నరకంలో ఉంటారు. (అవిశ్వాసులు, విగ్రహారాధకులు, అల్లాహ్‌ను, ప్రవక్తను తిరస్కరించిన వారు) (బుఖారీ, ముస్లిమ్)

తీర్పుదినంనాడు అల్లాహ్ (త) తీవ్ర ఆగ్రహంలో ఉంటాడని ప్రవక్తలందరూ భయకంపితులై ఉంటారని, అందరూ తమ్ముతాము రక్షించుకునే ప్రయత్నంలో ఉంటారని ఈహదీసు ద్వారా తెలుస్తుంది. అటువంటప్పుడు అవ్‌లియాల, ఇమాముల, పుణ్యాత్ముల పరిస్థితి ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు. ఇటువంటి సమయంలో ఎవరైనా వలీని గానీ మృతులను గానీ పిలిస్తే వాడి గతి ఎమవుతుందో అర్థంచేసుకోవచ్చు తెలిసిన రెండవ విషయం ఏమిటంటే అల్లాహ్ (త) అనుమతి ఇచ్చిన తర్వాతనే అంతిమ ప్రవక్త (స) సిఫారసు చేస్తారు. మూడవ విషయం ఏమిటంటే ఏకదైవారాధకుల్లోని, పాపాత్ములనే నరకం నుండి తీయటం జరుగుతుంది. నాల్గవ విషయం ఏమిటంటే ఏకదైవారాధకులే సాఫల్యం పొందుతారు. విగ్రహారాధకుల పట్ల ఎటువంటి సిఫారసు చేయబడదు. స్వీకరించబడదు.

عَنْ اَبِی هُرَیْرَۃ رَضِیَ اللّٰہُ عَنْہُ عَنِ النَّبِی صَلَّی اللّٰہُ عَلَیْہِ وَ سَلَّمْ قَالَ

یُلْقِیْ اِبْرَاهِیْمَ عَلَیْہِ السَّلَامْ اَبَاہُ آذر یَوْمَ الْقِیَامَۃِ وَعلیٰ وَجْہِ آذر قَتَرَۃٌ وَغَبَرَۃٌ فَیَقُوْلُ لَہٗ اِبْرَاهِیْمُ اَلَمْ اَقُلْ لَکَ لَا تَعْصِنِیْ فَیَقُوْلُ اَبُوْہُ فَالْیَوْمَ لَا اَعْصِیْکَ فَیَقُوْلُ اِبْرَاهِیْمَ یَا رَبِّ ! اِنَّکَ وَعَدْتَنِی اَنْ لَّا تُخْلِیْنِیْ یَوْمَ یُبْعَثُوْنَ فَاَیَّ خِزْیٍ اَخْزٰی مِنْ اَبِی الْاَبْعَد ؟ فَیَقُوْلُ اللّٰہُ تَعَالیٰ اِنِّیْ حَرَّمْتُ الْجَنَّۃَ عَلَی الْکَافِرِیْنَ ثُمَّ یُقَالُ یَا اِبْرَاهِیْمُ مَاتَحْتَ رِجْلَیْکَ یَنْظُرُ فَاِذَا هُوَ بِذِیْخٍ مُلْتَطِخٍ فَیُوْخَذُ بِقَوَائِمِہٖ فَیُلْقٰی فِی النَّارِ (بخاری)

అబూహురైరహ్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ప్రవచనం! ఇబ్రాహీమ్ (అ) తీర్పుదినంనాడు తన తండ్రిని దుమ్ము, ధులితోనిండిన స్థితిలో చూస్తారు. ఇబ్రహీమ్ (అ) తన తండ్రిని నాకు అవిధేయత చూపవద్దని నేను మీకు చెప్పలేదా? అని అంటారు. దానికి ఆయన తండ్రి ఈనాడు నేను నీకు అవిధెయత చూపను అని అంటాడు అప్పుడు ఇబ్రాహీమ్ (అ) తన ప్రభువును ఇలా వేడుకుంటారు. ఓ నాప్రభూ నన్ను తీర్పుదినం నాడు అవమానానికి గురి చేయనని వాగ్దానం చేసావు. కాని ఇంతకంటే అవమానం మరేంకావాలి నా తండ్రి నీ కారుణ్యానికి దూర మయ్యాడు. అప్పుడు అల్లాహ్ నేను అవిశ్వాసులకు స్వర్గాన్ని నిషేధించాను. అని సమాధానం ఇచ్చి ఓ ఇబ్రాహీమ్ నీరెండు కాళ్ళ



మధ్య ఏముంది? అని ప్రశ్నిస్తాడు ఇబ్రాహీమ్ (అ) తన రెండు కాళ్ళ మధ్య మురికి గుంటలో కొట్టు మిట్టాడుతూ ఉన్న ఒక ఉడుమును చూస్తారు. దాన్ని కాళ్ళు పట్టుకొని నరకంలో విసరి వేయబడును. (బుఖారీ)

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు:-

مَنْ مَاتَ وَهُوَ یَدْعُوْ مِنْ دُوْنِ اللّٰہِ نِدًّا دَخَلَ النَّارَ (بخاری)

అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధిస్తున్న వ్యక్తి మరణిస్తే అతడు నరకంలో ప్రవేశిస్తాడు. (బుఖారీ)

జాబిర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ప్రవచనం :-

مَنْ لَقِیَ اللّٰہُ لَا یُشْرِکُ بِہٖ شَیْئًا دَخَلَ الْجَنَّۃَ وَمَنْ لَقِیَہٗ یُشْرِکُ بِہٖ شَیْئًا دَخَلَ النَّارَ (مسلم)

అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించనిస్థితిలో అల్లాహ్‌తో కలిస్తే స్వర్గంలో ప్రవేశిస్తారు. అదేవిధంగా అల్లాహ్‌తోపాటు ఇతరులను కూడా ఆరాధించేస్థితిలో మరణిస్తే నరకంలోనికి ప్రవేశిస్తారు. (ముస్లిమ్)

**షఫాఅత్ (సిఫారసు)కు పుణ్యాత్ములే అర్హులు :-**

కొన్ని కార్యాలు చేస్తే సిఫారసు చేస్తానని ప్రవక్త (స) వాగ్దానం చేసారు.

1. అజాన్ తర్వాత దరూద్ పఠించి క్రింది దుఆను పఠించేవారు షఫాఅత్ (సిఫారసు)కు అర్హులు.

اَللّٰهُمَّ رَبَّ

هٰذِهِ الدَّعْوَۃِ التَّامَّۃِ وَالصَّلٰوۃِ الْقَائِمَۃِ اٰتِ مُحَمَّدَ نِالْوَسِیْلَۃَ وَالْفَضِیْلَۃَ وَابْعَثْہُ مُقَامًا مُحْمُوْدًا نِالَّذِیْ وَعَدْتَّہٗ (مسلم)

**ఓ అల్లాహ్! ఈ పరిపూర్ణ పిలుపుకు ప్రారంభం కాబోయే నమాజ్‌కు అధిపతీ! ముహమ్మద్ (స)కు వసీలహ్, ఘనతను ప్రసాదించు, నీవు ఆయనకు చేసిన వాగ్దానంగా మఖామె మహ్‌మూద్ కు ఆయన్ను వారసున్ని చేయి. (బుఖారీ, ముస్లిమ్)**

2. ఖుర్ఆన్ తనను పఠించిన వారి కొరకు సిఫారసు చేస్తుందని ప్రవక్త (స) ప్రవచించారు. (ముస్లిమ్)
3. సూరహ్ ముల్క్ కూడా తనను పఠించిన వారి కొరకు సిఫారసు చేస్తుంది. ఖుర్ఆన్‌లో ఒక సూరహ్ ఉంది. ఆ సూరహ్ తనను పఠించిన వారి కొరకు సిఫారసు చెస్తుంది, చివరికి స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తుంది. (మజ్‌మఉజ్జవాయిద్, జామిఉస్సగీర్)
4. సూరహ్ బఖరహ్, సూరహ్ ఆలిఇమ్రాన్ ఈ రెండు సూరాలు తమను పఠించిన వారికొరకు అల్లాహ్‌తో వాదనకు దిగుతాయి. అంటే సిఫారసు చేస్తాయి. (ముస్లిమ్)

5. దరూద్ షరీఫ్‌ను ఉదయం, సాయంత్రం 10 సార్లు పఠిస్తే ప్రవక్త (స) సిఫారసు లభిస్తుంది. ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ఉదయం, సాయంత్రం 10 సార్లు నాపై దరూద్ పంపిన వారికి తీర్పుదినం నాడు నా సిఫారసు లభిస్తుంది. (తబ్‌రానీ)

6. ప్రవక్త (స) ఒక సహచరున్ని ఇలా హితబోధ చేసారు. అదనపు సమాజులను క్రమం తప్పకుండా ఆచరించు, నా సిఫారసు లభిస్తుంది. (ముస్లిమ్)
రబీఅ బిన్ కఅబ్ అస్‌లమీని ఇలా ఉపదేశించారు. స్వర్గంలో నాకు తోడుగా ఉండాలంటే సజ్దాలు అధికంగా చెయ్యి అంటే తహజ్జుద్ అని అర్థం.

7. మదీనాలో ఉంటూ కష్టనష్టాల పై సహనం పాటించటం వల్ల ప్రవక్త (స) సిఫారసు లభిస్తుంది (ముస్లిమ్)

అల్లాహ్ గ్రంథం ప్రకారం ఆచరించడం ప్రతి ముస్లిం యొక్క విధి. అల్లాహ్ ఆదేశం.

وَمَآ اٰتٰكُمُ الرَّسُوْلُ فَخُذُوْهُ ۚ وَمَا نَهٰكُمْ عَنْهُ فَانْتَهُوْا ۚ

దైవ ప్రవక్త మీకు ఇచ్చిన దాన్ని తీసుకోండి, ఆయన మిమ్మల్ని నిషేధించిన దాని జోలికి పోకండి. (అల్‌హష్ర్ - 7)

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَطِيْعُوا اللّٰهَ وَاَطِيْعُوا الرَّسُوْلَ وَلَا تُبْطِلُوْٓا اَعْمَالَكُمْ ۝

ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కు విధేయత చూపండి, ప్రవక్తకు విధేయత చూపండి మీకర్మలను వృధాచేసుకోకండి. (ముహమ్మద్ - 33)

ఈ వాక్యంవల్ల తెలిసిందేమిటంటే ఎంత మంచి కర్మ అయినా, ఎంత మంచి సత్కార్యం అయినా, అల్లాహ్ ఆయన ప్రవక్త (స) పరిధిలో లేక పోతే అది రద్దు చేయబడుతుంది. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త (స) విధేయతలోనే సాఫల్యం ఉంది.

**గులూ అంటే గౌరవాభిమానాల్లో హద్దుమీరి ప్రవర్తించటం :-** గులూ అంటే అధికమవటం, ఎత్తుగా అవటం, ధార్మికంగా అధిక ఉత్సాహం కనబరచటం, హద్దుమీరి ప్రవర్తించటం. ఒక వస్తువు పట్ల హద్దులను అధిగమించటం, అల్లాహ్ ఆదేశం :-

يٰٓاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِيْ دِيْنِكُمْ وَلَا تَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ۭ

ఓ గ్రంథ ప్రజలారా! మీధర్మం విషయంలో అతిగా ప్రవర్తించకండి. అల్లాహ్‌కు సత్యం తప్ప వేరే విషయాన్ని అంటగట్టకండి. (అన్నిసా - 171)

ఉదాహరణకు క్రైస్తవులు ఈసా (అ), ఆయన తల్లి గారైన మర్యమ్ (అ) పట్ల అతిగా ప్రవర్తించారు. వారిని దాస్య, దైవదాత్యస్థానాల నుండి తీసిదైవత్వపుస్థానానికి చేర్చారు. అల్లాహ్‌తో పాటు వారిని కూడా ఆరాధించసాగారు. అదేవిధంగా ఈసా (అ) అనుచరుల పట్ల కూడా హద్దుమీరి ప్రవర్తించడం జరిగింది. వారిని నిష్కలంకులని ధర్మాధర్మ అధికారాలన్ని వారి చేతుల్లో ఉన్నాయని భావించారు. అల్లాహ్ ఆదేశం :-

اِتَّخَذُوْٓا اَحْبَارَهُمْ وَرُهْبَانَهُمْ اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ

వారు అల్లాహ్‌ను కాదని తమ పండితులను, సన్యాసులను తమ ప్రభువులుగా చేసుకున్నారు. (అత్తౌబహ్ - 31)

ప్రభువులుగా చేసుకోవటం అంటే ప్రామాణిక హదీసుల ప్రకారం వారు అధర్మంగా సూచించిన వాటిని అధర్మంగా, ధర్మంగా సూచించిన వాటిని ధర్మంగా భావించటం. వాస్తవంగా ఈ అధికారం కేవలం అల్లాహ్‌కే ఉంది. కాని గ్రంథ ప్రజలు ఈ హక్కును తమ పండితులకు అప్పగించారు అల్లాహ్ (త) ఈ వాక్యంలో హద్దుమీరి ప్రవర్తించటాన్ని నిషేధించాడు.

ప్రవక్త ముహమ్మద్ (స) కూడా తన అనుచర సంఘాన్ని దీన్ని గురించి హెచ్చరించారు.

لَا تُطْرُوْنِيْ كَمَا اَطْرَتِ النَّصَارٰى

عِيْسَى ابْنَ مَرْيَمَ : فَاِنَّمَا اَنَا عَبْدُهٗ فَقُوْلُوْا عَبْدُ اللّٰهِ وَرَسُوْلُهٗ (بخاری کتاب الانبیاء)

క్రైస్తవులు ఈసా (అ) పట్ల హద్దుమీరి ప్రవర్తించినట్లు నా పట్ల హద్దులు మీరి ప్రవర్తించకండి. నేను కేవలం అల్లాహ్ దాసుడ్ని, నన్ను కేవలం అల్లాహ్ దాసునిగా, ప్రవక్తగా పిలవండి. (బుఖారీ)

కాని చాలా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇంత స్పష్టంగా హెచ్చరించినా ముస్లిమ్ సమాజం హద్దులు మీరి అతిగా ప్రవర్తిస్తూనే ఉంది. ముస్లిములు క్రైస్తవుల కంటే ఒక అడుగు ముందుకు వేసి తమ ప్రవక్తనే కాదు తమలాంటి దైవదాసులకు కూడా దైవత్వాన్ని అంటగట్టారు.

అదే విధంగా ముస్లిములు కూడా తమ పండితులను, వ్యాఖ్యాన కర్తలను, ధార్మిక వేత్తలను ధర్మ ప్రచారకులుగా భావించడానికి బదులు ధర్మా ధర్మాల హక్కును, అధికారాన్ని వారికి అంటగట్టారు. ఈ విషయం గురించి ప్రవక్త ముహమ్మద్ (స) ముందే హెచ్చరించి ఉన్నారు.

لَتَتَّبِعُنَّ سُنَنَ مَنْ كَانَ قَبْلَكُمْ حَذْوَ النَّعْلِ بِالنَّعْلِ

చెప్పు చెప్పకు పోలి ఉన్నట్లు మీరు పూర్వీకులను అనుసరిస్తారు. (అహ్సనుల్‌బయాన్)

అబ్దుల్లాహ్ బిన్ మస్‌ఊద్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

هَلَكَ الْمُتَنَطِّعُوْنَ قَالَهَا ثَلَاثًا (مسلم)

తమ్ముతావు కష్టాలకు గురి చేసుకునేవారు, హద్దులు మీరి ప్రవర్తించేవారు నాశనం అగుగాక. ఇలా మూడు సార్లు పలికారు. (ముస్లిమ్)

ఉమర్ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ప్రవచనం :-

اِيَّاكُمْ وَالْغُلُوُّ فَاِنَّمَا اَهْلَكَ مَنْ كَانَ قَبْلَكُمُ الْغُلُوُّ (رواه احمد)

మితి మీరిన ప్రవర్తనకు దూరంగా ఉండండి! ఎందుకంటే ఈ అతి ప్రవర్తనే మీ పూర్వీకులను నాశనం చేసింది.

عــن

جنـدب بن عبدالله بجلي قال : سَمِعْتُ النبی صلی الله عليه و سلم قَبْلَ اَنْ يَمُوْتَ بِخَمْسٍ وَهُـوَ يَقُوْلُ اِنِّیْ اَبْرَاُ اِلَی اللهِ اَنْ يَكُوْنَ لِیْ مِنْكُمْ خَلِيْلٌ فَاِنَّ اللهَ قَدْ اتَّخَذَنِیْ خَلِيْلاً . كَمَا اتَّخَذَ اِبْـرَاهِيْـمَ خَلِيْلاً . وَلَوْ كُنْتُ مُتَّخِذًا مِنْ اُمَّتِیْ خَلِيْلاً لَاتَّخَذْتُ اَبَابَكْرٍ خَلِيْلاً . اَلَا وَاِنَّ مَنْ كَانَ قَبْـلَـكُـمْ كَـانُوْا يَتَّخِذُوْنَ قُبُوْرَ اَنْبِيَاءَ هِمْ مَسَاجِدَ اَلَا فَلَا تَتَّخِذُوْا الْقُبُوْرَ مَسَاجِدَ فَاِنِّیْ اَنْهَاكُمْ

జున్ దుబ్ బిన్ అబ్దుల్లాహ్ బిజ్లీ ఉల్లేఖన :- ప్రవక్త (స) మరణించటానికి అయిదు రోజులు ముందు ప్రవక్త (స) ఇలా అంటూ ఉండగా నేను విన్నాను. మీలో ఎవరూ నాకు మిత్రులు లేరని నేను స్పష్టపరుస్తున్నాను. ఎందుకంటే అల్లాహ్ (త) నన్ను మిత్రునిగా చేసుకున్నాడు. ఇబ్రాహీమ్ (అ) ను చేసుకున్నట్లు, ఒకవేళ నేను ఎవరినైనా మిత్రునిగా చేసుకోంటే అబూబకర్‌ని చేసుకునేవాడిని, గుర్తుంచుకోండి! మీ పూర్వీకులు ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు. జాగ్రత్త! మీరు సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకోకండి నేను దీన్ని కఠినంగా నిషేధిస్తున్నాను.

మరో ఉల్లేఖనలో ఆయిషహ్ (ర) ఉల్లేఖన ఉంది. ప్రవక్త (స) పై మరణ చిహ్నాలు ఆసన్నమయినప్పుడు ప్రవక్త (స) తన ముఖంపై దుప్పటి కప్పుకునేవారు. ఊపిరి ఆడని సందర్భంలో తొలగించేవారు. ఆస్థితిలో ఇలా ఉపదేశించారు.

لَعْنَةُ اللهِ عَلَی الْيَهُوْدِ اتَّخَذُوْا قُبُوْرَ اَنْبِيَاءِ هِمْ مَسَاجِدَ . وَلَوْلَا ذٰلِكَ اُبْرِزُ قَبْرُهٗ غَيْرَ اَنَّهٗ خَشِـیَ اَنْ يَتَّخِذَ مَسْجِدًا (بخاری مسلم)

యూదులపై, క్రైస్తవులపై అల్లాహ్ శాపం అవతరించుగాక! వారు తమ ప్రవక్తల సమాధులను ఆరాధనాలయాలుగా చేసుకున్నారు.

ప్రవక్త (స) ఉద్దేశ్యం కఠినంగా దీన్నుండి వారించడమే. ఆరాధనాలయంగా మార్చే భయం లేకపోతే, ఈనాడు ప్రవక్త (స) సమాధి కూడా ఎత్తుగా ఉండేది.

అల్లాహ్ ఆదేశం :-



وَقَالُوْا لَا تَذَرُنَّ اٰلِهَتَكُمْ وَلَا تَذَرُنَّ وَدًّا وَّلَا سُوَاعًا ۙ وَّلَا يَغُوْثَ وَ يَعُوْقَ وَنَسْرًا ﴿۲۳﴾

వారు "మీరు మీ ఆరాధ్యదైవాలను ఎంత మాత్రం విడిచి పెట్టకండి. వద్ మరియు సువాలను విడిచి పెట్టకండి, యగూస్, యఊఖ్, నస్ర్‌లను కూడా విడిచిపెట్టకండి. అని అన్నారు. (నూహ్ - 23)

నూహ్ జాతిలోని ఈ ప్రజలు వీరందరినీ ఆరాధించేవారు, వీరి ఖ్యాతి ఎంతగా విస్తరించిందంటే అరబ్‌లో కూడా వీరిని ఆరాధించటం జరిగేది. వద్ కల్బ్ వర్గానికి, సువా హుజైల్ వర్గానికి, యగూస్ బనీ ఖతీఫ్ వర్గానికి, యఊఖ్ హమ్‌దాన్ వర్గానికి, నస్ర్ జుల్‌కలా వర్గానికి ఆరాధ్యులు. (ఇబ్నెకసీర్, ఫత్‌హుల్ ఖదీర్) ఈ ఐదు నూహ్ జాతిలోని పుణ్యాత్ముల పేర్లు. వీరి మరణానంతరం షైతాన్ వీరి అభిమానులను వీరి చిత్రపటాలను తయారు చేసి ఇళ్ళల్లో, ఉంచమని, ఈవిధంగా వారు గుర్తుంటారని, వారు మీకు గుర్తుండటం వల్ల మీరూ వారిలా పుణ్యకార్యాలు చేయగలరని ప్రేరేపించాడు చిత్రపటాలు ఉంచిన వారు మరణించిన తర్వాత వారి తరువాత తరాన్ని మీ పూర్వీకులు వీరిని ఆరాధించేవారని విగ్రహారాధనకు గురి చేసాడు ఫలితంగా వారు వారిని ఆరాధించడం ప్రారంభించారు.

(బుఖారీ)

సారాంశం ఏమిటంటే దైవదాసుల్లో అల్లాహ్ మిత్రులు కూడా ఉన్నారు. అల్లాహ్ (త) వారిని తన ఆరాధన కొరకు ఎన్నుకున్నాడు. వారిద్వారా తన విధేయతా కార్యాలు చేయిస్తాడు. వారికి ప్రేమాభిమానాలు ఔన్నత్యం, మహిమలు ప్రసాదిస్తాడు. వారిని ప్రేమిస్తాడు వీరే అల్లాహ్ వలీలు. వీరు అల్లాహ్ నిషేధించిన విషయాలకు దూరంగా ఉంటారు. ఇతరులనూ దూరంగా ఉంచుతారు. ప్రతి విశ్వాసి, దైవభీతి పరుడు అల్లాహ్‌కు వలీ మరియు మిత్రుడు. అందరికంటే గొప్పవలీ ప్రవక్తలు, వీరి తర్వాత విశ్వాసులు. మానవుడు అల్లాహ్‌కు విధేయుడై, నిషిద్ధాలకు దూరంగా ఉంటూ జీవించడమే అన్నిటికంటే గొప్ప అదృష్టం.

అగోచర జ్ఞానం వాస్తవికత :-

అగోచరజ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది. అల్లాహ్ ఆదేశం :-

وَعِنْدَهٗ مَفَاتِحُ الْغَيْبِ لَا يَعْلَمُهَا اِلَّا هُوَ ؕ وَيَعْلَمُ مَا فِی الْبَرِّ وَ الْبَحْرِ ؕ وَمَا تَسْقُطُ مِنْ وَّرَقَةٍ اِلَّا يَعْلَمُهَا وَلَا حَبَّةٍ فِیْ ظُلُمٰتِ الْاَرْضِ وَلَا رَطْبٍ وَّلَا يَابِسٍ اِلَّا فِیْ كِتٰبٍ مُّبِيْنٍ ﴿۵۹﴾

అగోచరాల తాళం చెవులు ఆయన వద్దనే ఉన్నాయి. వాటిని ఆయన తప్ప ఎవరూ ఎరుగరు భూమిలోనూ సముద్రంలోనూ ఉన్న దంతా ఆయనకు

తెలుసు. చెట్టు నుండి ఏ అకూ ఆయునకు తెలియకుండా రాలదు. భూామిలోని చీకటి పొరలలో ఉన్న ఏగింజ అయినా ఆయునకు తెలియకుండా లేదు. తడిగా ఉన్నదీ, పొడిగా ఉన్నదీ అంతా ఒక స్పష్టమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది. (అల్అన్ఆమ్ - 59)

ఈ వాక్యం వల్ల తెలిసిన విషయం ఏమిటంటే అగోచరజ్ఞాని కేవలం అల్లాహ్ మాత్రమే అగోచరజ్ఞాన నిధులన్నీ ఆయునవద్దనే ఉన్నాయి. ప్రామాణిక హదీసుల ప్రకారం అగోచరజ్ఞానాలు అయిదు ఉన్నాయి. ప్రళయ జ్ఞానం, వర్షం, తల్లి గర్భంలో ఉన్నది, భవిష్యత్తులో సంపాదన, చావు ఎక్కడ వస్తుంది మొదలైనవాటి జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. (బుఖారీ)

అల్లాహ్ ఆదేశం :- إِنَّ اللَّهَ عِنْدَهُ عِلْمُ السَّاعَةِ وَيُنَزِّلُ الْغَيْثَ وَيَعْلَمُ مَا فِي الْأَرْحَامِ وَمَا تَدْرِي نَفْسٌ مَاذَا تَكْسِبُ غَدًا وَمَا تَدْرِي نَفْسٌ بِأَيِّ أَرْضٍ تَمُوتُ إِنَّ اللَّهَ عَلِيمٌ خَبِيرٌ

నిస్సందేహంగా ప్రళయానికి సంబంధించిన జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఆయునే వర్షాన్ని కురిపిస్తాడు. తల్లుల గర్భాలలో పెరుగుతున్న దేమిటో ఆయునే ఎరుగును. తాను రేపటి రోజున ఏమి సంపాదించనున్నదో ఏ ప్రాణీ ఎరుగదు. ఏ భూభాగం పై తనకు మృత్యువు రానున్నదో ఏవ్యక్తీ ఎరుగడు. అల్లాహ్‌యే అంతా తెలిసినవాడూ, అన్నీ ఎరిగినవాడూను. (లుఖ్మాన్ - 34)

1. ప్రళయ చిహ్నాలను గురించి ప్రవక్త (స) తెలిపిఉన్నారు. అయితే ప్రళయం ఎప్పుడు సంభవిస్తుంది అనేది మాత్రం కేవలం అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ దైవదూతలకు, ప్రవక్తలకు, వలీలకు ఏ మాత్రం తెలియదు.

2. వర్షం విషయం కూడా ఇటువంటిదే పరికరాల ద్వారా కొంతవరకు నిర్ధారించుకోవటం సాధ్యమే కానీ, ఒక్కోసారి ఆ నిర్ధారణ సరిగా ఉంటుంది. ఒక్కోసారి తప్పవుతుంది. అంటే వర్షానికి సంబంధించిన జ్ఞానం కూడా అల్లాహ్ వద్దనే ఉంది.

3. గర్భంలో పరికరాల ద్వారా లింగనిర్ధారణ చేయడం కూడా కొంత వరకే సాధ్యం, కాని అధృష్టవంతుడా లేక దురదృష్టవంతుడా, పరిపూర్ణుడా లేక అసంపూర్ణుడా, అందగాడా లేక అందవికారుడా తెల్లగా ఉంటాడా లేక నల్లగా ఉంటాడా అనేది మాత్రం అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ తెలియదు.



4. మానవుడు రేపు ఏం చేస్తాడు, ఏంసంపాదిస్తాడు, ప్రాపంచిక వ్యవహారమైనా, ధార్మిక వ్యవహారమైనా రేపటి గురించి ఏమాత్రం తెలిసిఉండదు. ఇదికేవలం అల్లాహ్‌కే తెలిసి ఉంటుంది.

5. చావు ఎక్కడ వస్తుంది. ఇంటి లోపలవస్తుందా? ఇంటి బయట వస్తుందా? తన దేశంలో వస్తుందా? పరదేశంలో వస్తుందా? యవ్వనంలో వస్తుందా? ముసలి తనంలోవస్తుందా? అనేది ఎవ్వరికీ తెలియదు కేవలం అల్లాహ్‌కు తప్ప (అహ్సనుల్ బయాన్)

మక్కా అవిశ్వాసులు ప్రళయం ఎప్పుడు వస్తుంది అని ప్రవక్త (స)ను ప్రశ్నించే వారు. ఖుర్ఆన్ హదీసుల్లో అనేక సమాధానాలు ఉన్నాయి. ఉదాహరణకు ప్రళయం అకస్మాత్తుగా వస్తుంది. ఒక సహచరుడు ఈ ప్రశ్నడిగితే ప్రవక్త (స) ప్రళయానికి ఏం సిద్ధం చేసి ఉన్నావు? అని అడిగారు. మరొక సహచరునికి ఒక వ్యక్తి మరణిస్తే అతని ప్రళయం వచ్చినట్టే. అని సమాధానం ఇచ్చారు. సరైన సమాధానం ఏమిటంటే ప్రళయం గురించి కేవలం అల్లాహ్‌కే తెలుసు ఇతరు లెవ్వరికీ తెలియదు.

హదీసె జిబ్రయీల్ లో స్పష్టంగా ఉంది. జిబ్రయీల్ (అ) ఓ ప్రవక్తా! ప్రళయం ఎప్పుడు వస్తుంది అని అడిగారు. దానికి ప్రవక్త (స) నీవు ప్రశ్నిస్తున్న వ్యక్తి కూడా ప్రశ్నించే వాడి కంటే ఎక్కువ ఏమీ ఎరుగడు. అంటే ఇద్దరూ సమానులే ఇద్దరికీ తెలియదు. కాని నేను నీకు ప్రళయ సూచనలు మాత్రం తెలుపగలను 1. స్త్రీ తన యజమానిని కంటుంది. 2. చెప్పులులేకుండా నగ్నంగా తిరిగేవారు ధనవంతులౌతారు. చూడండి అయిదు విషయాల్లో ప్రళయం కూడా ఒకటి, దీన్ని గురించి అల్లాహ్‌కు తప్ప మరెవ్వరికీ తెలియదు. ప్రళయం ఎప్పుడు వస్తుంది, వర్షం ఎప్పుడు పడుతుంది,. తల్లి గర్భంలో ఏముంది?, అనే వన్నీ ఆ అల్లాహ్‌కే తెలుసు. (బుఖారీ)

అల్లాహ్ ఆదేశం :- قُلْ لَا أَمْلِكُ لِنَفْسِي نَفْعًا وَلَا ضَرًّا إِلَّا مَا شَاءَ اللَّهُ وَلَوْ كُنْتُ أَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ مِنَ الْخَيْرِ وَمَا مَسَّنِيَ السُّوءُ

వారితో ఇలా పలుకు నాకు సంబంధించిన లాభనష్టాలపై నాకు ఎంత మాత్రం అధికారం లేదు. అల్లాహ్ కోరింది మాత్రమే అవుతుంది. నాకే గనక అగోచర జ్ఞానం ఉన్నట్లయితే, నేను ఎన్నో ప్రయోజనాలను నా కొరకు పొంది ఉండే వాన్ని, నాకు ఎటువంటి నష్టమూ వాటిల్లి ఉండేది కాదు. (అల్ఆరాఫ్ - 188)

**జిన్నాతులకు అగోచర జ్ఞానం లేదు :-**

فَلَمَّا قَضَيْنَا عَلَيْهِ الْمَوْتَ مَا دَلَّهُمْ عَلَىٰ مَوْتِهِ إِلَّا دَابَّةُ الْأَرْضِ تَأْكُلُ
مِنسَأَتَهُ ۖ فَلَمَّا خَرَّ تَبَيَّنَتِ الْجِنُّ أَن لَّوْ كَانُوا يَعْلَمُونَ الْغَيْبَ مَا لَبِثُوا فِي الْعَذَابِ الْمُهِينِ ﴿١٤﴾

**మేము సులైమాన్‌పై మరణ నిర్ణయాన్ని అమలు జరిపినపుడు, జిన్నాతులకు అతవి మరణం గురించి తెలియ జేసిన వస్తువు అతని చేతికర్రను తింటున్న చీడపురుగు తప్ప మరొకటేమీ కాదు. ఈ విధంగా సులైమాన్ పడిపోగా, తమకు అగోచర జ్ఞానం తెలిసి ఉంటే అవమానకరమైన ఈ బాధకు గురిఅయిఉండేవారము కాము అని జిన్నాతులకు స్పష్టంగా తెలిసిపోయింది. (సబా - 14)**

సులైమాన్ (అ) కాలంలో జిన్నాతులకు అగోచర జ్ఞానం ఉందని ప్రజలు భావించేవారు. అల్లాహ్ (త) సులైమాన్ (అ) మరణం ద్వారా ఈ తప్పుడు భావనను ఖండించటం జరిగింది.

ఇబ్నెఅబ్బాస్ (ర) కథనం :- మీ మరణ సమయం ఆసన్నమయిందని సులైమాన్ (అ)కు తెలియ పర్చబడింది. అప్పుడు సులైమాన్ (అ) తన మరణ వార్తను జిన్నుల నుండి రహస్యంగా ఉంచమని, దాని వల్ల ప్రజలు జిన్నాతులకు అగోచర జ్ఞానం లేదని తెలుసుకుంటారని అల్లాహ్‌ను ప్రార్థించారు. ఆతరువాత సులైమాన్ (అ) చేతికర్ర సహాయంతో నమాజు ప్రారంభించారు. నమాజు స్థితిలోనే అతని మరణం సంభవించింది. అక్కడే ఉన్న జిన్నాతులు తమపని తాము చేస్తూఉన్నారు. చాలా కాలం వరకు వారికి ఈవిషయం తెలియలేదు. చీడపురుగు చేతికర్ర లోపలి భాగాన్ని తిని వేసిన పిదప సులైమాన్ పట్టుతప్పి పడి పోయారు. అప్పుడు సులైమాన్ (అ) చనిపోయారని జిన్నాతులు గ్రహించారు. అప్పుడు వారు ఒక వేళ మాకు అగోచర జ్ఞానం ఉండి ఉంటే సుదీర్ఘ కాలం మేము ఈ శిక్షలో ఉండే వారం కాదు. అని విచారించారు. (తైసీరుర్రహ్మాన్)

**దైవదూతలకు కూడా అగోచర జ్ఞానం లేదు :-**

అబూజర్ గిఫారీ (ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా తెలిపారు. నాఇంటిపై కప్పు తెరువబడింది. అప్పుడు నేను మక్కాలో ఉన్నాను. జిబ్రయీల్ (అ) వచ్చారు, అతను నాగుండెను చీల్చారు, దాన్ని జమ్ జమ్ తో శుభ్రపరిచారు. ఆతరువాత ఒక బంగారు పాత్రను తెచ్చారు. అది విశ్వాసం, వివేకం తోనిండి ఉంది. నాగుండెలో వేసారు. మళ్ళీ దాన్ని అతికించారు. ఆతరువాత నాచేయిపట్టు కొని నన్ను వెంటబెట్టుకొని ఆకాశం వైపు ఎక్కారు. మేము మొదటి ఆకాశాన్ని చేరుకున్నాం. తలుపులు మూసిఉన్నాయి. విప్పు అని జిబ్రయీల్ అన్నారు. ఆకాశ ద్వారపాలకుడు ఎవరు అని అన్నాడు జిబ్రయీల్ అని సమాధానమిచ్చారు.



మీ వెంట ఎవరున్నారు అని ప్రశ్నించడం జరిగింది. ముహమ్మద్ (స) అని జిబ్రయీల్ సమాధాన మిచ్చారు. ద్వారపాలకుడు పిలువబడ్డారా! అని ప్రశ్నించాడు. దానికి జిబ్రయీల్ అవును అని సమాధానం ఇచ్చారు. అతను తలుపు తెరవగానే మొదటి ఆకాశం పైకి వెళ్ళాము. అక్కడ ఒకవ్యక్తి కూర్చొని ఉన్నాడు. ఇతను ఎవరని నేను జిబ్రయీల్‌ని అడిగాను. ఆదమ్ అని సమాధానం ఇచ్చారు. ఆతరువాత జిబ్రయీల్ నన్ను తీసుకొని రెండవ ఆకాశం వైపు ఎక్కారు. తెరువు అని అన్నారు. మొదటి ఆకాశంలో ప్రశ్నించినట్టే ప్రశ్నించడం జరిగింది. తలుపులు తెరువబడ్డాయి.

అనస్ ఇలా అన్నారు. అబూజర్ ఇలా తెలిపారు. ప్రవక్త (స) ఆకాశాల్లో ఆదమ్, ఇద్రీస్, మూసా, ఇబ్రాహీమ్, ఈసా మొదలైన ప్రవక్తలందరినీ చూసారు. కానీ ప్రతి ఒక్కరి స్థానాన్ని గురించి తెలుపలేదు. కేవలం మొదటి ఆకాశంలో ఆదమ్ (అ)ని, ఆరవ ఆకాశంలో ఇబ్రాహీమ్ (అ)ని, చూసారు అని అన్నారు. జిబ్రయీల్ (అ) ప్రవక్త (స)ను తీసుకొని ఇద్రీస్ (అ) వద్దకు వెళ్ళగా అతను రండి అదృష్టవంతులు, ప్రవక్తలు పుణ్యాత్ములు అని అన్నారు. నేను జిబ్రయీల్‌ని ఇతనెవరని అడగ్గా వీరు ఇద్రీస్ (అ) ని అన్నారు. అతరువాత మేము మూసా (అ) వద్దకు వెళ్ళాం. అతనుకూడా అదృష్టవంతులు ప్రవక్తలు పుణ్య సోదరులు అని పలకరించారు. ఇత నెవరని నేనడిగాను. ఇతను మూసా (అ) అని సమాధానం దొరికింది. ఆతరువాత ఈసా (అ) వద్దకు వెళ్ళాం. ఇబ్రాహీమ్ (అ) వద్దకు వెళ్ళాం ఇద్దరూ రండి పుణ్య ప్రవక్తలు ఉత్తమ సంతానం అని అన్నారు. వీరెవరని జిబ్రయీల్‌ని అడిగాను, వీరు ఈసా (అ) ఇబ్రాహీమ్ (అ) అని సమాధానం దొరికింది. ఈ హదీసు ద్వారా తెలిసిన విషయం ఏమిటంటే దైవ దూతలకు అగోచర జ్ఞానం లేదు. అగోచర జ్ఞానమే ఉంటే వీరెవరు? పిలువబడ్డారా? అని ప్రశ్నించరు.

**అగోచరజ్ఞానం లేని మూసా (అ) :-** అగోచరజ్ఞానం తనకు ఉన్నదని పలికేవాడు అబద్దాల రాయుడు. ప్రవక్తలపట్ల, దైవదూతలపట్ల, జిన్నుల పట్ల, మానవులపట్ల వారు పాతకాలపు విషయాలను, భవిష్యత్తులో జరుగబోయే విషయాలను తెలుపగలరని భావించడం, నమ్మకంకలిగి ఉండటం షిర్క్ ఫిల్ ఇల్మ్ అవుతుంది. అల్లాహ్ ఆదేశం :-

وَمَا أَعْجَلَكَ عَن قَوْمِكَ يَا مُوسَىٰ ﴿٨٣﴾ قَالَ هُمْ أُولَاءِ عَلَىٰ أَثَرِي وَعَجِلْتُ
إِلَيْكَ رَبِّ لِتَرْضَىٰ ﴿٨٤﴾

**ఓ మూసా! ఏవిషయం నిన్ను నీ జాతి ప్రజలకంటే, ముందు గానే ఇక్కడకు తీసుకువచ్చింది. దానికి మూసా (అ) అదుగోవారు నావెనుకనే వస్తున్నారు. నీ సాన్నిహిత్యం పొందే నిమిత్తం నేను త్వరగా వచ్చేసాను. అయితే విను మేము నీ వెనుక నీజాతిని పరీక్షకు గురి చేశాము. సామిరీ వారిని మార్గం తప్పించాడు. (తాహా - 83,84)**

సముద్రం దాటిన తర్వాత మూసా (అ) ఇస్రాయీల్‌కు చెందిన 70 మంది అనుచరులను వెంట బెట్టుకొని తూర్ కొండ వైపు బయలుదేరారు. అయితే ప్రభువు సాన్నిధ్యం పొందే తొందరలో వారిని వెనుక విడిచిపెట్టి ఒంటరిగా అక్కడికి చేరుకున్నారు. ప్రశ్నించగా నీ ప్రీతి పొందాలనే ఉద్దేశ్యంతో ఇలా చేసానని వారు నా వెనుకనే వస్తున్నారని అంతేకాదు వారు నాకు దగ్గరలోనే ఉన్నారని నాగురించి ఎదురు చూస్తున్నారని సమాధానం ఇచ్చారు. మూసా (అ) తన జాతి వద్ద నుండి వెళ్ళిన తర్వాత సామిరీ అనేవ్యక్తి ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారు చేసి అందరినీ దాన్ని ఆరాధించాలని ప్రేరేపించాడు అందరూ దాన్ని పూజించసాగారు. అల్లాహ్ (త) మూసా (అ)కు సామిరీ నీజాతిని మార్గ భ్రష్టత్వానికి గురిచేసాడని తెలియపర్చాడు. మూసా (అ) కు తన జాతి ఆవుదూడను ఆరాధిస్తుందని అల్లాహ్ (త) తెలియపర్చిన తర్వాతనే తెలిసింది. ఆయన ప్రవక్త అయినా, సజీవంగా ఉన్నా, ఆయన జాతి ఆయనకు దగ్గరగా ఉన్నా ఆయనకు తెలియలేదు. ఈ సంఘటన వల్ల తెలిసిన విషయం ఏమిటంటే అగోచరాల జ్ఞానం కేవలం అల్లాహ్‌కే ఉంది. ఇతరులెవ్వరికీ లేదు.

**అల్లాహ్ ఆదేశం :-**

قُلْ لَّا يَعْلَمُ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ الْغَيْبَ اِلَّا اللّٰهُ ۚ وَمَا يَشْعُرُوْنَ اَيَّانَ يُبْعَثُوْنَ ۝

వారితో ఇలా పలుకు "భూావ్యాకాశాలలో అల్లాహ్ తప్ప అగోచర జ్ఞానం గలవారు ఎవ్వరూ లేరు. వారికి తాము ఎప్పుడు లేపబడతామో కూడా తెలియదు. (అన్నమ్ల్ - 65)

అంటే అగోచరాల జ్ఞానాన్ని తెలుసుకునే శక్తి ఎవ్వరికీలేదు. దైవదూతలైనా, జిన్నులైనా, ప్రవక్త లైనా, పుణ్యాత్ములయినా, మహాపురుషులైనా ఎవ్వరికీ అగోచరాల జ్ఞానం లేదు.

ఉదాహరణకు ఒక వ్యక్తి హుస్సేన్ సాగర్‌లో పడిపోయాడు. సహాయం కోసం పీరా న్ఫేర్‌ని పిలుస్తున్నాడు. నన్ను రక్షించండి నన్ను రక్షించండి అని, పీరానేపేర్ సమాధి బాగ్దాద్‌లో ఉంది. అది హైదరాబాద్ నుండి ఎన్నో వేలకిలో మీటర్ల దూరం, పీరానేపేర్‌కి అగోచర జ్ఞానం లేదు. మరి అతనికి ఎలా తెలుస్తుంది. సహాయం కోసం ఎవరు అర్థిస్తున్నారు, ఎక్కడి నుండి అర్థిస్తున్నారు, ఏనదిలో పడ్డాడు అనేది. ఎందుకంటే ప్రపంచంలో ఎన్నో చెరువులు, నదులు కాలువలు ఉన్నాయి. అందువల్ల ఈ విధంగా అవ్‌లియాలను సహాయం కోరటం చాలా పెద్ద అపరాధం, మహాపాపం. ఒకవేళ నదిలో పడిన వాడు ఓ అల్లాహ్ నన్ను రక్షించు అని ప్రార్థిస్తే, అల్లాహ్ తప్పకుండా సహాయం చేస్తాడు, రక్షిస్తాడు ఎందుకంటే అల్లాహ్‌కే తెలుసు హైదరాబాద్ విశ్వంలో ఎక్కడుంది. హుస్సైన్ సాగర్ ఎక్కడుంది, పిలుస్తున్నవాడు ఎవడు అని.



**ముహమ్మద్ ప్రవక్త(స) కూ అగోచరజ్ఞానం లేదు :-**

ప్రవక్త (స) కేగనుక అగోచర జ్ఞానం ఉండి ఉంటే తాయిఫ్ వెళ్ళే వారు కాదు. ఎందుకంటే తాయిఫ్ ప్రజలు ప్రవక్త (స) సందేశాన్ని స్వీకరించలేదు. పైగా ప్రవక్త (స) పై రాళ్ళవర్షం కురిపించారు. తీవ్రంగా గాయపరిచారు. ప్రవక్త (స)కే గనుక అగోచర జ్ఞానం ఉంటే ఉహుద్ యుద్ధం లో ప్రవక్త (స) కూ, అనుచరులకూ నష్టం వాటిల్లి ఉండేది కాదు. 70 మంది అనుచరులు హతమార్చబడిఉండేవారుకారు. ప్రవక్త (స) కు అగోచరజ్ఞానం ఉండి ఉంటే ఇఫ్క్ సంఘటన పట్ల ఆందోళనకు గురయ్యేవారు కారు. ఆతరువాత ఆయిషహ్ (ర) నిరపరాధిఅని, పరిశుద్ధురాలు అపనిందలు వేసే వారే అసత్యవంతులని అల్లాహ్, (త) తెలియ పర్చాడు. ఉమ్ముఅలా(ర) ఉల్లేఖన :- ప్రవక్త (స) ఇలా ప్రవచించారు.

وَاللّٰهِ مَا اَدْرِىْ وَاَنَا رَسُوْلُ اللّٰهِ مَا يُفْعَلُ بِىْ وَلَا بِكُمْ (بخاری)

అల్లాహ్ సాక్షి! నాకేమీ తెలియదు, నేను అల్లాహ్ ప్రవక్తను అయినా నాపట్ల, మీ పట్ల ఎలా ప్రవర్తించడం జరుగుతుందో కూడా నాకు తెలియదు. (బుఖారీ)

అంటే అల్లాహ్ (త) భూలోకంలో, సమాధిలో, పరలోకంలో ఎవరి పట్ల ఎలా ప్రవర్తిస్తాడో ఏ ప్రవక్తకూ, ఏవలీకి, ఏవ్యక్తికీ తెలియదు.

రబీ బిన్‌తె ముఅవ్వజ్ బిన్ అఫ్‌రా ఉల్లేఖన :- నన్ను సాగనంపేటప్పుడు ప్రవక్త (స) నావద్దకు వచ్చారు. నాపడక పై నీవు కూర్చున్నంత దగ్గరగా కూర్చున్నారు. మా ఇంటిలోని అమ్మాయిలు డఫ్ వాయిస్తూ బద్ర్‌లో హతమార్చబడిన వారి గురించి పాడసాగారు. వారిలో ఒక అమ్మాయి. మా ప్రవక్తకు రేపటి విషయం కూడా తెలుసు అని పాడింది. ప్రవక్త (స) విని దీన్ని మాత్రం వదలి ముందు పాడిందేదో పాడుకో అని చెప్పారు. (బుఖారీ)

సారాంశం ఏమిటంటే అగోచర (ఇల్మెగైబ్) జ్ఞానం అల్లాహ్‌కు మాత్రమే ఉంది. ఇతరులకు లేదు. ఇదే సత్యం, ఇదే వాస్తవం, ఇదే ధర్మం.

**అల్లాహ్ (త) మనం దరికీ సన్మార్గం ప్రసాదించుగాక! అల్లాహ్ (త) మనం దరికి ఏకత్వం పై ఏకదైవారాధన పై స్థిరంగా ఉంచుగాక! అల్లాహ్ మనందరికీ అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపే భాగ్యం ప్రసాదించుగాక! అల్లాహ్ (త) మనందరికీ షిర్క్‌కి, కల్పితాలకూ, బిద్అత్‌లకూ దూరంగా ఉండే భాగ్యం ప్రసాదించుగాక! అల్లాహ్ (త) మనందరికీ సత్కార్యాలు చేసే భాగ్యం ప్రసాదించుగాక! అల్లాహ్ (త) మనందరికీ స్వర్గ ప్రవేశ భాగ్యం ప్రసాదించు గాక! ఆమీన్!**

★ ★ ★ ★ ★